Air conditions
up to 50 % discount
Daikin lloyd voltas bluestar lg
Samsung carrier kelvinater etc.
COOLERS AVAILABLE
ADITH ELECTRONICS
9000737332, 9246150400
E-MAIL: adithvrc@yahoo.co.in


# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక

MAHESH KUMAR KOVURY CELL.9695824338
STOOP
TAILORS&TEXTILES
SUITING,SHIRTING&READYMADES
MEN'S WEAR&KID'S WEAR
18-3-4,
BESIDE OLD POLICE STATION,
CHATRINAKA

సంపుటి: 3 సంచిక: 85, పేజీలు - 12
శనివారం, జూన్ 10, 2023 వెల: 5 రూ/.
Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

# తెలంగాణ కోవర్ట్ కథ

## - వలస నేతలు వర్సెస్ ఒరిజినల్ లీడర్స్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు గడువు దగ్గర పడుతోంది. అధికార బీఆర్ఎస్‌తోపాటు, విపక్ష బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ఎన్నికలకు సిద్ధమవుతున్నాయి. హ్యాట్రిక్ విజయంపై బీఆర్ఎస్ కన్నేసింది. ఈసారి ఎలాగైనా కేసీఆర్‌ను గద్దె దించుతామని విపక్షాలు అంటున్నాయి. ఇందుకు ఎవరి వ్యూహాలు వారు సిద్ధం చేసుకుంటున్నారు. అయితే విపక్షాలను కోవర్టులు టెన్షన్ పెడుతున్నారు. మొన్నటి వరకు కాంగ్రెస్‌లోనే కోవర్టులు ప్రచారం జరిగింది. ఇప్పుడు బీజేపీలోనే ఉన్నట్లు ఆ పార్టీ నాయకులు చెబుతున్నారు. అధికార పార్టీకి మేలుచేసేలా సమాచారం చేరవేస్తున్నారని బీజేపీ, కాంగ్రెస్ నాయకులు చెబుతున్నారు. కానీ, వారిని ఏరివేయడంలో మాత్రం తాత్సారం చేస్తున్నారు.

### కాంగ్రెస్‌లో కోవర్టులపై

కాంగ్రెస్‌లో కోవర్టులు ఉన్నారని, ఆ పార్టీ తెలంగాణ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డే చెప్పారు. పార్టీ అంతర్గత సమాచారాన్ని అధికార బీఆర్ఎస్‌కు చేరవేస్తున్నారని ఆరోపించారు. వీరు పార్టీని వీడి వెళ్లిపోవాలని అల్టిమేటం జారీ చేశారు. పార్టీలో ఉండి, పార్టీకి నష్టం చస్తే తామే తొలగిస్తామని కూడా హెచ్చరించారు. అయితే కాంగ్రెస్‌లో అసలైన కాంగ్రెస్, వలస కాంగ్రెస్ లొల్లితో రేవంత్ ఈ కోవర్టుల ఆరోణ లు చేస్తున్నారని పార్టీ సీనియర్ నేతలు పేర్కొంటున్నారు. రేవంత్‌కు అనుకూలంగా లేనివారిని కోవర్టులుగా ముద్రవేస్తున్నారని కొందరు సీనియర్లు చెబుతున్నారు. ఇది మంచిది కాదని, పార్టీలైన్‌లో నడిచేవారిని కోవర్టులుగా ముద్రవేయడం పార్టీకి నష్టం చేస్తుందన్నారు. ఈమేరకు అధిష్టానానికి కూడా ఫిర్యాదు చేశారు. మరోవైపు పార్టీ సోషల్ మీడియాలో రేవంత్ తనకు నచ్చనివారిపై వ్యతిరేకంగా ప్రచారం చేయిస్తున్నారని తెలిపారు. కోవర్టులు ఎవరూ లేరని క్లారిటీ ఇచ్చే ప్రయత్నం చేస్తున్నారు.

### ఇప్పుడు బీజేపీలో

ఇన్నాళ్లూ కాంగ్రెస్‌కే పరిమితమైన కోవర్టులు.. తాజాగా బీజేపీలోనూ తయారయ్యారని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. మొన్న ఆ పార్టీ ఎమ్మెల్యే, చేరికల కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్ బీజేపీలో బీఆర్ఎస్ కోవర్టులు ఉన్నారని స్వయంగా ప్రకటించారు. తాజాగా, ఆ పార్టీ నేత నందీశ్వర్‌గౌడ్ కూడా బీజేపీలో కోవర్టులు ఉన్నారని ప్రకటించారు. త్వరలోనే వారిపేర్లు చెబుతానని తెలిపారు. దీంతో ఆ పార్టీలో కొత్త చర్చ మొదలైంది.



### ప్రకటనల్లో నిజమెంత

కోవర్టులపై కాంగ్రెస్, బీజేపీ నేతలు చేస్తున్న ప్రకటనల్లో నిజం ఉందా అన్న సందేహాలు కూడా వ్యక్తమవుతున్నాయి. ఎందుకంటే బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉంది. ఈ నేపథ్యంలో ఆ పార్టీకి కోవర్టులను పెట్టుకోవాల్సిన అవసరం ఏమిటన్న ప్రశ్న ఉత్పన్నమవుతోంది. ఒకవేళ కోవర్టులు ఉన్న మాట నిజమే అయితే వారు ఎందుకోసం పనిచేస్తున్నారు. అధికార పార్టీ నుంచి ఏం ఆశిస్తున్నారు అన్న సందేహాలు కూడా వ్యక్తమవుతున్నాయి. అధికార పార్టీ నుంచి ఇంతవరకు ఏమైనా లబ్ధి పొందారా అని కూడా బీజేపీ, కాంగ్రెస్ నేతలు ఆరా తీస్తున్నారు. అయితే ప్రకటనలు చేస్తున్నంత ఈజీగా కోవర్టులను ఏరివేయడం లేదు. కారణం ఏమిటంటే.. కోవర్టు అని నిరూపించే ఆధారాలు లేకపోవడమే.

### కొత్త, పాత నేతల మధ్య సఖ్యత లేకనే

విపక్ష పార్టీల్లో కోవర్టుల ప్రకటనకు అసలు కారణం రెండు పార్టీల్లోనూ వలస నేతలు, ఒరిజినల్ నేతలు

మిగతా 8లో

---

2024 ఎన్నికలకు దూరంగా

# ప్రియాంక గాంధీ

## - స్టార్ క్యాంపెయినర్‌గా ప్రచారంపైనే ఫుల్ ఫోకస్



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) కాంగ్రెస్ సీనియర్ నేత,స్టార్ క్యాంపెయినర్ ప్రియాంక గాంధీ 2024 ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉండనున్నారు. విశ్వసనీయ వర్గాలు ఇదే విషయం చెబుతున్నాయి. సీనియర్ నేతలంతా సమావేశమయ్యాక హైకమాండ్ ఈ నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం. సోనియా గాంధీ ఈ నిర్ణయాన్ని ప్రకటించినట్టు తెలుస్తోంది. లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయడానికి బదులుగా ఆమె విస్తృతంగా ప్రచారం చేసేందుకు ప్లాన్ రెడీ చేస్తున్నారట. దేశవ్యాప్తంగా స్టార్ క్యాంపెయినర్‌గా ఆమె ప్రచారం చేస్తారట. కేవలం యూపీలో ప్రచారానికి పరిమితం కాకుండా రాజ్యసభలోనూ ఆమె ఎంట్రీ ఇస్తారని తెలుస్తోంది. హిమాచల్ ప్రదేశ్ నుంచి రాజ్యసభ ఎంపీగా ఆమెకు హైకమాండ్ అవకాశం కట్టబెడతారని పార్టీ శ్రేణులు చెబుతున్నాయి. ఛత్తీస్‌గఢ్‌లోని ఓ రాజ్యసభ ఎంపీ రాజీనామా చేయడం వల్ల ఆ సీటుని భర్తీ చేసేందుకు ప్రియాంక గాంధీకి అవకాశమివ్వనుంది అధిష్ఠానం. నిజానికి ఈ నిర్ణయం ఎప్పుడో ప్రకటించాల్సి

మిగతా 8లో

---



# బీఆర్ఎస్ ఒక్కటే టార్గెట్

## - నా వ్యూహం మారడంతో వారికి నిద్రపట్టడం లేదు

**ఖమ్మం (ప్రశ్న న్యూస్)** కాంగ్రెస్ పార్టీలో చేరికపై ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పరోక్షంగా క్లారిటీ ఇచ్చారు. తాను ఓ పార్టీలో చేరతానని బీఆర్ఎస్ నేతలు ఊహించారని, మందుపార్టీలు కూడా చేసుకున్నారని వ్యాఖ్యానించారు. మారిన తన వ్యూహంతో ఇప్పుడు వాళ్లకు నిద్రపట్టట్లేదని తెలిపారు. ఏ పార్టీలో ఎప్పుడు చేరతాననేది అధికారికంగా హైదరాబాద్‌లో ప్రకటిస్తానన్నారు. తన టార్గెట్ బీఆర్ఎస్ ఓటమేనని

మిగతా 8లో

---

60 రోజుల్లో

# నిర్ణయాల అమలు

- ఉద్యోగులకు సీఎం జగన్ భరోసా - జగన్ కు ఉద్యోగ నేతల థ్యాంక్స్
- సీఎం జగన్ భావోద్వేగం - జీపీఎస్ పై కీలక వ్యాఖ్యలు



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఏపీలో ఉద్యోగులు ఎప్పటినుంచో పోరాడుతున్న పలు అంశాలపై ప్రభుత్వం తాజాగా కేబినెట్ భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. వైసీపీ గతంలో ఇచ్చిన హామీల మేరకు కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ, సీపీఎస్ రద్దు, హెచ్ఆర్ఏ పెంపు వంటి నిర్ణయాల్ని కేబినెట్ ప్రకటించింది. దీంతో ఉద్యోగ సంఘాలు దీనిపై హర్షం వ్యక్తం చేస్తున్నాయి. గుంటూరు జిల్లా తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయానికి వెళ్లి ఉద్యోగ నేతలు సీఎం జగన్ ను కలిశారు. క్యాంపు కార్యాలయంలో సీఎం జగన్ తో భేటీ అయిన ఉద్యోగ సంఘాల నేతలు కాంట్రాక్ట్ ఉద్యోగుల రెగ్యులరైజేషన్, జీపీఎస్ ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యోగుల విషయంలో రాష్ట్ర

మిగతా 8లో

---

కేటీఆర్ సవాల్‌ను

# స్వీకరిస్తున్న

- కాంగ్రెస్ పదేళ్లు, బీఆర్ఎస్ తొమ్మిదేళ్ల పాలనపై చర్చకు టీపీసీసీ చీఫ్ రెడీ
- కాంగ్రెస్ కు ఒక్క అవకాశం ఇవ్వాలని కోరుతున్నట్లు చెప్పిన రేవంత్
- కర్ణాటకలో గెలిచినట్లు తెలంగాణలో అధికారంలోకి వస్తామని ధీమా
- బీఆర్ఎస్, బీజేపీలపై రేవంత్ రెడ్డి నిప్పులు

మిగతా 8లో



---

# ధరణి లేకపోతే ఎన్నో హత్యలు జరిగేవి



- మంచిర్యాల జిల్లా కలెక్టరేట్ భవనాన్ని ప్రారంభించిన సీఎం కేసీఆర్
- ధరణి పోర్టల్ తో ఎంతో మేలు జరిగిందని వెల్లడి
- గ్రామాలు ప్రశాంతంగా ఉన్నాయని వివరణ
- దివ్యాంగులకు కేసీఆర్ శుభవార్త
- సింగరేణి కార్మికులకు అద్దిరిపోయే దసరా గిఫ్ట్

**తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ఏడాదిలోకి ప్రవేశించింది. దీనికి సంబంధించిన వేడి రాజుకుంటోంది. కొత్త ప్రభుత్వం ఏర్పడటానికి ఇక ఎంతో సమయం లేదు. ఈ నేపథ్యంలో అధికార భారత్ రాష్ట్ర సమితి.. ప్రచార కార్యక్రమాలపై దృష్టి సారిస్తోంది. అభివృద్ధి, సంక్షేమ పథకాలపై గురి పెడుతోంది. వరుసగా మూడోసారి అధికారంలోకి రావడానికి అవసరమైన అన్ని చర్యలను తీసుకుంటోంది.**

**మంచిర్యాల (ప్రశ్న న్యూస్)** మంచిర్యాల జిల్లా కలెక్టరేట్ భవన సముదాయాన్ని సీఎం కేసీఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రసంగించారు. ధరణి పోర్టల్ వల్ల ఎంతో మేలు జరిగిందని తెలిపారు. ధరణి లేకపోతే భూ వివాదాలతో హత్యలు జరిగేవని, ధరణి పోర్టల్ తీసుకురావడం వల్ల గ్రామాలు ప్రశాంతంగా ఉన్నాయని వివరించారు. ధరణి రాకతో దళారులకు పనిలేకుండా పోయిందని అన్నారు. ధరణి పోర్టల్ ను బంగాళాఖాతంలో విసిరేయాలంటున్న వారినే కట్టగట్టి బంగాళాఖాతంలో వేయాలని సీఎం కేసీఆర్ పిలుపునిచ్చారు. గతంలో రిజిస్ట్రేషన్ ఆఫీసుల్లోనూ

మిగతా 8లో

---

# హత్య చేసి.. మ్యాన్‌హోల్‌లో పడేసి

- హైదరాబాద్‌లో కిరాతక ఘటన
- యువతిని దారుణంగా హత్య చేసిన పూజారి
- గత కొంతకాలంగా యువతితో వివాహేతర సంబంధం



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** శంషాబాద్ పరిధిలో దారుణ ఘటన వెలుగులోకి వచ్చింది. అప్సర అనే అమ్మాయిని సాయికృష్ణ అనే పూజారి కిరాతకంగా హత్య చేశాడు. సాయికృష్ణకు ఇంతకుముందే పెళ్లై ఇద్దరు పిల్లలుండగా అప్సర అనే మహిళతో గత కొంతకాలంగా వివాహేతర సంబంధం నడుపుతున్నాడు. చివరికి తనను పెళ్లి చేసుకోవాలని అప్సర ప్రశ్నించడంతో ఆమెను పూజారి సాయికృష్ణ దారుణంగా హత్య చేశాడు. హత్య చేసిన తర్వాత మ్యాన్‌హోల్‌లో శవాన్ని దాచిపెట్టాడు. ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపుతోంది. హైదరాబాద్‌లోని సరూర్ నగర్‌కు చెందిన పూజారి వెంకట సాయికృష్ణ(36)కు గతంలో

మిగతా 8లో

---

# టీ-కాంగ్రెస్ లో ఇద్దరు కొత్త ఏఐసీసీ ఇంచార్జిలు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమరానికి సన్నద్ధమౌతోంది. పొరుగునే ఉన్న కర్ణాటకలో ఘన విజయం సాధించిన జోష్‌లో ఉంది కాంగ్రెస్. అక్కడి విన్నింగ్ ఫార్ములాను తెలంగాణలోనూ అమలు చేసేలా అడుగులు వేస్తోంది. 2014 తరువాత జరిగిన ఏ ఎన్నికలోనూ కనీసం గట్టి పోటీ కూడా ఇవ్వని పరిస్థితుల్లో ఉన్న

మిగతా 8లో

---

9 నెలల్లో మళ్లీ అమరావతి

# నిర్మాణం పరుగులు

## - మంగళగిరిలో ఐ-టీడీపీ సదస్సులో చంద్రబాబు

- సోషల్ మీడియా వింగ్ కు దిశానిర్దేశం చేసిన చంద్రబాబు
- ఏపీ మంత్రులపై టీడీపీ అధినేత విమర్శనాస్త్రాలు
- మంత్రులకు తనను తిట్టడమే పనన్న చంద్రబాబు
- మంత్రులకు ఒరిజినాలిటీ లేదని వెల్లడి

మంగళగిరి (ప్రశ్న న్యూస్) ఉదయం లేచింది మొదలు తనను తిట్టడమే మంత్రులకు పెద్దపని ఏపీ మంత్రులపై టీడీపీ అధినేత చంద్రబాబు సెటైర్లు వేశారు. తెలుగుదేశం పార్టీ సోషల్ మీడియా వింగ్ ఐ టీడీపీ సమావేశంలో చంద్రబాబు ప్రసంగించారు. టీడీపీ మహానాడులో విడుదల చేసిన మేనిఫెస్టో వివరాలను

మిగతా 8లో



---

కాంగ్రెస్ నేతలు

# టూరిస్టులు

## - వారి విమర్శల్లో నైతికత లేదన్న కవిత



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ట్విట్టర్ వేదికగా కాంగ్రెస్ పై బీఆర్ఎస్ ఎంఎల్సీ కల్వకుంట్ల కవిత ధ్వజమెత్తారు. టూరిస్టులు అంటూ కాంగ్రెస్ నేతలకు చురకలంటించారు.

మిగతా 8లో

---

# ఖమ్మంలో కమలం వికసిస్తుంది

- బీజేపీ సన్నాహక సమావేశంలో బండి
- ఖమ్మంలో బీజేపీ లేదంటున్నారని ఫైర్
- 15న అమిత్ షా సభతో తేల్చాద్దామన్న బండి



ఖమ్మం (ప్రశ్న న్యూస్) వచ్చే ఎన్నికల్లో ఖమ్మంలో కమలం వికసిస్తుందని భారతీయ జనతా పార్టీ తెలంగాణ అధ్యక్షుడు బండి సంజయ్ ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం ఖమ్మంలో పర్యటించిన ఆయన.. బీజేపీ సన్నాహక సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో రాజకీయ వాతావరణం మారిపోయిందన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, టీడీపీకి అధికారం ఇచ్చిన ప్రజలు ఇప్పుడు బీజేపీకి అధికారం ఇవ్వాలని చూస్తున్నారన్నారు. ఖమ్మంలో బీజేపీ లేదని కొందరు అవమానిస్తున్నారన్న బండి సంజయ్ జిల్లా ప్రజలకు భరోసా కల్పించేందుకే కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో జూన్ 15న ఇక్కడ బహిరంగ సభ నిర్వహిస్తున్నామన్నారు. సభకు భారీగా తరలివచ్చి బీజేపీ బలమెంటో ఇక్కడి కార్యకర్తలు చూపాలన్నారు బండి సంజయ్. అమిత్ షా మీటింగ్ సక్సెస్ అయితే కొత్తగూడెంకు ప్రధాని మోడీ

మిగతా 8లో

## దశాబ్ది ఉత్సవాల పేరిట ప్రజాధనం దుర్వినియోగం

### టిడిపి నేత మెండే రాజయ్య



మంథని( ప్రశ్న న్యూస్) రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్నటువంటి దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంథని నియోజకవర్గంలో నిన్న జరిగిన చెరువు కట్టలపై బతుకమ్మ ఉత్సవాల కార్యక్రమంలో భాగంగా మంథని మండలంలోని కాకర్ల పల్లె గ్రామంలో రెడ్డి చెరువులో నీళ్లు లేవు, కట్ట పైన తుమ్మ చెట్లు, పిచ్చి మొక్కలు తొలగించకుండా దశాబ్ది ఉత్సవాల పేరిట వస్తున్న నిధులను దుర్వినియోగ పరిచారని తెలుగుదేశం పార్టీ పెద్ద పెల్లి పార్లమెంటు నియోజకవర్గం ఆర్గనైజింగ్ సెక్రటరీ మెండే రాజయ్య ఆరోపించారు. అదేవిధంగా రైతులు పండించినటువంటి ధాన్యాన్ని ఐకెపి సెంటర్లో పోసి రెండు నెలలు కావస్తున్నా కనీసం పావులా వంతు వడ్లు కూడా కొనుగోలు చేయని నిస్సహాయ స్థితిలో ప్రభుత్వం ఉందని విమర్శించారు.ఒక వైపు రుతుపవనాలు వస్తున్నటువంటి తరుణంలో రైతులు బిక్కుబిక్కుమంటూ ఐకెపి సెంటర్లలో పడి కాపులు కాస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక్కడ ఉన్నటువంటి అధికార పార్టీ నాయకులు, అధికార యంత్రాంగం నిమ్మకు నీరెత్తనట్టు చూస్తూ ఉంటున్నారని విమర్శించారు. ప్రభుత్వం మాత్రం దశాబ్ది ఉత్సవాల పేరు మీద రైతన్న ను మోసం చేస్తూ రైతులను మభ్యపెడుతూ కాలం వెళ్ళదిస్తుందన్నారు. తెలంగాణ రైతాంగానికి ఏం చేసింద్రని మీరు దశాబ్ది ఉత్సవాల పేరు మీద ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారో ప్రజలకు వివరించాలని నిలదీశారు. వెంటనే ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు వరి ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయాలని తెలుగుదేశం పార్టీ తరపున బి ఆర్ ఎస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# దశాబ్ది ఉత్సవాలు.. నేడు సంక్షేమ సంబురాలు.

**చెక్కుల పంపిణీ లబ్ది దారులతో**

**హోరెత్తిన కార్యక్రమం**

**ఈ సంక్షేమ ప్రభుత్వానికి**

**మళ్ళీ పట్టం కట్టాలి**

**ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**





శంషాబాద్ (ప్రశ్న న్యూస్)రాష్ట్ర వ్యాప్తంగా దశాబ్ది ఉత్సవాలు ఎంతో గన%శీ%ఘ జరు గుతున్నాయని ప్రజలు ఎంతో సంతోషంగా కార్యక్రమం లో పాల్గొంటున్నారని రాజేంద్ర నగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు.శంషాబాద్ మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో శుక్రవారం దశాబ్ది ఉత్సవాల బాగంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో ఎంపీడీఓ అద్వర్యం లో. తెలంగాణ సంక్షేమ సంబురాలను రాజేంద్రనగర్ నియోజకవర్గ స్థాయి సమావేశాన్ని శంషాబాద్ ఎంపీడీవో కార్యాలయం వద్ద నిర్వహించిన సమావేశంలోఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ గారు హాజరయ్యారు.ఈ సమావేశంలో ప్రభుత్వం అందించిన ఆసరా పింఛన్లు,కల్యాణ లక్ష్మి తదితర సంక్షేమ పథకాల లబ్ధిదారులతో మాట్లాడించారు. సంక్షేమంలో తెలంగాణ స్వర్ణయుగం సాధించిన తీరును,దేశానికి దిక్సూచిగా మారిన తీరును వివరించారు. ఈ సమావేశంలో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లబ్ధిదారులకు 68 మందికి చెక్కులు పంపిణీ చేశారు, మహిళా సంఘాలకు 2 కోట్ల 34 రుణ మంజూరు చెక్కులను అందజేశారు. కులాంతర వివాహం చేసుకున్న రెండు రెండు జంటలకు ఒక్కరికి 2.50 లక్షలు చొప్పున 5 లక్షల రూపాయల నగదు.అదే విధంగా వారికి ప్రోత్సహం క్రింద.చెక్కులను అందజేశారు.ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూసీఎం గారు ప్రతిష్టాత్మకంగా 15 రకాల బీసీ కుల కులవృత్తుల ప్రోత్సాహనికి ఆర్థిక సహాయం కింద ఒక్కరికి లక్ష రూపాయలు అందించాలనే ఉద్దేశంతో గండిపేట్ మండలంలోని మణికొండ 2 నార్సింగ్ 1 మొత్తం ముగ్గురికి మూడు లక్షల రూపాయల చెక్కులను అందజేశారు. డ్రైవర్ ఎంపవర్మెంట్ స్కీం కింద డిజైర్ కార్ ను లబ్ధిదారుడికి అందజేశారుఅనంతరం ఎమ్మెల్యే గారు మాట్లాడుతూసామాజిక పింఛన్లు గతంలో కేవలం వృద్ధులు, వికలాంగులు, వితంతు మహిళలకే ఉండగా. తెలంగాణ ప్రభుత్వం అందులో అనేక కేటగిరీలను చేర్చింది. వివిధ వర్గాల వారిని, వివిధ రోగాల బాధితులకు కూడా పింఛన్ తో జీవనాధారం చూపించింది. కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ఎస్సీలకోసం దళితబంధు, ప్రగతి నిధి, సంక్షేమ హాస్టళ్ల నిర్మాణం, అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్ షిప్ లు, ఎస్టీలకోసం టీఎస్ ప్రైడ్, ఉచిత విద్యుత్, గిరిజనుల ఆత్మగౌరవ భవనాలు, ఎస్టీ పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహకాలు, బీసీలకోసం కులాలవారీగా ఆత్మగౌరవ భవనాలు, నేతన్నకు చేయూత, కల్లుగీత కార్మికుల సంక్షేమం, బీసీ స్టడీ సర్కిళ్లు, మైనార్టీలు, క్రైస్తవులు, అగ్రవర్ణాల పేదలకు కూడా అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్న ఘనత మన తెలంగాణ ప్రభుత్వందన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో చంద్రకళ గారు ఏఎంసీ చైర్మన్ వెంకటేష్ గౌడ్ గారు ఎంపీపీ జై అమ్మగారు జడ్పిటిసి తన్విరాజు గారు మున్సిపల్ చైర్మన్ సుష్మా గారు వైస్ చైర్మన్ గోపాల్ యాదవ్ గారు, ఎంపీడీవో గారు మున్సిపల్ కమిషనర్ గారు మండల పార్టీ అధ్యక్షుడు చంద్ర రెడ్డి గారు సర్పంచులు హమీదుల్ల నగర్ సతీష్ యాదవ్ చౌదరి గూడ రాజ్ కుమార్ ఘాన్సిమీయ గూడా జగన్ దేవిక కౌన్సిలర్ చెన్నమ్ అశోక్ అజయ్ ఎంపీటీసీలు నాయకులు అదే విధంగా జూర్కి రమేష్ పటేల్ విద్యా చరణ్ గ్రామ ప్రజలు లబ్ది దారులు తదితరులు పాల్గొన్నారు.

# నీటి సమృద్ధి తో రాష్ట్రం సస్యశ్యామలం

**చెరువులను కాపాడుకోవడం**

**వల్లే సిరి సంపదలు.**

**తటకాల తో సత్ఫలితాలు జల**

**సిరులతో వైభవం.**

**ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ డిప్యూటీ కలెక్టర్**

**ప్రతీక్ జైన్**



శంషాబాద్ (ప్రశ్న న్యూస్)రాష్ట్రం.లో నీటి సమృద్ధి తో తెలంగాణ రాష్ట్రం సస్యశ్యామలంగ మారిందని ముఖ్యమంత్రి ముందు చూపుతో మిషన్ కాకతీయ పథకం తో చెరువులకు మహర్దశ వచ్చిందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. శంషాబాద్ మండల పరిధిలోని నరుకుడ గ్రామంలో గ్రామ సర్పంచ్ మండల జెడ్పిటిసి నీరటి తన్విరాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మన ఊరు మన చెరువులు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ డిప్యూటీ కలెక్టర్ ఆర్డీవో చంద్రకళ శంషాబాద్ మండలం ఎంపీపీ జయమ్మ శ్రీనివాస్ వైస్ ఎంపీపీ నీలం తెరాస నాయకులు పెద్ద ఎత్తున హాజరయ్యారు ఈ సందర్భంగా బతుకమ్మ ఆట కోలాటాలు తో ప్రాంగణం కిటకిటలాడింది తదనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ దూర దృష్టితో మిషన్ కాకతీయ పథకం ప్రవేశపెట్టి చెరువుల్లో పూడిక తీత పనులు చేపట్టడంతో ఈరోజు చెరువులన్నీ జల.కల తో కలకలలాడుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో ఏ చెరువు కూడా నిండుకుండలా మారి జల సంపదలతో జల పుష్పాలతో పసిడి పంటలతో రైతు ఇంట దాన్యా రాశులతో శోభాయమానంగా మారిందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. డిప్యూటీ కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఎక్కడ చూసినా చెరువులు ఎక్కడ చూసిన పాడిపంటలతో రైతులు సంతోషంగా ఉన్నారని ఆయన అన్నారు. ఆర్డీవో చంద్రకళ మాట్లాడుతూ



తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని పథకాలు ప్రజా సంక్షేమం కోరి చేపట్టినవే అని చెరువుల పూడిక తీత పనుల వల్లనే రాష్ట్రానికి జలకలతో ఒక మహర్దశ వచ్చిందని అన్నారు. ఈరోజు రాష్ట్రంలో ప్రజా సంక్షేమం కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో కృషి చేస్తున్నారని ఆయన కృషి ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందంజ లో ఉందన్నారు. చెరువుల పూడిక తీత పనులతో రాష్ట్రంలోని మారుమూల గ్రామాల్లో కూడా జలవనరులు పెరిగిపోయాయని దీంతో పంటలకునువుగా మారిందని కాలేశ్వరం ప్రాజెక్ట్ ఎత్తిపోతల ప్రాజెక్టులతో రాష్ట్రంలో జలవనరుల కొదువ లేకుండా ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ మండల తెరాస అధ్యక్షులు చంద్రారెడ్డి తెరాస నాయకులు గ్రామాల సర్పంచులు పెద్ద షాపూర్ గ్రామ సర్పంచ్ చెక్కల చంద్రశేఖర్ హమీదుల్లా నగర్ గ్రామ సర్పంచ్ వట్టెల సతీష్ కుమార్ యాదవ్ కాచారం గ్రామ సర్పంచ్ రామ్ గోపాల్ పెద్ద షాపూర్ తాండ రాము నాయక్ నానాజీపూర్ గ్రామ సర్పంచ్ కల్పనా సింహారెడ్డి పిలోని గూడా గ్రామ సర్పంచ్ జురకి రమేష్ పటేల్ శ్రీనివాస్ బూర్కొండ సతీష్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అపర భగీరథుడు కేసీఆర్ ముందు చూపు తోనే రాష్ట్రం జలకళ

**తెలంగాణ రాష్ట్రం పసిడి పంటలతో తుల తూగుతుంది.**

**హమీదుల్లా నగర్ గ్రామ సర్పంచ్ వట్టెల సతీష్ యాదవ్.**



శంషాబాద్ (ప్రశ్న న్యూస్) అపర భగీరధుడు కేసీఆర్ ముందు చూపుతోనే తెలంగాణ రాష్ట్రంలో చెరువులు జలకలతో కలకలలాడుతున్నాయని హమీదుల్లా నగర్ గ్రామ సర్పంచ్ వట్టెల సతీష్ యాదవ్ అన్నారు. శంషాబాద్ మండల పరిధిలోని గురువారం మన ఊరు మన చెరువులో పండుగ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో బతుకమ్మతో చెరువుల వద్ద మహిళలు పెద్ద ఎత్తున బతుకమ్మ ఆడుతూ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సతీష్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం పచ్చని పంటలతో రాష్ట్రం కలకలలాడుతుందంటే దానికి ముఖ్య కారణం ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. ఆయన ముందు చూపుతో మిషన్ కాకతీయ పథకంతో చెరువు పూడికతీత పనులు చేయడం వల్లే ప్రతి గ్రామంలో చెరువులు నీటితో నిండి నిండికుండలా మారాయి అన్నారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ రాజేంద్రనగర్ నియోజకవర్గం అభివృద్ధి కోసం కోట్ల నిధులు వెచ్చించిన ఘనత ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ దే అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ చట్ట రక్షణకై ఉద్యమిస్తాం .

**బూడిద గణేష్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి**



మంథని (ప్రశ్నన్యూస్ ) మంథని మండలం గాజులపల్లి గ్రామంలోని జరుగుచున్న ఉపాధి హామీ పనులను వ్యవసాయ కార్మిక సంఘం పరిశీలించి కూలీలతో మాట్లాడి సమస్యలను అధ్యయనం చేయడం జరిగింది ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ మాట్లాడుతూ నిత్యం పెరుగుతున్న నిత్యవసర సరుకుల ధరల వలన ప్రజానీకం అల్లాడుతుంటే కేంద్ర ప్రభుత్వం రోజు కూలి కేవలం 272 రూపాయలు నిర్ణయించడం బాధాకరమని అన్నారు రోజు కూలి 600 రూపాయలు ఇవ్వాలని పని దినాలను 200 రోజులకు పెంచాలని కూలీలకు ప్రమాద బీమా కల్పించాలని ఉపాధి హామీ పథకానికి ఎక్కువ నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. రాబోయే రోజులలో ఉపాధి హామీ చట్టాన్ని రక్షించుకోవడానికి కూలీలంతా ఐక్యంగా ఉద్యమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూలీలు చింతం లింగయ్య బడికిల సమ్మయ్య, ఉపేందర్ తొగరి లక్ష్మి, గంగుల రాధమ్మ తదితరులు ఉన్నారు

## విలేజ్ బస్సు ఆఫీసర్స్ గా కే.కే రెడ్డి నియామకం.



మంథని (ప్రశ్న న్యూస్) మంథని డిపో లో విలేజ్ బస్ ఆఫీసర్స్ వినూత్న కార్యక్రమము జరిగింది ఇట్టి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మంథని డిప్యూటీ ఎమ్మార్వో హాజరైనారు వారు మాట్లాడుతూ ఆర్టీసీ బస్సులో ప్రయాణం సురక్షితమైన ప్రయాణం అంటూ ప్రతి గ్రామంలో ప్రజలకు ఆర్టీసీ బస్సులు చేరువ కావడానికి వెళ్లే ఆఫీసర్స్ కృషి చేయాలని తెలియజేసినారు డిప్యూటీ ఎమ్మార్వో. చేతుల మీదుగా విలేజి బస్సు ఆఫీసర్స్ కి కిట్స్ ఇవ్వడం జరిగింది.డిపో మేనేజర్ శ్రీనివాస్ మాట్లాడుతూ విలేజ్ ఆఫీసర్స్ ప్రతి విలేజ్ వెళ్లి ఆర్టీసీ బస్సుల వివరాలు,ఆర్టీసీ తెలియజేస్తానని తెలిపినారు ఇట్టి కార్యక్రమంలో డిపో అసిస్టెంట్ మేనేజర్ గ్యారేజ్ ఇంచార్జ్ రామస్వామి, ఆర్ హెచ్ సి వెంకటేశ్వర్లు విలేజ్ ఆఫీసర్స్ కేకే రెడ్డి బి కే స్వామి పి శ్రీనివాస్ వి సమ్మయ్య ఎస్ గోపాల్ ఆర్ రవితేజ పాల్గొన్నారు

## ఆరోగ్య ప్రధాయినిగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు

**అనారోగ్యానికి గురైన బాధునికి చెక్కు అందజేసిన చైర్పర్సన్**



శంషాబాద్ (ప్రశ్న న్యూస్) రాష్ట్రంలో అనారోగ్యానికి గురైన వారికి ఆరోగ్య ప్రదాయినిగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మారాయని పురపాలక చైర్పర్సన్ సుష్మా మహేందర్ రెడ్డి అన్నారు. శంషాబాద్ పురపాలక పరిధిలో శుక్రవారం కొత్త నరేష్ అనే బాధితుడు ఆరోగ్య సమస్యల దృష్ట్యా సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకోగాసీఎం సహాయనిధి చెక్కుల నుంచి 20వేల రూపాయల చెక్కు రాగా బాధితునికి ఇంటికి వెళ్లి శంషాబాద్ పురపాలక చైర్పర్సన్ సుష్మ మహేందర్రెడ్డి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా సుష్మా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ అన్నారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చొరవతో బాదితునికి ఆరోగ్య సమస్యల నిమిత్తం అందజేయడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్ , కౌన్సిలర్ అంజత్ బాయ్ అన్వర్ పాల్గొనడం జరిగింది

## సీనియర్,మాజీ జర్నలిస్టు వడ దెబ్బతో మృతి..

### కుటుంబ సభ్యులను పరామర్శించిన

**రాష్ట్ర మహిళ కమిషన్ చెర్మెన్ సునీతా రెడ్డి.**



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) సీనియర్ మాజీ ఆంధ్రప్రభ జర్నలిస్టు అజీమోద్దీన్ 56 వడ దెబ్బతో మృతిచెందారు. హైదరాబాద్ లోని గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. కుటుంబ సభ్యులను రాష్ట్ర మహిళ కమిషన్ చెర్మెన్ వాకిట సునీతా లక్ష్మ రెడ్డి పరామర్శించారు. అధైర్య పడొద్దు అని భరోసా కల్పించారు.ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు.ఆమె వెంట కొల్చారం సర్పంచ్ సర్పంచ్ కరెంట్ ఉమ రాజా గౌడ్, జడ్పీటీసీ మేఘమాల సంతోష్ కుమార్, పొత్తంశెట్టిపల్లి మాజీ సర్పంచి చిట్యాల యాదయ్య, బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు పాలట దుర్గాప్రసాద్, చెన్నయ్య, తదితరులు ఉన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ )మెదక్ పట్టణంలో మాజీ కౌన్సిలర్, పట్టణ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు మంగ రమేష్ గౌడ్ కుమారుడు శ్రీనివాస్ గౌడ్, ప్రతిభ ల వివాహం నిన్న హైదరాబాద్ లో జరిగింది. శుక్రవారం నాడు మెదక్ లో వారి స్వగృహం కు వెళ్లి నూతన వధూవరులను మెదక్ శాసనసభ్యురాలు పద్మా దేవేందర్ రెడ్డి ,ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్ రెడ్డి ఆశీర్వదించారు. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ కౌన్సిలర్ లు జయరాజ్, భీమరి కిషోర్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రాగి అశోక్, భారాసనాయకులు లింగారెడ్డి, అరవింద్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

## ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా.

**మాజీ సర్పంచ్ జంజర్ల పల్లవి శేఖర్**



మంథని (ప్రశ్న న్యూస్) పెద్దపల్లి జిల్లా మంథని మండలం ఖానాపూర్ గ్రామ శివారులో 36 సంవత్సరాల క్రితం ఎగ్లాస్ పూర్ గ్రామానికి చెందిన అర్హులైన నిరుపేద 40 మంది ఎస్సీ కుటుంబాలకు నివాస స్థలాలను కేటాయించి వారికి అంతిమ పట్టాలు ఇవ్వడం జరిగిందని లబ్ధిదారులు తెలిపారు.40 కుటుంబాలు ఆనాటి నుండి వాటిని చదును చేస్తూ వస్తున్నారని కానీ ఇప్పుడున్న తెలంగాణ ప్రభుత్వము ఈ దళితులకు ఇచ్చిన పట్టాలు చెల్లవని, వీరు అర్హులు కాదని,దళితుల నోట్లో మట్టుకొట్టే ప్రయత్నం జరుగుతుందని బాధితులు ఆరోపిస్తున్నారు.వీరంతా కూలి పని చేసుకుని జీవించేవారని వీరికి అంతిమ పట్టాలు ఇచ్చి, లేఅవుట్ చేసి ఇల్లు కట్టుకునే విధంగా అధికారులు సహకరించాలని మంథని ఆర్డీవో, పెద్దపల్లి జిల్లా కలెక్టర్ పలుమార్లు కోరడం జరిగింది.మా 40 మందికి ఇచ్చిన తర్వాత లేఅవుట్ చేసిన మిగులు భూమిలో మిగతా ఎవరికి ఇచ్చిన పర్వాలేదు అంటూ మాకు అన్యాయం చేయొద్దు అంటూ అధికారులను కోరుతు తమకు న్యాయం చేయాలని నినాదాలు చేస్తూ ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా చేశారు అనంతరం ఆర్డీవోకు వినతిపత్రం అందించారు.


# సంపాదకీయం

## నితీశ్ ప్రయత్నాలకు ఆదిలోనే హంసపాదు

సార్వత్రిక ఎన్నికలపై అన్ని రాజకీయ పార్టీలు కసరత్తు ముమ్మరం చేశాయి. వరుసగా మూడోసారి అధికార పగ్గాలు సొంతం చేసుకోవాలని కమలనాథులు ఉవ్విళ్లూరుతున్నారు. అయితే 2024 సార్వత్రిక ఎన్నికల్లో అనూహ్య ఫలితాలు వస్తాయని.. బీజేపీ గద్దె దిగడం ఖాయమని అమెరికా పర్యటనలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ధీమా వ్యక్తంచేశారు. బీజేపీని ఇంటికి సాగనంపే సత్తా ప్రతిపక్ష కూటమికి ఉందన్న ఆయన.. దీనికి సంబంధించి అన్ని ప్రతిపక్ష పార్టీలతో సంప్రదింపులు జరుపుతున్నట్లు వెల్లడించారు.  జాతీయ స్థాయిలో ప్రతిపక్ష కూటమి ఏర్పాటుకు సంబంధించి కాంగ్రెస్ నేతలతో పాటు ఇతర విపక్ష నేతలు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. ఇందులో భాగంగా బీజేపీయేతర పార్టీలను ఏకంచేసేందుకు బీహార్ సీఎం నితీశ్ కుమార్ తన వంతు ప్రయత్నాలు చేస్తున్నారు. గత నెల ముంబయిలో పర్యటించిన నితీష్.. ఎన్సీపీ అధినేత శరద్ పవార్, శివసేన(ఉద్ధవ్ వర్గం) చీఫ్ ఉద్ధవ్ ఠాక్రేలను కలిశారు. అలాగే కోల్‌కతాలో పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ, లక్నోలో అఖిలేష్ యాదవ్‌లను నితీష్ కుమార్ కలిశారు. జాతీయ స్థాయిలో ప్రతిపక్ష కూటమిపై వారితో చర్చించి.. పాట్నాలో నిర్వహించే ప్రతిపక్ష పార్టీల సమావేశానికి హాజరుకావాలని ఆహ్వానించారు. అటు కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీతోనూ సమావేశమై ప్రతిపక్ష కూటమి ఏర్పాటుపై చర్చించారు. నితీష్ కుమార్ వెంట ఆర్జేడీ నేత, బీహార్ డిప్యూటీ సీఎం తేజస్వి ప్రసాద్ యాదవ్ కూడా ప్రతిపక్ష నేతలను కలిశారు. ఐక్య విపక్ష కూటమి ఏర్పాటు దిశగా మరో ముందడుగు పడనుంది. పాట్నాలో నితీష్ నిర్వహించనున్న ప్రతిపక్ష పార్టీల ఐక్యతా సమావేశానికి ముహూర్తం ఖరారయ్యింది. జూన్ 23న నీతీష్ కుమార్ నిర్వహించనున్న ఈ సమావేశానికి.. వీలయినంత ఎక్కువ పార్టీలను ప్రతిపక్ష కూటమి కిందకు తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ సమావేశానికి కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ఆ పార్టీ నేత రాహుల్ గాంధీ, పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ, ఢిల్లీ సీఎం అర్వింద్ కేజ్రీవాల్, తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్, జార్ఖండ్ సీఎం హేమంత్ సోరెన్ తదితరులు హాజరవుతారని తెలుస్తోంది.ముందుగా జూన్ 12న ఈ సమావేశాన్ని పాట్నాలో నిర్వహించాలని జేడీయు, ఆర్జేడీ నేతలు భావించారు. అయితే తమను సంప్రదించకుండానే తేదీని ఖరారు చేయడంపై కాంగ్రెస్ అసంతృప్తి వ్యక్తంచేయడంతో ఈ సమావేశాన్ని వాయిదావేశారు. ఈ సమావేశాన్ని జూన్ 23న నిర్వహించాలని నిర్ణయించినట్లు పాట్నాలో తేజస్వి యాదవ్ వెల్లడించారు. ఈ సమావేశంలో యూపీ మాజీ సీఎం, సమాజ్‌వాది పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్, శివసేన (యూబీటీ) అధ్యక్షుడు ఉద్ధవ్ థాకరే, ఎన్సీపీ చీఫ్ శరద్ పవార్, వామపక్ష సీనియర్ నేతలు డీ రాజా, సీతారాం ఏచూరీ, దీపన్‌కర్ భట్టాచార్య తదితరులు కూడా పాల్గొంటారని తేజస్వి యాదవ్ తెలిపారు.బీహార్‌లో బీజేపీని గద్దె దించేందుకు ప్రతిపక్షాలను ఏకతాటిపైకి తీసుకొచ్చి మహాకూటమి ఏర్పాటు చేయడంలో తన తండ్రి, ఆర్జేడీ అధ్యక్షుడు లాలూ ప్రసాద్ యాదవ్, సీఎం నితీశ్ కుమార్ విజయం సాధించారని తేజస్వి యాదవ్ కొనియాడారు. ఇదే తరహాలో జాతీయ స్థాయిలోనూ బీజేపీయేతర పార్టీలను ఏకతాటిపైకి తీసుకొచ్చే లక్ష్యంతో ఇప్పుడు పనిచేస్తున్నట్లు చెప్పారు. ప్రజాస్వామ్యానికి బీజేపీ పాతరవేస్తోందని, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసమే విపక్షాలను ఏకం చేస్తున్నట్లు తెలిపారు.2024 సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీకి గట్టిపోటీ ఇచ్చే అంశంపై విపక్ష నేతలు చర్చించనున్నారు. బీజేపీ వ్యతిరేక ఓటు విపక్షాల మధ్య చీలిపోతే బీజేపీ గెలిచే అవకాశం ఉంటుంది.. అందుకే కనీసం 450 లోక్‌సభ నియోజకవర్గాల్లో బీజేపీని ఢీకొనే ప్రతిపక్ష అభ్యర్థి ఒక్కరు మాత్రమే బరిలో నిలిచేలా చూడాలని భావిస్తున్నారు. తద్వారా బీజేపీ విజయావకాశాలను అడ్డుకోవచ్చని భావిస్తున్నారు. పాట్నాలో ఈ అంశంపై ప్రతిపక్ష నేతలు ప్రధానంగా చర్చించే అవకాశముంది. ఈ ప్రతిపాదన మేరకు కాంగ్రెస్ ? బీజేపీ మధ్య ప్రధాన పోటీ ఉండే రాష్ట్రాల్లో ఇతర విపక్ష అభ్యర్థులు ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉంటారు. ప్రాంతీయ పార్టీలు బలంగా ఉన్న రాష్ట్రాల్లో బీజేపీపై కాంగ్రెస్ పోటీ చేయకూడదు. దీంతో అక్కడ బీజేపీ-ప్రాంతీయ పార్టీల మధ్యే ప్రధాన పోటీ నెలకొంటుంది. అయితే కేరళా తదితర కొన్ని రాష్ట్రాల్లో ప్రతిపక్ష పార్టీలే ప్రధాన రాజకీయ ప్రత్యర్థులుగా ఉంటే అక్కడ ఈ అవగాహన సాధ్యంకాకపోవచ్చని రాజకీయ పండితులు విశ్లేషిస్తున్నారు. మరో వైపు కాంగ్రెస్ పార్టీతో వివిధ ప్రతిపక్షాలకు ఏకీభావం కుదిరే అవకాశాలు బహు తక్కువ. కొన్ని రాష్ట్రాల్లో అది సాటి ప్రతిపక్షాలను ఎదుర్కోవలసి వుంటుంది. కాంగ్రెస్ లేకుండా మిగతా ప్రతిపక్షాలన్నీ ఒక్క త్రాటి మీదికి వస్తే ఎలా వుంటుందనే అంశం మీద కూడా చర్చ చాలానే జరిగింది. అది ఆశించిన ప్రయోజనం కలిగించబోదనే భయాలున్నాయి. ఎందుకంటే కాంగ్రెస్ అధికారంలో వున్నా లేకపోయినా ఎక్కువ రాష్ట్రాల్లో ఉనికిని కలిగి వుంది. గతంలో మాదిరిగా ఈసారి కూడా ఒంటరిగానే బిజెపితో పోరాడి కేంద్రంలో మళ్ళీ ఏకైక అధికార పక్షంగా చక్రం తిప్పుదామనే కోరిక దానిలో లేకపోలేదు. మొన్నటి కర్ణాటక విజయం తర్వాత అది ఇంకా పెరిగి వుండవచ్చు. కాని మతతత్వ బలంతో ఉత్తరాదిలో బాగా వేళ్ళూనుకొన్న బిజెపిని కాంగ్రెస్ ఒంటరిగా ఓడించడం తేలిక కాదు. అందుచేత ఐక్య ప్రతిపక్షంతో కలిసి అడుగులు వేయక తప్పని పరిస్థితిలో అది వుంది. చివరికి బిజెపి వ్యతిరేక ప్రతిపక్ష కూటమి ఏ రూపు తీసుకొంటుందో ఇప్పటికైతే ఊహకు అతీతమైన విషయమే. కాని భారతీయ జనతా పార్టీ సెక్యులర్ రాజ్యాంగాన్ని, ప్రజాస్వామిక విలువలను బలి తీసుకొంటున్న తీరును గమనిస్తే దానిని మట్టి కరిపించే దిశగా ప్రతిపక్షాల మధ్య ఏ మేరకు అవగాహన కుదిరినా అది హర్షించదగినదే అనిపించడం ఆక్షేపించదగినది కాదు.

# నిజమైన ధనవంతుడు

## అమూల్యమైన ఆత్మాజ్ఞానంతో పోలిస్తే ఈ సంపదలంతా చాలా చిన్నవి



ఒకసారి రవీంద్రనాథ్ టాగూర్ జపాన్ కు వెళ్ళాడు. ఆయన రాసిన గీతాంజలి పుస్తకం పై ఓ పది రోజుల పాటు రోజూ సాయంత్రం ఆరు నుంచి ఏడు వరకు ప్రసంగించేవాడు. ఆ ప్రసంగం వినడానికి ఓ వృద్ధుడు క్రమం తప్పకుండా వచ్చేవాడు. ప్రసంగం ప్రారంభం కావడానికి చాలా సమయం ముందే అక్కడికి వచ్చేవాడు. రవీంద్రునితో పాటు లేచి వెళ్ళేవాడు. ప్రసంగం అయిన తర్వాత రవీంద్రుని గౌరవంతో రోజా పూలమాలతో సత్కరించేవాడు. ఆయన ప్రవర్తన చాలా సాదాసీదా గా ఉండేది. రవీంద్రుడు చెప్పే ప్రతి మాట శ్రద్ధగా విని జీవితానికి అన్వయించుకోవడానికి ప్రయత్నించేవాడు. ఆయన వేసుకున్న దుస్తులు కూడా చాలా సాధారణంగా ఉండేవి. ఒక్కమాటలో చెప్పాలంటే ఆయనకి రవీంద్రుడంటే వల్లమాలిన అభిమానం.

రవీంద్రుడు తన ఉపన్యాసం చాలించిన తర్వాత చాలామంది గౌరవభావంతో ఆయన పాదాలను భక్తితో స్పృశించేవారు. ఆత్మజ్ఞానం మీద ఆయన చేసే ఉపన్యాసాలు వారి జ్ఞాన పరిధిని ఎంత విస్తృతం చేస్తున్నాయో తెలియకుండానే చాలా మంది వినేవారు. ఆయన చెప్పే ప్రతి ఒక్క మాట వారి జీవితానికి అంత విలువైనది. ఈ జ్ఞానం కోసమే శ్రీకృష్ణ పరమాత్మ సాందీపనీ మహర్షి దగ్గరికీ, శ్రీరామచంద్రుడు తమ కుల గురువైన వశిష్ఠముని దగ్గరికీ వెళ్ళారు.

ఆ ముసలాయన ప్రతి రోజూ రవీంద్రుల ముందు మోకరిల్లేవాడు. ఆయన చివరి ఉపన్యాసం అయిపోయిన తరువాత చాలామంది బంగారు నాణేలు, ధనం, పండ్లు, పూలు ఆయనకు సమర్పించారు. ఆ ముసలాయన మాత్రం చాలా మర్యాద పూర్వకంగా తన ఇంటిని సందర్శించమన్నాడు.

రవీంద్రుల వారు ఇదివరకే ఆయన భక్తికి సంతుష్టులై ఉన్నాడు కాబట్టి ఆ ఆహ్వానాన్ని మన్నించాడు. ఆ ముసలాయన మనస్సు ఆనందంతో పులకించిపోయింది.

టాగూర్ తన సహాయకుడిని పిలిచి ఈ విధంగా అన్నాడు. "ఈ పెద్దాయన చూస్తే ఉద్విగ్న మనస్కుడిలాగా ఉన్నాడు. మన రాక కోసం ఆయన ఎక్కువ ఖర్చు పెట్టకుండా చూసే బాధ్యత నీది. అలాగే వారి పిల్లలకు కూడా 200 యెన్ లు ఇవ్వండి."

ఆ ముసలాయన సాయంత్రం ఖచ్చితంగా మూడు ముప్పావు అయ్యేసరికి రోల్స్ రాయిస్ కారులో టాగూర్ ఉండే అతిథి గృహం ముందు వాలిపోయాడు. అంతకు మునుపు టాగూర్ నాలుగు గంటలకు వస్తాడని చెప్పి ఉన్నాడు. ఆయన రవీంద్రుని ఆ కార్లో ఎక్కించుకుని ఓ కొండ లాంటి ప్రదేశం పై ఉన్న ఇంద్రభవనం లాంటి పెద్ద భవంతిలోకి తీసుకెళ్ళాడు. వెళ్ళగానే వాచ్‌మాన్ గౌరవంగా తలుపు తీసి నిలబడి సెల్యూట్ చేశాడు. లోపలికి వెళ్ళగానే గౌరవంగా కనిపిస్తున్న చాలామంది పెద్ద మనుషులు ఆయన్ను ఆత్మీయంగా ఆహ్వానించారు. బంగారు సింహాసనం మీద కూర్చోబెట్టారు. బంగారు పాత్రల్లో సుమారు రెండు వందల రకాల వంటలు రుచి చూపించారు. ఆయన కుటుంబమంతా టాగూర్ కు పూజ చేసినట్లు చేసి ఆయన పాదాల దగ్గర ఆసీనులయ్యారు.

రవీంద్రుల వారికి ఇదంతా ఆశ్చర్యంగా ఉంది. ఆ వృద్ధుడితో "మీరు నన్ను ఎక్కడికి తీసుకు వచ్చారు? దయచేసి మీ ఇంటికి తీసుకు వెళ్ళండి. ఈ భవనానికి ఎందుకు తీసుకువచ్చారు?" అన్నాడు.

అప్పుడాయన "ఓ ఋషి వర్యా! ఇదే నా ఇల్లు. ఈ కార్లు, ఈ బంగళా అన్నీ నావే. నీ ముందు మోకరిల్లిన వారు అంతా నా భార్యా, పిల్లలు, కోడళ్ళు, అల్లుళ్ళు, మనుమలు, మనుమరాండ్రు. నాకు రెండు కార్మాగారాలున్నాయి."

"ఓ అయితే మీరు ఇంత ధనవంతులై ఉండి కూడా నా దగ్గరకు వచ్చేటపుడు అతి సాధారణంగా వచ్చేవారు. ఎందుకో తెలుసుకోవచ్చా?" అనడిగాడు రవీంద్రుడు.

"స్వామీ! భౌతిక సంపదలు నిజమైన వ్యక్తిత్వానికి కొలమానాలు కావు. నాకింత ధనముందని గర్వంగా చెప్పుకోవడం కేవలం మూర?త్వం. ఆ ధనం ఎంత పోసినా ఆత్మానందాన్ని కొనలేము. మనకున్న సంపద ఎప్పుడు ఎలా కరిగిపోతుందే ఎవరికీ తెలియదు. అలాగే ఎల్లప్పుడూ తన సంపాదనలు కాపాడుకోవడానికి ఆలోచిస్తుండేవాడు తన గురించి తాను ఆలోచించడానికి సమయం ఉండదు. ఈ ప్రపంచం దాటితే ఆ సంపదలకు విలువ ఉండదు."

"అమూల్యమైన ఆత్మాజ్ఞానంతో పోలిస్తే ఈ సంపదలంతా చాలా చిన్నవి. ఈ సంపదలు నాకు కష్టాలు కొనితెచ్చిపెడుతుంటే మీరిచ్చిన జ్ఞానం నాకు అత్యంత సంతోషాన్నిస్తున్నది. నా జీవితమంతా మీకు కృతజ్ఞుడిగా ఉంటాను. ఇప్పటి దాకా సిరిసంపదలే ధ్యేయంగా బతికాను. అవేవీ నాకు సంతోషాన్నివ్వలేదు. మీరు చెప్పిన ప్రతి మాటా నా అజ్ఞాన పొరలను తొలగించాయి.నేను మామూలు దుస్తులు వేసుకుని మీ దగ్గరకు రావడానికి కారణం, జ్ఞాన సముపార్జనలో మీ దగ్గర నేను ఓ యాచకుణ్ణి మాత్రమే అని సూచించడానికే. మీ సమక్షంలో నేను ఎంతో సంతోషంగా ఉన్నాను."

ఈ మాటలు వినగానే రవీంద్రుల వారి హృదయం ఆనందంతో ఉప్పొంగిపోయింది. కాబట్టి ఎక్కడైతే నిజమైన విద్యకు విలువ ఉంటుందో అక్కడే జీవితానికి గౌరవం ఉంటుంది, సత్పురుషుల బోధనలు ఎక్కడ గౌరవించబడతాయో అక్కడ సిరిసంపదలకు విలువ లేదు.

రవీంద్రుల వారు సంతోషంగా "ఓ మిత్రమా! నీకు సిరిసంపదల కన్నా ఆత్మసాక్షాత్కారం మీదనే మక్కువ ఎక్కువ. నీవు నిజంగా ధనవంతుడవే. నీ లాంటి శిష్యుని కలుసుకున్నందుకు నాకు ఈ రోజు చాలా సంతృప్తిగా ఉంది. నా బోధనలకు సార్థకత చేకూరింది."

"నేను ఎక్కడికి వెళ్ళినా జనాలు భౌతిక మైన సుఖ సంపదల కోసం అడుగుతూ అమూల్యమైన సమయాన్ని వృధా చేసేవారు. కానీ మీరు తెలివైన వారు. మీరు అడగకపోయినా భగవంతుడు మీకు అన్నీ ఇస్తున్నాడు. మీ జ్ఞాన తృష్ణను తీర్చడానికే నన్ను ఆ భగవంతుడు ఇక్కడికి పంపినట్లున్నాడు." అని ఆయన దగ్గర సెలవు తీసుకున్నారు. ఈ లోకంలో ఇంతకన్నా ధనవంతుడు ఉంటారంటారా.

### 60 నుంచి 70 శాతం కోకోతో తయారైన

# చాక్లెట్లు, బచ్చలి కూర తిన్నారంటే!

ఇటీవల కాలంలో వయసుతో సంబంధం లేకుండా గుండె జబ్బుల బారిన పడటం, కొందరు ఆకస్మాత్తుగా మృత్యువాత పడటాన్నీ చూస్తున్నాం, వింటున్నాం. గుండె ఆరోగ్యాన్ని పదికాలాలు పదిలంగా ఉంచుకోవాలంటే నిత్యం వ్యాయామం చేయడంతోపాటు సరైన పోషకాలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలి. కొన్నిరకాల ఆహారాలు గుండె జబ్బులు వచ్చే అవకాశాలను పెంచుతాయి. కానీ కొన్ని మాత్రం గుండె ఆరోగ్యాన్ని పరిరక్షిస్తాయి. ఈ క్రమంలోనే గుండె ఆరోగ్యం కోసం తీసుకోవాల్సిన ఆహారం ఏమిటో, దానిని ఎందుకు, ఎలా తీసుకోవాలో తెలుసుకుందాం.



**ఫైబర్ ఎక్కువగా ఉండాలి..** నిత్యం మనం తీసుకునే ఆహారంలో ఫైబర్ ఎక్కువగా ఉండేలా చూసుకోవాలి. దీంతో గుండె సంబంధ వ్యాధులు వచ్చే అవకాశాలు బాగా తగ్గుతాయని సైంటిస్టులు చేపట్టిన అధ్యయనాల్లో వెల్లడైంది.ఫైబర్ హైబీపీని తగ్గిస్తుంది. కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రిస్తుంది. దీంతో హార్ట్ స్ట్రోక్స్ రాకుండా ఉంటాయి.ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు గుండె ఆరోగ్యాన్ని పరిరక్షిస్తాయి.ఇవి ఉన్న ఆహారాన్ని నిత్యం తీసుకోవాలి.దీంతో శరీరంలో వాపులు తగ్గుతాయి. తద్వారా గుండె ఆరోగ్యం మెరుగు పడుతుంది.చేపల్లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు పుష్కలంగా ఉంటాయి కనుక వాటిని తరచూ తినడం వల్ల గుండె వ్యాధులు రాకుండా చూసుకోవచ్చు.

**వెజిటేరియన్లు ఎలా?** ఇక వెజిటేరియన్లు నట్స్, సీడ్స్ తినడం ద్వారా ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు లభిస్తాయి.బాదంపప్పు, వాల్‌నట్స్ వంటి వాటిని నిత్యం గుప్పెడు మోతాదులో తింటే గుండె జబ్బులు రాకుండా ఉంటాయి.వీటిల్లో ఉండే పోషకాలు గుండె ఆరోగ్యాన్ని పదిలంగా ఉంచుతాయి.నట్స్‌ను తినడం వల్ల అధిక బరువు తగ్గుతారు.

**అధిక బరువు తగ్గించుకుంటేనే..** అధికంగా బరువు ఉండడం వల్ల కూడా గుండె వ్యాధులు వచ్చేందుకు అవకాశం ఉంటుంది. కనుక బరువును ఎప్పుడూ నియంత్రణలో ఉంచుకోవాలి. అధికంగా బరువు ఉన్నవారు బరువు తగ్గే ప్రయత్నం చేయాలి. దీనివల్ల గుండె వ్యాధులు రాకుండా చూసుకోవచ్చు.

**ప్రొటీన్ ఫుడ్ :** ప్రొటీన్ అధికంగా ఉండే ఆహారాలను తీసుకోవటం మంచిది.చికెన్, ఫిష్ పప్పులు, ఫ్యాట్ తక్కువ ఉన్న పాలూ, పాల పదార్థాలూ, ఎగ్స్‌లో ప్రొటీన్ పుష్కలంగా లభిస్తుంది.అదే విధంగా కూరగాయలూ, పండ్లలో విటమిన్స్, న్యూట్రియెంట్స్ లభిస్తాయి. వీటిలో కాలరీలు తక్కువ, ఫైబర్ ఎక్కువగా ఉంటాయి. కూరగాయలూ, పండ్లూ వంటివి శాకాహరం లో ఉండే కొన్ని గుణాలు కార్డియో వాస్క్యులర్ డిసీజెస్ రాకుండా చేస్తాయి.

**కొలెస్ట్రాల్‌ను తగ్గించుకునేందుకు..** సాల్మన్ ఫిష్, ట్యూనా, హెర్రింగ్ లాంటి చేపలు గుండెకు ఆరోగ్యకరం. వీటిలో గుండె కొట్టుకోవడంలో తేడానీ, రక్తనాళాల్లో కొవ్వు పేరుకుపోవడాన్నీ, ట్రై గ్లిజరైడ్స్‌నూ తగ్గించే ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ వీటిలో ఎక్కువుంటాయి. వారానికి కనీసం రెండు సార్లయినా ఈ చేపలు తింటే బెటరని అమెరికన్ హార్ట్ అసోసియేషన్ సిఫార్సు చేసింది. ఓట్ మీల్ తింటే మంచిది. పీచు పదార్థం ఉండే ఈ ఓట్ మీల్ ఒంట్లో కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. జీర్ణకోశ మార్గంలో ఇది ఒక స్పాంజ్‌లా పనిచేసి, కొలెస్ట్రాల్‌ను నానిపోయేలా చేసి, రక్తంలో ఇంకిపోకుండా ఒంట్లో నుంచి తొలగిస్తుంది. హోల్ వీట్ బ్రెడ్ లాంటి తృణధాన్యాలతో చేసినవి తిన్నా మంచిదే.స్ట్రాబెర్రీలు, బ్లూ బెర్రీల లాంటివి తింటే, ఆ పండ్లలో ఉండే ఫైటోన్యూట్రియెంట్స్, పీచుపదార్థాలు రక్తనాళాల్ని వెడల్పు చేసి, గుండె పోటు వచ్చే అవకాశాలు తగ్గిస్తాయని ఒక పరిశోధనలో వెల్లడైంది.

**చాక్లెట్లు కూడా..** డార్క్ చాక్లెట్లు, అంటే కనీసం 60 నుంచి 70 శాతం కోకోతో తయారైన చాక్లెట్లు తింటే, అధిక రక్తపోటు, రక్తం ఊరిగే గట్టకట్టుకుపోవడం లాంటివి తగ్గుతాయి.అయితే, మామూలు మిల్క్ చాక్లెట్లు, క్యాండీ బార్‌ల వల్ల ఉపయోగం లేదు. అయితే వీటిని కూడా చాలా పరిమితంగా తీసుకోవాలి.

**వీటిని తీసుకుంటే..** విటమిన్ 'సి' ఎక్కువగా ఉండే బత్తాయిలు, కమలా పండ్ల లాంటి నిమ్మజాతి పండ్లు తినాలి. అయితే, ఈ పండ్ల రసాల్లో మళ్ళీ అతిగా పంచదార కలుపుకోకూడదు.సోయా పాలు, సోయా జున్ను (తోఫూ) తింటే ఒంటికి కావాల్సిన ప్రొటీన్లు వస్తాయి.అనారోగ్యకరమైన కొవ్వు, కొలెస్ట్రాల్ ఒంట్లో చేరవు. సోయా ప్రొటీన్లు ఒంట్లో చెడ్డ కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి.

**ఈ కూరగాయలు, ఆకుకూరలు, పండ్లతో..** బంగాళదుంపలు అనగానే అతిగా పిండిపదార్థమని చాలామంది పక్కనపెడుతుంటారు. కానీ, అతిగా వేయించనంత వరకు బంగాళదుంపలు గుండెకు ప్రమాదకరం కావు. పొటాషియం ఎక్కువగా ఉండే వీటిలో ఫైబర్ ఉంటుంది.టొమాటోలలో కూడా గుండెకు ఆరోగ్యమిచ్చే పొటాషియం ఉంటుంది. ఇందులోని విటమిన్లు రక్తాన్ని శుద్ధి చేస్తాయి. గుప్పెడన్ని నట్స్ అంటే బాదంపప్పు, అక్రోటు కాయలు (వాల్‌నట్స్), వేరుసెనగ లాంటివి తగు మోతాదులో తినాలి. వాటిలో చెడ్డ కొలెస్ట్రాల్‌ను తగ్గించే విటమిన్ 'ఇ' ఉంటుంది.బచ్చలి కూర లాంటి ఆకుకూరలు గుండెకు అదనపు బలం ఇస్తాయి.దానిమ్మలో యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువ. రోజూ నిర్ణీత మోతాదులో కనీసం మూడు నెలల పైగా దానిమ్మ రసం తాగితే, గుండెకు రక్తప్రసారం బాగా మెరుగవుతుంది.దానిమ్మ పండు గుండె రక్తనాళాల్లో పేరుకుపోయే అడ్డంకులు (ప్లాక్స్)నూ శుభ్రం చేస్తాయి. యాపిల్ పండ్లు కూడా.అవిశె గింజలలో (ఫ్లాక్ సీడ్స్) పీచు, ఒమెగా ఫ్యాటీ యాసిడ్స్ ఉంటాయి. వాటిని రోజుకు 20 గ్రాములు తింటే మేలు.

## రాష్ట్రావతరణ దశాబ్ది ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యేలు మదన్ రెడ్డి పద్మ దేవేందర్ రెడ్డి



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) రాష్ట్రావతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా శుక్రవారం మెదక్, నర్సాపూర్ నియోజక వర్గ స్థాయిలో జరిగిన సంక్షేమ సంబురాల సభలలో ఆయా శాసనసభ్యులు పద్మా దేవేందర్ రెడ్డి, మదన్ రెడ్డి లో బి.సి. కులవృతులకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం, రెండవ విడత గొర్రెల పంపిణి కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. కాగా 18 నుండి 55 సంవత్సరాల లోపు వయస్సు కలిగి, గ్రామీణ ప్రాంతాలలో ఒక లక్ష 50 వేలు, పట్టణ ప్రాంతాలలో 2 లక్షల లోపు వార్షికాదాయం కలిగిన వారు బి.సి. కుల వృత్తులకు ఇచ్చే ఆర్థిక సహాయం పొందుటకు అర్హులు. జిల్లాలోని అర్హులైన ప్రతి బి.సి. వృతి పనివారలు ఈ ఆర్థిక సహాయం పొందుటకు అర్హులు. అయితే ఈ ఆర్థిక సహాయం కుటుంబం లోని ఒకరికి మాత్రమే వర్తిస్తుంది. గత ఐదు సంవత్సరాల లోపు ఏ ప్రభుత్వ శాఖ ద్వారా అయినా ఆర్థిక లబ్ది పొందినా, 2017-18 లో 50 వేల లబ్ధిపొందిన ఇట్టి ఆర్థిక సహాయానికి అనర్హులు. ఇందుకోసం ఈ నెల 20 వరకు జిల్లా యంత్రాంగం దరఖాస్తులు ఆహ్వానించింది. శుక్రవారం లాంఛనంగా ప్రారంభించిన ఈ కార్యక్రమంలో మెదక్ నియోజక వరం నుండి 20 మందికి, నర్సాపూర్ నియోజక వర్గం నుండి 14 మంది లబ్దిదారులకు ఎమ్మెల్యేలు చెక్కులు అందజేశారు. అదేవిధంగా గొల్ల కురుమల ఆర్థిక బలోపేతానికి జిల్లాలో మొదటి విడతగా గొర్రెల అభివృద్ధి పథకం క్రింద 12,997 మంది లబ్దిదారులకు ఒక లక్ష 25 వేల విలువల యూనిట్ లో 20 గొర్రెలు, ఒక పొట్టేలు ను 25 శాతం సబ్సిడీ పై అందించగా నేడు రెండవ విడత గొర్రెల పంపిణి కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించి మెదక్ నియోజక వర్గంలో 24 మందికి, నర్సాపూర్ నియోజకవరంలో 44 మందికి మంజూరు ఉత్తర్వులు అందజేశారు. ఈ రెండవ విడతలో యూనిట్ ధర ఒక లక్ష 75 వేలు కాగా 25 శాతం అనగా 43,750 లబ్ధిదారుడు తన వాటాగా చెల్లించవలసి ఉంటుంది. అంతేగాక సంక్షేమ సంబురాల సందర్భంగా పొజిషన్ చూపి పట్టాలు ఇవ్వని, పట్టాలు ఇచ్చి పొజిషన్ చూపని వాటికి లే అవుట్, ప్లా టింగ్ చేసి 201 లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను కూడా ఈ సభలో ఎమ్మెల్యేలు పంపిణి చేశారు. ఇందులో మెదక్ నియోజక వర్గం లోని మెదక్ మండలం పెరూర్ లో 50, హవేళిఘనాపూర్ లో 16, నిజాంపేట మండలం రాంపూర్ లో 16 మంది లబ్దిదారులున్నారు. ఇక నర్సాపూర్ నియోజక వర్గం ఎల్దుర్తి మండలంలోని నెల్లూరు, అస్తల్ పూర్ , ఏదులపల్లి లో 85 మంది లబ్దిదారులకు ఇళ్ల పట్టాలు అందజేశారు.

## నాంపల్లిలో చేప ప్రసాదం పంపిణీ

**హైదరాబాద్ :** నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో చేప ప్రసాదం పంపిణీని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రారంభించారు. ఉదయం 8 గంటలకు గ్రౌండ్‌కు చేరుకున్న మంత్రి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ ప్రసాదం కోసం రెండు లక్షల మంది వచ్చే అవకాశం ఉందని ప్రభుత్వం అంచనా వేస్తోంది. దానికి సరిపడా ఏర్పాట్లు చేసింది. మూడేళ్ల విరామం తర్వాత ఈ ప్రసాదం పంపిణీ చేస్తున్నారు. అందుకే భారీగా గురువారమే ప్రజలకు తరలి వచ్చారు. దీంతో ఎగ్జిబిషన్ గ్రౌండ్ కిక్కిరిసిపోయింది. తెలుగు రాష్ట్రాలతోపాటు వేర్వేరు రాష్ట్రాల నుంచి కూడా జనం తరలి వచ్చారు. ఇంకా వస్తున్నారు. భారీగా తరలి వస్తున్న వేళ అధికార యంత్రాంగం భారీ ఏర్పాట్లు చేసింది. వచ్చిన ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేశారు. ప్రజలకు సమస్యలు రాకుండా ఉండేందుకు స్వచ్ఛంద సంస్థల సాయం కూడా పోలీసులు తీసుకుంటున్నారు. చేప ప్రసాదం కోసం భారీ సంఖ్యలో జనం రావడంతో గురువారం నుంచే ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ఈ అర్ధరాత్రి వరకు ఈ ఆంక్షలు అమల్లో ఉంటాయి. ఎంజే మార్కెట్ నుంచి ఎగ్జిబిషన్ గ్రౌండ్ వైపు వెళ్లే వెహికల్స్?ను అబిడ్స్ జీపీవో, నాంపల్లి స్టేషన్? మీదుగా పోనిస్తారు. బేగంబజార్ ఛత్రి, ఎంజే బ్రిడ్జి నుంచి నాంపల్లి వైపు వచ్చే వెహికల్స్?ను దారుసలాం, ఏక్ మినార్ వైపు వెళ్లాల్సి ఉంటుంది. అసెంబ్లీ జంక్షన్ నుంచి నాంపల్లి స్టేషన్, అఫ్జల్‌గంజ్ వైపు వచ్చే వెహికల్స్ ను బషీర్?బాగ్ ?ఏఆర్ పెట్రోల్ ?పంప్, బీజేఆర్ విగ్రహం మీదుగా డైవర్ట్ చేస్తున్నారు. చేప ప్రసాదం తీసుకునేందుకు వచ్చే వారి కోసం ప్రత్యేకంగా పార్కింగ్ సౌకర్యం కల్పించారు పోలీసులు. నాంపల్లిలోని గృహకల్ప, గగన్ విహార్, చంద్రవిహార్, ఎంఏఎం గర్ల్స్ జూనియర్ కాలేజీ, ఇంటర్ బోర్డు వద్ద వాహనాలు పార్క్ చేసుకోవచ్చు. భారీ వాహనాలను మాత్రం గోషామహాల్ పోలీస్ స్టేడియంలో పార్క్ చేయాలి. బైక్?లను భీమ్ నగర్, గృహకల్ప, బీజేపీ ఆఫీస్ వద్ద మాత్రమే పార్క్ చేయాలి. పాస్‌లు ఉన్న వీఐపీలు తమ వాహనాలను సీడబ్ల్యూసీ గోడౌన్స్ పార్కింగ్ ఏరియాలో ఉంచాలి. మూడేళ్ల తర్వాత భారీ ఎత్తున చేప ప్రసాదం పంపిణీ చేస్తున్న సందర్భంగా స్వచ్ఛంద సంస్థలు చేయూత అందిస్తున్నాయి. ప్రసాదం తీసుకోవడానికి వచ్చిన ప్రజలకు టిఫెన్స్, భోజనలు, మంచినీళ్లు, మజ్జిగను అందిస్తున్నాయి. తెలంగాణ ఆరోగ్య శాఖ హెల్త్ క్యాంపులను కూడా ఏర్పాటు చేసింది. అంబులెన్స్‌లు కూడా అందుబాటులో ఉంచింది. ఎలాంటి సమస్య ఉన్నా కంట్రోల్‌రూమ్‌ను సంప్రదించాలని సూచిస్తున్నారు పోలీసులు

## విద్యార్థులకు రాగిజావ

**హైదరాబాద్ :** తెలంగాణలో విద్యార్థులకు ప్రభుత్వం శుభవార్త తెలిపింది. చిన్నారులకు పౌష్టికాహారం ఇవ్వాలనే లక్ష్యంతో రాగిజావ అందించాలని నిర్ణయించారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 20న నిర్వహించే విద్యా దినోత్సవం నుంచి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు టిఫిన్‌గా రాగిజావ అందించనున్నారు. ఈ విషయాన్ని విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అధికారికంగా ప్రకటించారు. హైదరాబాద్‌లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో విద్యాశాఖ పనితీరు, విద్యా దినోత్సవంపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో మంత్రి ఈ విషయాలను వెల్లడించారు. ఈ సందర్భంగా సబితా మాట్లాడుతూ.. 'ప్రతిరోజూ ప్రేయర్ సమయానికి ముందే ప్రతి విద్యార్థికి 250 మిల్లీలీటర్ల రాగిజావ అందిస్తామని తెలిపారు. దీనివల్ల 28,606 ప్రభుత్వ పాఠశాలల్లోని 25,26,907 మంది విద్యార్థులకు ప్రయోజనం కలుగుతుందన్నారు. ఇదిలా ఉంటే ప్రభుత్వ పాఠశాల్లో ఒకటి నుంచి ఐదో తరగతి వరకు చదువుతున్న 16,27,457 మంది విద్యార్థులకు మూడేసి చొప్పున వర్క్‌బుక్స్, ఆరు నుంచి పదో తరగతి చదువుతున్న 12,39,415 మంది విద్యార్థులకు సబ్జెక్టుకు ఒకో నోటు పుస్తకం చొప్పున అందిస్తామని మంత్రి తెలిపారు. 1,600 పాఠశాలల్లో నిర్మించిన 4,800 డిజిటల్ తరగతులను ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. 30 లక్షల మంది విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు అందిచనున్నట్టు పేర్కొన్నారు. 26 లక్షల మంది విద్యార్థులకు రెండేసి జతల యూనిఫామ్‌లను అందిస్తామని సబితా ఇంద్రారెడ్డి తెలిపారు.

## సీఎం టూరు వాయిదా

**విజయవాడ :** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గుడివాడ పర్యటనకు వెళ్లాల్సి ఉండగా, వివిధ కారణాల వల్ల పర్యటన వాయిదా పడింది. గుడివాడలో నిర్మించిన టిడ్కో ఇళ్లను సీఎం ప్రారంభించాల్సి ఉంది. ఈ కార్యక్రమాన్ని వాయిదా వేస్తున్నట్టు సీఎం క్యాంపు ఆఫీసు అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. అయితే, గుడివాడ పర్యటన వాయిదా వేయడానికి గల కారణాలను వెల్లడించలేదు. గుడివాడ మండలం మల్లాయపాలెం టిడ్కో గృహ సముదాయాన్ని జగన్ ప్రారంభించాల్సి ఉంది. అనంతరం జరిగే బహిరంగ సభలో సీఎం వైఎస్ జగన్ పాల్గొంటారని సీఎంవో గతంలో ప్రకటించింది.

ముందస్తుగా విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం.. ఉదయం 9 గంటలకు తాడేపల్లి నివాసం నుంచి బయలుదేరి సీఎం వైఎస్ జగన్ గుడివాడ నియోజకవర్గం పరిధిలోకి వచ్చే మల్లాయపాలెం చేరుకోవాలి. అక్కడ టిడ్కో గృహ సముదాయాన్ని ప్రారంభించిన అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించాలి. ఆ తర్వాత జరిగే బహిరంగ సభలో పాల్గొని ప్రసంగించిన అనంతరం మధ్యాహ్నం తాడేపల్లి చేరుకుంటారు. గుడివాడ ఎమ్మెల్యే కొడాలి నాని నియోజకవర్గం కావడంతో ఆయన దగ్గరుండి అన్ని ఏర్పాట్లు పర్యవేక్షించారు. ఇప్పటికే నాలుగుసార్లు గుడివాడ నుంచి గెలిచిన కొడాలి నాని.. ఇక్కడి నుంచి వచ్చే ఏడాది జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ఐదోసారి గెలుపుపై కన్నేశారు.
ఈ క్రమంలో ఇప్పటికే ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమాన్ని ప్రజల వద్దకు బాగా తీసుకెళు _న్నారు. అభివృద్ధి పనుల్ని కూడా వేగవంతం చేసి, నియోజకవర్గంలో మరోసారి తన ముద్ర వేసి ఇక తనకు తిరుగు లేకుండా చేయాలనే యోచనలో ఉన్నారు. ముఖ్యమంత్రితో టిడ్కో ఇళ్ల ప్రారంభోత్సవం ఏర్పాటు ఈయనే చేయించినట్లు తెలుస్తోంది.

# నా పేరు ఎందుకు పిలవలేదంటూ ఆగ్రహం

## ఉపాధ్యాయునిపై మండిపడ్డ వైస్ చైర్మన్ బండి గోపాల్.

### ఎమ్మెల్యే ఆర్డీవో సమక్షం లోనే మండి పాటు

### సర్ది చెప్పడంతో సద్దుమణిగిన వివాదం

శంషాబాద్ (ప్రశ్న న్యూస్) నా పేరు ఎందుకు పిలువ లేదంటూ ప్రోటోకాల్ పాటించడం తెలియదా అని వైస్ చైర్మన్ ఉపాధ్యాయుని మీద ఆగ్రహం వ్యక్తం చేసిన సంఘటన శంషాబాద్ మండల ప్రజా పరిషత్ లో చోటుచేసుకుంది.



వివరాల్లోకెళ్తే శంషాబాద్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఎంపీపీ ఆధ్వర్యంలో జరిగిన దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆర్డిఓ చంద్రకళ అధికారులు ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. అందర్నీ వేదిక మీదకి పిలిచారు. లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ పొదుపు సంఘాల మహిళలకు చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వేదిక పై ఓ ఉపాధ్యాయుడు లబ్ధిదారులను ప్రజా ప్రతినిధులను స్టేజి పైకి పిలిపించడం ఆ తర్వాత వారికి అధికారుల తరఫున కృతజ్ఞతలు తెలుపడం బాధ్యతను అప్పగించారు. సదరు ఉపాధ్యాయుడు వేదిక మీదికి



కార్యక్రమం జరిగినంత సేపు లబ్ధిదారులను పిలిచి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి ముగిసిన పిదప కార్యాలయంలోకి సదురు ఉపాధ్యాయుడు వెళుతుండగా అక్కడి నుంచే వచ్చిన పురపాలక వైస్ చైర్ పర్సన్ బండి గోపాల్ యాదవ్ అతని దగ్గరకు వచ్చి ప్రోటోకాల్ పాటించడం తెలియదా నువ్వు ఎవరు.? ప్రోటోకాల్ లిస్టు ఎక్కడ ఉంది..? నిన్నెవరు పిలిచారని అంటుండగానే కార్యాలయం వారి ఆ లిస్టు ఇచ్చారు ఆ ప్రకారం నేను చదివాను తెలుపగా ఆ లిస్టు ఎక్కడ ఉందో తీసుకురమ్మంటూ బిగ్గరగా అరవడం మొదలుపెట్టారు. పురపాలక చెక్కుల పంపిణీ విశయం లో నిన్నెవరు పిలిచారు అంటూ నిలదీశారు. దీంతో



కార్యాలయంలో ఉన్న ఎంపీపీ పురపాలక చైర్పర్సన్ సుష్మా మహేందర్రెడ్డి అక్కడికి చేరుకొని ఉపాధ్యాయుని కి మేమే లిస్టు ఇచ్చామని అతనిని ఎందుకు అడుగుతున్నావని ఎంపీపీ వాగ్వాదానికి దిగారు. దీనికి మరింత కోపం దృక్తుడైన వైస్ చైర్ పర్సన్ బండి గోపాల్ యాదవ్ బిగ్గరగా మాట్లాడడంతో పక్కనే ఉన్న వారు సముదాయించి లోనికి తీసుకుపోయారు. అనంతరం గొడవ సద్దుమణిగింది. గతం లో కూడా ఓ కౌన్సిలర్ నా పేరు లేదంటూ రైల్వే కమాన్ వద్ద జరిగిన బ్రిడ్జి ప్రారంభోత్సవ కార్యక్రమం లో నానా హంగామా సృష్టించిన విశయం విదితమే. అక్కడ సముదాయించి మరల పేరు రాయడం తో సదరు. కౌన్సిలర్ ఆ తర్వాత కార్యక్రమం లో పాల్గొన్నారు. అభివృద్ధి కార్యక్రమాల పై ఏ రోజు దృష్టి సారించరని కానీ ప్రోటోకాల్ లో తమ పేరు లేక పోతే లేక వేదిక పై పిలవకపోతే తట్టుకోలేక పోతున్నారు.

## హొటల్ ట్రిడెంట్ లో హైదరాబాదులో

# గ్రోవేర్ టెక్నాలజీ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ప్రారంభోత్సవం

### బ్రోచర్ ఆవిష్కరించిన ఫౌండర్ డైరెక్టర్ పిజె

### శ్రీకాంత్ సంస్థ సీఈవో వేముల సురేష్

శంషాబాద్ (ప్రశ్న న్యూస్) సుస్థిర వ్యవసాయ పద్ధతులు మరియు ఆహార భద్రత బలమైన నిబద్ధతతో గ్రోవేరో టెక్నాలజీ ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థ కొత్త వ్యవసాయ సాంకేతిక సంస్థను తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఛానల్ భాగస్వాముల సమక్షంలో హైటెక్ సిటీ హొటల్ ట్రేడ్ హైదరాబాద్లో శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఫౌండర్ డైరెక్టర్ పి.జె శ్రీకాంత్ సంస్థ సీఈఓ వేముల సురేష్ నేషనల్ సేల్స్ హెడ్ భాస్కర్ పున్న బిజినెస్ హెడ్ వైఎస్ వి ఉమా కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఫౌండర్ డైరెక్టర్ పి.జె శ్రీకాంత్ మాట్లాడుతూ గురువేరో టెక్నాలజీస్ రైతులు పంటలను పండించే విధానాన్ని విప్లవత్మకంగా మార్చడం మరియు ఉత్పాదకతను పెంచడం లక్ష్యంగా పెట్టుకుంది గురువారం టెక్నాలజీస్ వ్యవసాయ డేటా అనాలటిక్స్ మరియు టెక్నాలజీలో నిపుణుల బృందంతో వినూత్న పరిష్కారాల ద్వారా రైతులను బలోపేతం చేయడంపై దృష్టి పెడుతుంది. లాంచ్ ఈవెంట్ లో సీఈఓ వేముల సురేష్ మాట్లాడుతూ గ్రోరు టెక్నాలజీస్ దాని విరుత్న పరిష్కారాలతో టైం డేటా మరియు అంతర్గస్థితులతో రైతులను శక్తివంతం చేయడానికి రూపొందించబడింది తద్వారా వారు అధిక దిగుబడిని సాధించడానికి ఖర్చును తగ్గించడానికి మరియు ప్రపంచానికి దోహదపడుతుంది ఆహార భద్రత మేము ఈ మేము ఈ ప్రయాణాన్ని ప్రారంభించడానికి ఖర్చులను తగ్గించడానికి మరియు ప్రపంచానికి దోహదపడతారు ఆహార భద్రత మేము ఈ ప్రయాణాన్ని భూభాగంలో సానుకూల మార్పు తీసుకురావడానికి సంతోషిస్తున్నాము అని అన్నారు. నేషనల్ సేల్స్ హెడ్ పి భాస్కర్ మాట్లాడుతూ గురువుగారు వద్ద మేము సాంకేతికత వ్యవసాయ పోటీ తత్వం మరియు కస్టమర్ సేవల యొక్క ప్రధాన విలువలతో కంపెనీని నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నాము అని అన్నారు, అది జరగాలంటే పదివేల ఛానల్ భాగస్వాములు ప్యాకెట్స్ పాయింట్స్ యొక్క బలమైన నెట్వర్క్ ని ఏర్పాటు చేయడం ద్వారా వ్యవసాయ కమ్యూనిటీకి నిజ సమయంలో నమ్మదగ్గ పరిష్కారాలను అందించడానికి మాకు వీలు కల్పిస్తుంది అని



కంపెనీ చీఫ్ ఆఫీసర్ సురేష్ వేముల తెలిపారు. బిజినెస్ హెడ్ వై ఎస్ వి ఉమా కుమార్ మాట్లాడుతూ గ్రోవేరో కు పంట వైవిద్దీకరణ వ్యూహం మరియు విత్తనానికి అరెస్ట్ సొల్యూషన్ ఉన్నాయి ఇవి 400 ప్లస్ పంట రక్షణ రసాయనాల రిజిస్ట్రేషన్ ను పొందుతాయి వీటిలో పురుగు సంహారిణి హెర్బిసైడ్ పిజిఆర్ మరియు బయో స్టిములేట్లు ఉన్నాయన్నారు.

# సిలికా, ఇసుక మాఫీయాను అరికట్టాలి

### - సీపీఐ జిల్లా కార్యదర్శి మురళి

నెల్లూరు బ్యూరో ( ప్రశ్న న్యూస్) గూడూరు నియోజకవర్గంలో సిలికా, ఇసుక మాఫీయాను అరికట్టాలని సీపీఐ జిల్లా కార్యదర్శి మురళి డిమాండ్ చేశారు. శుక్రవారం గూడూరు పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన నియోజకవర్గ సమితి సమావేశానికి జిల్లా కార్యదర్శి హాజరయ్యారు. ఈ సందర్భంగా సీపీఐ నియోజకవర్గ స్థాయి ముఖ్యులతో చర్చించారు. నిత్యం ప్రజలతో మమేకమై స్థానిక సమస్యల పట్ల పోరాడాలని పిలుపునిచ్చారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గూడూరు నియోజకవర్గ పరిధిలో విచ్చలవిడిగా సిలికా తవ్వకాలు, అనుమతులు లేకున్నా అక్రమ సిలికా, ఇసుక రవాణా నిత్యకృత్యాలుగా మారాయన్నారు. అధికారులు మాత్రం చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారని తమ దృష్టికి వచ్చిందన్నారు. జగనన్న ఇళ్ల లబ్ధిదారులు ఇసుక లభించక అల్లాడుతుంటే మాఫియాగా మారి ఇసుక, సిలికా మాఫియాగా మారి పక్క రాష్ట్రాలకు తరలించడం అన్యాయమన్నారు. వెంటనే సిలికా, ఇసుక మాఫియాపై ఉక్కుపాదం మోపాలని డిమాండ్ చేశారు. జగనన్న ఇళ్లకు ఐదు లక్షల రూపాయలు కేటాయించాలన్నారు. భూ హక్కుదారులకు ఇబ్బంది లేకుండా సర్వే నిర్వహించాలని కోరారు. గూడూరు పట్టణంలో నిబంధనలకు వ్యతిరేకంగా చేపడుతున్న అండర్ గ్రౌండ్ గ్యాస్ పైప్ లైన్ పనులతో తవ్విన గుంట స్థానంలో నూతన రోడ్లు నిర్మించాలని డిమాండ్ చేశారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో వైసీపీ అరాచకాలకు హద్దే లేకుండా పోయిందన్నారు. పాలకులు దళితులు, మైనారిటీలను లక్ష్యంగా దాడులు చేయిస్తున్నారని విమర్శించారు. పెట్రో, డీజిల్, గ్యాస్, నిత్యావసర వస్తువుల ధరల పెంపు, పన్నుల పెంపుతో పేద, మధ్య తరగతి ప్రజలు అల్లాడిపోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సీహెచ్. ప్రభాకర్ మాట్లాడుతూ డివిజన్ పరిధిలో ఉన్న ప్రభుత్వ భూములను పేదలకు పంచాలని డిమాండ్ చేశారు. ఈ నెల 25వ తేదీన సూళ్లూరుపేటలో నిర్వహించనున్న గూడూరు, సత్యవేడు, సూళ్లూరుపేటల శాఖా కార్యదర్శుల సమావేశానికి



నియోజకవర్గ పరిధిలోని సభ్యులందరూ హాజరు కావాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఐ గూడూరు నియోజకవర్గ కార్యదర్శి జీ. శశి కుమార్, చిల్లకూరు మండల కార్యదర్శి జీ. రమేష్, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి ఎంబేటి చంద్రయ్య, ఇన్సాఫ్ రాష్ట్ర ఉపకార్యదర్శి షేక్. జమాలుల్లా, నియోజకవర్గ సమితి సభ్యులు సీతా భాస్కర్, రఘురామయ్య, మస్తానయ్య, యాకోబు, శ్రీనివాసమూర్తి, హేమంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పత్రాలు సరిగలేని,నిబంధనలు పాటించని వాహన చోదకులు టూ టౌన్ సిఐ వెంకటేశ్వరరావు కౌన్సెలింగ్

గూడూరు( ప్రశ్న న్యూస్) వాహన చోదకులకు రోడ్డు ప్రమాదాల పట్ల అవగాహన కలిగి ఉండాలని, ఆపద సమయంలో హెల్మెట్ రక్షణగా నిలుస్తుందని, ప్రతి ఒక్కరూ విధిగా వాహనం నడిపే ప్రతి ఒక్కరూ హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని గూడూరు టూ టౌన్ సిఐ వెంకటేశ్వరరావు తెలిపారు. రెండవ పట్టణం లోని కోర్టు సెంటర్ కూడలి వద్ద ఎస్పీ ఆదేశాలు మేరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. పలువాహనాలను పరిశీలించి, ట్రిబుల్ రైడ్,మైనర్ల వాహనాలు నడుపుతుండగా సుమారు 20 వాహనాలను రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ కు తరలించి, వాహనదారులుకు కౌన్సెలింగ్ ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ,లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలని లేకుంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. హెల్మెట్ రక్షణ కవచం లాంటిదని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా పాటించాలని చెప్పారు. అలాగే ట్రిబుల్ రైడ్ అత్యంత ప్రమాదకరమని, నిబంధనలకు విరుద్ధమని, అట్టి వాహన చోదుకులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మైనర్లు వాహనాలు నడపరాదని,మైనర్లు వాహనాలు నడిపితే వారి తల్లితండ్రులే బాధ్యత వహించాల్సి వస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. సురక్షితంగా గమ్యాలను చేరుకోవాలన్నారు.



## కొత్తగా మరో 50 మెడికల్ కాలేజీలు

**విజయవాడ :** దేశ వ్యాప్తంగా కొత్తగా మరో 50 మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసింది. వీటిలో ఏపీకి 5, తెలంగాణకు 12 మెడికల్ కాలేజీలు దక్కను న్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో ఏలూరు, మచిలీపట్నం, నంద్యాల, రాజమండ్రి, విజయనగరం జిల్లాల్లో మెడికల్ కాలేజీలు ప్రభుత్వ ఆధ్వర్యంలోనే ఏర్పాటు కానున్నాయి. 2023-24 అకడమిక్ నుంచి ఒక్కో కాలేజీలో 150 సీట్లతో ఈ కాలేజీలు మొదలు పెడతామని కేంద్ర వైద్య ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది. తెలంగాణలోని మేడ్చల్, వరంగల్, భూపాలపల్లి, కామారెడ్డి, కరీంనగర్, ఖమ్మం, అసిఫాబాద్, నిర్మల్, సిరిసిల్ల, వికారాబాద్, జనగాం, హైదరాబాద్‌లలో కొత్త కళాశాలల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. మేడ్చల్-మల్కాజిగిరిలో అరుంధతి ట్రస్ట్, మేడ్చల్‌లో సీఎంఆర్ ట్రస్ట్, వరంగల్‌లో కొలంబో ట్రస్ట్‌ల ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీలు ఏర్పాటు కానున్నాయి. మిగిలిన అన్ని కాలేజీలను ప్రభుత్వమే ఏర్పాటు చేసేందుకు ఆమోదం లభించింది.

## మలుపులు తిరుగుతున్న రెజ్లర్ల ఆందోళన

**న్యూఢిల్లీ :** రెజ్లర్ల ఆందోళన మరో మలుపు తిరిగింది. ఈ నిరసనల్లో పాల్గొంటున్న ఓ మహిళా రెజ్లర్ బ్రిజ్ భూషణ్ ఇంటికి వెళ్లినట్టు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఆమెకి పోలీసులు ప్రొటెక్షన్ కూడా ఇచ్చినట్టు తెలుస్తోంది. ఉద్యమం తీవ్ర స్థాయికి చేరుకుంటున్న సమయంలో ఆమె బ్రిజ్ భూషణ్ ఇంటికి ఎందుకు వెళ్లిందన్నదే అంతు తేలకుండా ఉంది. కాంప్రమైజ్ అవ్వడానికే వెళ్లి ఉండొచన్న పుకార్లు కూడా వినిపిస్తున్నాయి. అయితే...ఇటీవలే ఓ మైనర్ రెజ్లర్ తన స్టేట్‌మెంట్‌లో మార్పులు చేసి మళ్లీ పోలీసులకు వాంగ్మూలం ఇచ్చింది. ఇది కూడా సంచలనమైంది. ఈ విషయంపై మాట్లాడేందుకు ఆమె బ్రిజ్ భూషణ్ ఇంటికి వెళ్లారా..? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికే రెజ్లర్లకు పలు సంఘాలు మద్దతు తెలిపాయి. బ్రిజ్ భూషణ్ కచ్చితంగా రాజీనామా చేయాల్సిందేనని పట్టుపడుతున్నాయి. కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్‌తోనూ రెజ్లర్లు భేటీ అయ్యారు. ఆ తరవాత తమ విధుల్లో చేరారు. అటు ఉద్యోగం చేస్తూనే ఉద్యమిస్తామని తేల్చి చెప్పారు

# రెడ్ వైన్ తాగడం వల్ల ఈ ప్రయోజనాలు ఉన్నాయని సైన్స్ కూడా ఒప్పుకుంది

రెడ్ వైన్ తాగడం వల్ల ఎన్నో అనారోగ్యాలను దూరం పెట్టవచ్చని శాస్త్రీయంగా నిరూపణ అయింది. రెడ్ వైన్ తాగడం వల్ల ఈ ప్రయోజనాలు ఉన్నాయని సైన్స్ కూడా ఒప్పుకుంది రెడ్ వైన్లో ఆల్కహాల్ కలిపినదే కాదు, ఆల్కహాల్ కలపని రెడ్ వైన్ కూడా ఉంటుంది. ఆల్కహాల్ కలపని రెడ్ వైన్ తాగడం వల్ల ఆరోగ్యానికి ఎన్నో రకాలుగా మేలు జరుగుతుంది. ఈ విషయాన్ని సైన్స్ నిర్ధారించింది. అధ్యయనాల ప్రకారం స్త్రీలు, పురుషులు మితంగా రెడ్ వైన్ తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలను దూరం పెట్టవచ్చు. ఈ పానీయంలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి మానసిక, శారీరక ఆరోగ్యాన్ని కాపాడతాయి.



### మధుమేహుల కోసం

డయాబెటిస్ ఉన్నవారు రెడ్ వైన్ తాగవచ్చా లేదా అనే సందేహం వారిలో ఉంది. అమెరికన్ డయాబెటిస్ అసోసియేషన్ చెబుతున్న ప్రకారం ఆల్కహాల్ లేని రెడ్ వైన్ తాగడం వల్ల డయాబెటిక్ రోగులకు ఎంతో మంచిది. రెడ్ వైన్ రక్తంలో చక్కెరను నియంత్రించడానికి సహాయపడుతుంది. రెడ్ వైన్ తాగాక 24 గంటల వరకు రక్తంలో చక్కెర స్థాయిలు పెరగకుండా అదుపులో ఉంచగలుగుతుంది. అందుకే మితంగా డయాబెటిక్ రోగులు రెడ్ వైన్ తాగడం వల్ల మంచే జరుగుతుంది.

### జ్ఞాపక శక్తికి

రెడ్ వైన్లో పాలీఫెనాల్స్ ఉంటాయి. ముఖ్యంగా రెస్వరాట్రాల్ అనే పాలీఫెనాల్ అధికంగా ఉంటుంది. ఇది జ్ఞాపకశక్తిని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. సరిగా నిద్రపోకపోవడం వల్ల జ్ఞాపకశక్తి తగ్గే అవకాశం ఉంది. అలాంటి సమయంలో ఆ శక్తిని తగ్గకుండా కాపాడుతుంది రెడ్ వైన్. అభ్యాస సామర్థ్యాన్ని కూడా పెంచుతుంది.

### క్యాన్సర్‌కు చెక్

రెడ్ వైన్ తాగడం వల్ల శరీరంలో క్యాన్సర్ కణాల పెరుగుదలను నిరోధించవచ్చు. ముఖ్యంగా రొమ్ము, అన్నవాహిక క్యాన్సర్‌ను తగ్గించే సామర్థ్యం రెడ్ వైన్‌లో ఉన్నట్టు శాస్త్రీయంగా నిరూపణ అయింది.

### గుండె కోసం

రెడ్ వైన్‌లో ఉత్తమమైన పాలీఫెనాల్స్ ఉంటాయని ముందే చెప్పుకున్నాం. అవి గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడంలో సాయపడతాయి. మంచి కొలెస్ట్రాల్‌ను పెంచి కొలెస్ట్రాల్ ను బయటకు పంపేందుకు ప్రయత్నిస్తాయి. గుండెను ఆరోగ్యంగా ఉంచేందుకు రెడ్ వైన్ ఎంతో సహాయపడుతుంది.

### కళ్ళకు

రెడ్ వైన్‌లో ఉండే రెస్వరాట్రాల్ కంటి ఆరోగ్యాన్ని కూడా మెరుగుపరుస్తుంది. వయసు సంబంధంగా వచ్చే చూపు క్షీణత, మధుమేహం వల్ల కలిగే డయాబెటిక్ రెటినోపతి వంటి కంటి సంబంధిత సమస్యలను నివారించడంలో సహాయపడుతుంది.

### దంతాల ఆరోగ్యానికి

రెడ్ వైన్ తాగడం వల్ల నోటిలో హానికరమైన బ్యాక్టీరియా కూడా బయటికి పోతుంది. ఆ బాక్టీరియా నోట్లో ఉంటే దంత క్షయం, చిగుళ్ల ఇన్ఫెక్షన్ వచ్చే అవకాశం ఎక్కువ. కాబట్టి రెడ్ వైన్ తాగడం వల్ల దంతాలు కూడా శుభ్రపడతాయి. ఆల్కహాల్ కలిపిన రెడ్ వైన్ తాగడం వల్ల ఇన్ని ప్రయోజనాలు కలిగే అవకాశం తక్కువ. కాబట్ట నాన్ ఆల్కహాలిక్ రెడ్ వైన్ ఎంచుకుని తాగడం ఉత్తమం.

**గమనిక:** పలు అధ్యయనాలు, పరిశోధనలు, హెల్త్ జర్నల్స్ నుంచి సేకరించిన సమాచారాన్ని మీ అవగాహన కోసం ఇక్కడ యథావిధిగా అందించాం. ఈ సమాచారం వైద్యానికి లేదా చికిత్సకు ప్రత్యామ్నాయం కాదు. ఆరోగ్యానికి సంబంధించి.. ఎలాంటి సందేహాలున్నా మీరు తప్పకుండా డాక్టర్‌ను సంప్రదించాలి. ఈ ఆర్టికల్‌లో పేర్కొన్న అంశాలకు 'ఏబీపీ దేశం', 'ఏబీపీ నెట్‌వర్క్' ఎటువంటి బాధ్యత

# మెదడుకు హాని చేసే ఆహారాలు ఇవే

## - వీటికి దూరంగా ఉండండి



మెదడు శరీరంలోని ముఖ్యమైన అవయవాల్లో ఒకటి. నిద్ర, తిండి దగ్గర నుంచి ఎప్పుడు ఏం చేయాలనేది నిర్ణయించేది మెదడు. అన్ని వ్యవస్థలు బాగా పని చేయడంలో సహాయపడటమే కాకుండా గుండె, ఊపిరితిత్తులు, మూత్రపిండాలు వంటి ఇతర అవయవాలు తమ విధులను చక్కగా నిర్వహించడంలో సహాయపడుతుంది. అందుకే మెదడు ఆరోగ్యంగా ఉండటం చాలా ముఖ్యం. అందుకోసం పోషకాహారం తీసుకోవాలి. మనం తీసుకునే ఆరోగ్యకరమైన ఆహారాలు మెదడు ఆరోగ్యంపై అద్భుతమైన ప్రభావాన్ని చూపిస్తాయి. తాజా పండ్లు, కూరగాయలు, కొవ్వులు, ప్రోటీన్లు, విటమిన్లు, ఖనిజాలు మెదడు కణజాలాన్ని నిర్మించడంలో, వాపును తగ్గించడంలో సహాయపడతాయి. పోషకాహారం తీసుకోవడం వల్ల జ్ఞాపకశక్తి మెరుగుపడుతుంది. మెదడు చురుకుగా ఉంచే ఆహారం తీసుకోకపోతే డీమెన్షియా, అల్జీమర్స్, పార్కిన్సన్ వంటి వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతాయి. 2030 నాటికి ప్రపంచవ్యాప్తంగా 65 మిలియన్ల మందిపై చిత్త వైకల్యం ప్రభావం చూపే ప్రమాదముందని ఒక నివేదికలు వెల్లడించాయి. ఈ ఆహార పదార్థాలు ఎక్కువగా తీసుకుంటే మీ మెదడుని మీరే ప్రమాదంలోకి నెట్టుకున్న వాళ్ళవుతారు. అలాగే తరచూ ఈ పదార్థాలు తీసుకుంటే మెదడుని ఆరోగ్యంగా ఉంచుతుంది.

## మెదడుకి ఉత్తమమైన ఆహారాలు

### బెర్రీలు

బెర్రీలలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. ఇవి మెదడు శక్తిని పెంచుతాయి. స్ట్రాబెర్రీ, బ్లూబెర్రీ, బ్లాక్ బెర్రీస్ వంటి బెర్రీ పండ్లు సలాడ్, లేదా అల్పాహారం కోసం స్మూతీస్ లో తీసుకోవచ్చు. ముదురు రంగు పండ్లలో ఫ్లేవనాయిడ్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి మంటని తగ్గించడంలో సహాయపడతాయి. మెదడు పనితీరుని వేగవంతం చేస్తాయి.

### గుడ్లు

ప్రోటీన్స్ కి గుడ్లు పవర్ హౌస్ లాంటివి. రుచికరంగా ఉండటంతో పాటు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. కొలిన్, లూటిన్ వంటి పోషకాలతో నిండిన గుడ్లు మెదడు పనితీరుకి మద్దతునిస్తాయి. ఏకాగ్రత పెంచుకునేందుకు రోజుకొక గుడ్డు తింటే మంచిదని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు.

### కొవ్వు చేపలు

సాల్మన్, ట్యూనా వంటి కొవ్వు చేపల్లో ఒమేగా 3 కొవ్వు ఆమ్లాలు అధికంగా ఉంటాయి. ఇవి మెదడు ఆలోచనా శక్తిని మెరుగుపరచడంలో సహాయపడతాయి. అభిజ్ఞా క్షీణతని నెమ్మదించేలా చేస్తుంది. మెదడు వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. కొవ్వు ఆమ్లాలు పొందటం కోసం ఆహారంలో చేపలు చేర్చుకోవాలని సిఫార్సు చేస్తున్నారు.

### నట్స్

ఆరోగ్య ప్రయోజనాలు అందించడంలో ముందుండేవి నట్స్. రోజువారీ ఆహారంలో నట్స్ చేర్చుకోవడం వల్ల మెదడు పనితీరు మెరుగుపడుతుంది. వాల్ నట్స్ మెదడుకి సూపర్ ఫుడ్. ఇతర గింజలలో లేని వివిధ రకాల పాలీఫెనొలిక్ సమ్మేళనాలు ఇందులో లభిస్తాయి. ఒమేగా 3 కొవ్వు ఆమ్లాలు ఇవి రెండు బలమైన యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలని కలిగి ఉంటాయి. వాల్ నట్స్ తినడం వల్ల మతిమరుపు, అభిజ్ఞా క్షీణత వంటి సమస్యల నుంచి బయటపడొచ్చు.

### చక్కెర

చక్కెర, సోడా, ఎనర్జీ డ్రింక్స్, పండ్ల రసాలు మెదడుకి మాత్రమే కాదు సాధారణ ఆరోగ్యానికి కూడా హాని చేస్తాయి. చక్కెర పానీయాలను ఎక్కువగా తీసుకోవడం వల్ల మధుమేహం, గుండె జబ్బులు వచ్చే ప్రమాదాన్ని పెంచుతుంది. బరువు పేరుగుతారు. చక్కెర పానీయాలు అధికంగా తీసుకోవడం వల్ల అల్జీమర్స్, చిత్త వైకల్యం వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.

### ప్రాసెస్ చేసిన ఆహారాలు

చిప్స్, స్వీట్లు, ఇన్స్టంట్ నూడుల్స్, సాస్, రెడీ మేడ్ మీల్స్ వంటి ప్రాసెస్ చేసిన ఆహారాలు మొత్తం ఆరోగ్యాన్ని నాశనం చేస్తాయి. వీటిలో కెలరీలు ఎక్కువగా ఉంటాయి. పోషకాలు తక్కువ. మెదడు ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయి.

### మద్యం

ఆల్కహాల్ వంటి చెడు అలవాట్లు మెదడు పనితీరుకి ఆటంకం కలిగిస్తాయి. దీర్ఘకాలికంగా మద్యపానం చేయడం వల్ల జీవక్రియలో మార్పులు సంభవిస్తాయి. మెదడుని దెబ్బతీస్తుంది.


# పది నిమిషాల్లోనే నోరూరించే చాకోచిప్ కుకీస్

నచ్చిన వంటలు చేసుకుని తినడంలో వచ్చే కిక్కే వేరు. ఇక ప్రస్తుతం లాక్‌డౌన్‌లో ఇంట్లో బోరింగ్ ఫీల్ అవుతున్నవారు రకరకాల వంటలతో బిజీగా గడుపుతున్నారు. సాధారణ ప్రజల నుంచి సెలబ్రిటీల వరకు లాక్‌డౌన్‌లో గరిటె తిప్పడంపై శ్రద్ధ పెడుతున్నారు. వంటలు, స్నాక్స్, సలాడ్స్ ఇలా ఎన్నో రకాల రుచికరమైన వాటిని చేసుకుని ఎంజాయ్ చేస్తున్నారు. అయితే ఎప్పుడూ ఒకే విధమైన వంటకాలు చేయడం నచ్చలేని వాళ్లు కొత్తగా ఏదైనా తయారు చేయాలనుకుంటారు. అలాంటి వారు ఓ సారి చాకోచిప్ కుకీలను తయారు చేసి చూడండి. ఇది తెలిసిన వంటకమే అయినా తక్కువ పదార్థాలతో, చాలా తొందరగా చేయడం తెలిస్తే ఇక ఎప్పుడు దీనిని వదలరు. ఈ రకమైన బిస్కెట్లు తయారు చేయడానికి కేవలం పది నిమిషాలే సరిపోతుంది. అలాగే దీనికి ఓవెన్, ఎగ్స్ కూడా అవసరం లేదు. కావున శాఖాహార ప్రియులు కూడా లాగించేయవచ్చు. చిన్న వాళ్ల నుంచి ముసలి వాళ్ల వరకు అందరికి ఈ చాకోచిప్ కుకీలు నచ్చుతాయి. బయట భాగంలో క్రంచీగా, లోపల మృదువుగా ఉంటాయి. దీని తయారీకి మీకు కావలిసిందల్లా కేవలం మూడు పదార్థాలు. మరి అవేంటో తెలుసుకుందాం.

**దీనికి కావాల్సిన పదార్థాలు** 2 టేబుల్ స్పూన్లు - చాకో చిప్స్ 100 గ్రా - వెన్న 1/2 కప్పు - పొడి చేసిన చక్కెర 1 కప్పు - మైదా పిండి

**చాకోచిప్ కుకీలు ఎలా తయారు చేయాలో చుద్దాం..**

ముందుగా ఒక గాజు గిన్నె తీసుకొని అందులో 100 గ్రాముల వెన్న వేసి మెత్తటి మిశ్రమంలా అయ్యే వరకు గిలకొట్టండి. అందులో అర కప్పు పొడిగా చేసిన చక్కెర కలపండి. దీనిని మెత్తగా కలపాలి. తరువాత ఇందులో ఒకటి పావు మైదా పిండిని జోడించండి. రుచికి సరిపడా ఉప్పు వేసి మరీ మెత్తగా, మరీ గట్టిగా కాకుండా మామూలుగా ఉండే పిండి ముద్దలా తయారు చేసుకోవాలి. 2 టేబుల్ స్పూన్ల చోకో-చిప్ కుకీలను వేసి పూర్తిగా కలపాలి. నాన్-స్టిక్ పాన్ తీసుకోని ఆయిల్ వేసి దానిపై వెన్న కాగితాన్ని ఉంచి మరోసారి నూనెతో తడపాలి. చేతులోకి కొద్దిగా పిండి ముద్దను తీసుకొని చిన్న బంతి లాగా చేసి అరచేతులతో దాన్ని కొంచెం వెడల్పు చేయాలి. పాన్‌లో సరిపోయేంతలా చిన్నగా చేసుకుని ప్రతి పిండి ముద్దకు మధ్యలో సరైన గ్యాప్ ఉంచాలి.ఇప్పుడు కుకీలకు కొద్దిగా చోకో-చిప్స్ జోడించండి. మీకు కావాలంటే కొంచెం ఎక్కువ వేసుకోండి. పాన్‌పై మూత పెట్టి తక్కువ మంటతో 10 నిమిషాల పాటు వేడి చేయండి. స్టవ్ కట్టేసి,గా పాన్‌పై మూత తీసి కుకీలు పూర్తిగా చల్లబడేదాకా ఆగండి. అంతే నోరూరించే టేస్టీ, క్రంచీ కుకీలు రెడీ. ఇంకేందుకు ఆలస్యం టెస్ట్ చేయండి.



# బరువు తగ్గే ప్లాన్ వేసుకుంటున్నారా? జాగ్రత్త, ఈ అపోహలు నమ్మొద్దు

## సోషల్ మీడియాలో టిప్స్ చూసి బరువు తగ్గే డైట్ ఫాలో అవుతున్నారా? అలా చేస్తే ప్రమాదంలో పడిపోతారు

ఏ విషయం తెలుసుకోవాలనుకున్నా ఎక్కువ మంది ఫాలో అయ్యేది సోషల్ మీడియానే. ఇంటర్నెట్ అందుబాటులో ఉండటం వల్ల ప్రతిదీ సోషల్ మీడియాలో చూసి ఫాలో అయిపోతున్నారు. బరువు తగ్గాలనుకున్న వాళ్ళు కూడా ఇంటర్నెట్ లోనే మార్గాలు వెతుక్కుంటున్నారు. అయితే అవి కొంతమందికి ఉపయోగంగా ఉన్న మరికొంతమందికి మాత్రం తీవ్ర హాని కలిగిస్తాయి. ఎందుకంటే ప్రతీ ఒక్కరి శరీర విధానం ఒక్కోలా ఉంటుంది. వైద్యులు, పోషకాహార నిపుణులు, డైటీషియన్ల సలహా లేకుండా బరువు తగ్గడం కోసం డైట్ ఫాలో అయితే చిక్కుల్లో పడతారు. అందుకే ఏది నిజం, ఏది అపోహ అనే విషయం మీద స్పష్టమైన అవగాహన ఉండాలి. నిజానికి చాలా మంది తక్కువ కార్బ్ ఆహారం తీసుకుంటే బరువు తగ్గుతారని అనుకుంటారు. ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల మంది ఫాలో అవుతున్న డైట్ కీటో. ఇది కూడ సోషల్ మీడియా ద్వారానే వెలుగులోకి వచ్చింది. అయితే తక్కువ కార్బ్ ఆహారాలు తినడం అనేది అందరికీ సరిపోదు. కొంతమందికి తక్కువ కార్బ్ ఆహారం దీర్ఘకాలంలో శరీరానికి శాశ్వత నష్టాన్ని కలిగించవచ్చు. అందుకే ధాన్యాలు, బీన్స్, చిక్కుళ్ళు, పాల ఉత్పత్తులు, మాంసం, పండ్లు, కూరగాయలు వంటి అన్ని ఆహార సమూహాలతో కూడిన ఆహారాన్ని తినాలని పోషకాహార నిపుణులు సిఫార్సు చేస్తారు. వాస్తవం: బరువు తగ్గాలని అనుకున్నపుడు ఎక్కువ మంది చేసే పని కొన్ని ఆహారాలు తీసుకోకూడదని లిస్ట్ ప్రిపేర్ చేసుకుంటారు. అంతే కాదు డైట్ ఫాలో అవుతున్నప్పుడు శక్తి కోసం కాఫీ తాగమని సలహా ఇస్తారు. కాఫీ అనేది మెదడుకి మరింత చురుకుదనం కలిగించే ఒక పానీయం మాత్రమే. ఇది శరీరానికి ఎటువంటి పోషణ, శక్తి అందించదు. పైగా అతిగా కెఫీన్ తీసుకోవడం వల్ల శరీరానికి ఇతర అనారోగ్య సమస్యలు తీసుకొచ్చి పెడుతుంది. కెఫీన్ తీసుకోవడం వ్యసనంగా మారిపోతుంది.



దీని వల్ల నిద్రలేమి పరిస్థితి వచ్చే ప్రమాదం ఉంది. వాస్తవం: డిటాక్స్ వల్ల కాసేపు రీఫ్రెష్ గా ఉంటారు కానీ శరీరంలోని ద్రవాన్ని తగ్గిస్తుంది. దీని వల్ల డీహైడ్రేట్ కి గురి కావడం, మలబద్ధకం వంటి సమస్యలకు దారి తీస్తుందని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. జీవక్రియ, కార్డియో వాస్కులర్ సమస్యలను క్లెన్సింగ్ లేదా డిటాక్స్ డైట్ పాటించడం వల్ల తగ్గించగలదని ఎటువంటి ఆధారాలు లేవు. వాస్తవం: కొన్ని మందుల కంపెనీలు తమ మార్కెట్ ను పెంచుకోవడం కోసం అలా చెప్తారు కానీ సప్లిమెంట్లు తీసుకోవడం వల్ల బరువు తగ్గుతారనేది పూర్తిగా అవాస్తవం అని నిపుణులు అంటున్నారు. సప్లిమెంట్స్ తీసుకుంటే బరువు అదుపులో ఉంటుందనేది చాలా అరుదుగా జరుగుతుంది. అందుకే బరువు తగ్గాలని అనుకున్నప్పుడు చేయాల్సిన మొదటి పని వైద్యులను కలిసి సరైన డైట్ ఫాలో అవడం. సమతుల ఆహారం తీసుకుంటే తగినంత శరీరక శ్రమ కూడా ఉండటం చాలా ముఖ్యం. అప్పుడే అనుకున్న విధంగా బరువు తగ్గాలనే లక్ష్యాన్ని చేరుకోగలుగుతారు.

# పెరుగు కంటే మజ్జిగ తీసుకోవడం మంచిదా? ఆయుర్వేద శాస్త్రం ఏం చెబుతోంది?

## పెరుగు తింటే ఎన్నో లాభాలు ఉన్నాయి. కానీ ఈ సమస్యలు ఉన్న వాళ్ళు పెరుగు తినకపోవడమే ఉత్తమం.

పాలు, పెరుగు లేకుండా అసలు ఉండలేరు కొంతమంది. పాల నుంచి పెరుగు దాని నుంచి మజ్జిగ వచ్చినప్పటికీ మూడింటి మధ్య తేడాలు చాలా ఉన్నాయి. అవి అందించే పోషకాలు కూడా భిన్నంగా ఉంటాయి. కానీ చాలా మంది మాత్రం పెరుగు కంటే మజ్జిగ తీసుకోమని సూచించడానికి కారణం ఏంటి అంటే.. ఈ మూడు శరీరంలో ప్రతి స్పందించే విధానంలోని మార్పులే అందుకు కారణమని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. పెరుగులో మంచి బ్యాక్టీరియా ఉంటుంది. ఇది వేడిని తాకినప్పుడు పులియబెడుతుంది. అది కడుపులోకి వచ్చినపుడు కూడా పొట్టలోని వేడి ఆమ్లాలు కారణంగా పులియబెట్టడం జరుగుతుంది. దాని వల్ల పేగులు వేడెక్కుతాయి. కానీ పెరుగు నుంచి వచ్చిన మజ్జిగ మాత్రం శరీరాన్ని చల్లబరుస్తుందని అంటారు. మజ్జిగ అన్ని రకాల శరీరాలకు, సీజన్లకు అనుకూలంగా ఉంటుంది. అందుకే పెరుగు కంటే మజ్జిగ చాలా ఆరోగ్యకరమైనదని స్పష్టం చేశారు. పెరుగు కొవ్వు, బలాన్ని పెంచుతాయి. వాత అసమతుల్యతను తగ్గించడంలో సహాయపడుతుంది. పెరుగుని అందరూ తినలేరు. ఊబకాయం, కఫ రుగ్మతలు, రక్తస్రావం, వాపు, రుమటాయిడ్ ఆర్థరైటిస్ ఉన్న వాళ్ళు పెరుగుకి దూరంగా ఉండాలి. అంతే కాదు రాత్రిపూట పెరుగు తినకూడదని ఆయుర్వేద శాస్త్రం నొక్కి చెప్తుంది. ఎందుకంటే ఇది జలుబు, దగ్గు, సైనస్ లు ప్రేరేపిస్తుంది. ఒకవేళ రాత్రిపూట పెరుగు తినకుండా ఉండలేరని అనుకుంటే అందులో చిటికెడు మిరియాలు లేదా మెంతులు వేసుకుని తినడం అలవాటు చేసుకోవాలి. పెరుగుని వేడి చేయకూడదు. అందులోనీ మంచి బ్యాక్టీరియా నాశనం అవుతుంది. కొంతమంది పెరుగుని వేడి చేసి మజ్జిగ చారు వంటివి తయారు చేస్తారు. అయితే అది తరచూ తింటున్న వారి శరీరం మాత్రమే తట్టుకోగలదు. చర్మ రుగ్మతలు, పిత్త అసమతుల్యత, తలనొప్పి, నిద్రలేమి, జీర్ణ సమస్యలు ఉన్న వాళ్ళు పెరుగు తినకపోవడం మంచిది. అయితే పెరుగుకి బదులు దాని నుంచి వచ్చే మజ్జిగ ఆరోగ్యానికి ఎన్నో ప్రయోజనాలు అందిస్తుంది. మజ్జిగలో కొద్దిగా జీలకర్ర పొడి, పింక్ సాల్ట్, కొత్తిమీర వేసి తాగితే రుచి అద్భుతంగా ఉంటుంది. ఆరోగ్యాన్ని కాపాడుతుంది. వ్యాధులను నయం చేస్తుంది. జీర్ణక్రియని మెరుగుపరుస్తుంది. సులభంగా జీర్ణమవుతుంది. వాపు, జీర్ణ సమస్యలు, జీర్ణకోశ సమస్యలు ఆకలి లేకపోవడం, రక్తహీనత సమస్యలను నివారించడంలో సహాయపడుతుంది. చలికాలంలో అయితే అజీర్ణం సమస్య రాకుండా నివారిస్తుంది. మజ్జిగ తేలికగా ఉండటం వల్ల జీర్ణం కావడం సులభం. ఆకలిని ప్రేరేపించడానికి సహాయపడుతుంది. అదే పెరుగు తీసుకుంటే జీర్ణం కావడానికి ఎక్కువ సమయం తీసుకుంటుంది. మలబద్ధకం, గ్యాస్ట్రిక్ లేదా యాసిడ్ రిఫ్లక్స్ వంటి జీర్ణ సమస్యలు ఉంటే మజ్జిగ చక్కని ఎంపిక బరువు తగ్గేందుకు దోహదపడుతుంది. బరువు పెరగాలంటే పెరుగు తగ్గాలంటే మజ్జిగ ఎంచుకోవాలి. మజ్జిగ తేలికగా ఉండటం వల్ల శరీరానికి చల్లదనం ఇస్తుంది. వేడికి దూరంగా ఉంచుతుంది.



## సీవరేజ్ పనులను ప్రారంభించిన
# డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్

**సికింద్రాబాద్ :** సికింద్రాబాద్ లో సివరేజ్ వ్యవస్థను ఆధునికరిస్తున్నామని, సివరేజ్ పైప్ లైన్ ల ఏర్పాటు పూర్తి చేసిన వెంటనే రోడ్ల పునర్నిర్మాణం పనులు చేపడతామని డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ తెలిపారు. గురువారం రాత్రి చింతబవి లో దాదాపు రూ.70 లక్షల ఖర్చుతో చేపడుతున్న సివరేజ్ పనులను డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ మెట్టుగూడ డివిజన్ కార్పొరేటర్ రాసురి సునీత, ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చింతబవి ప్రాంతాన్ని సమస్యల రహిత ప్రాంతంగా తీర్చిదిద్దుతున్నామని పద్మారావు గౌడ్ తెలిపారు. మెట్టుగూడ డివిజన్ కార్పొరేటర్ రాసురి సునీత మాట్లాడుతూ స్థానిక సమస్యల పై వెన్వెంటనే స్పందిస్తున్నామని, డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ చొరవ కారణంగా డివిజన్ అభివృద్ధి కి పుష్కలంగా నిధులు సాధించు కుంటున్నామని తెలిపారు. బీ ఆర్ ఎస్ యువ నేతలు కిషోర్ కుమార్, రామేశ్వర్ లతో పాటు జలమండలి డీ జీ ఎం సరిత, అధికారులు నిఖిత, విశ్వ తేజ తదితరులు పాల్గొన్నారు.

## ఆడపిల్ల పుడితే మిషన్ శక్తి పథకం కింద
# అర్హులైన మహిళలకు రూ.6 వేలు

కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. రెండో కాన్పులో ఆడపిల్ల పుడితే మిషన్ శక్తి పథకం కింద అర్హులైన మహిళలకు రూ.6 వేలు అందిస్తామని ప్రకటించింది.కవలలు జన్మిస్తే అందులో ఒక అమ్మాయి ఉన్నా అందిస్తారు. పీఎంవీవై స్కీం కింద ప్రస్తుతం మొదటి కాన్పులో ఎవరు జన్మించినా రూ.5 వేలు మూడు విడతల్లో అందిస్తున్నారు. రెండో కాన్పుకు డబ్బులు ఇవ్వడం లేదు. తాజాగా రెండో కాన్పులో అమ్మాయి పుడితే రూ.6 వేలు అందిస్తామని కేంద్రం తెలిపింది.

## ముఖ్యమంత్రి సారథ్యంలో వడ్డెర సామాజిక వర్గానికి ప్రత్యేక ప్రాధాన్యత : 'వడ్డెర'ఆత్మీయ సమావేశంలో ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్

**- కుల వృత్తిమీద ఆధారపడే వారికి ఎటువంటి ఇబ్బంది రానీయం**

**నంద్యాల** ముఖ్యమంత్రి సారథ్యంలో వడ్డెర సామాజిక వర్గానికి ప్రత్యేక ప్రాధాన్యత అందించామని ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ వెల్లడించారు. చట్టసభలు, నామినేటెడ్ పదవులిచ్చి సముచిత స్థానం కల్పించినట్లు మంత్రి స్పష్టం చేశారు. తమ పనేదో తాము చేసుకునే రజక,నాయీ బ్రాహ్మణ, కుమ్మరి, వడ్డెరలలో అమాయకమైన బీసీ కులాలున్నాయన్నారు.వడ్డెర కులాన్ని ఎస్టీల్లో చేర్చే అంశం రాష్ట్ర ప్రభుత్వ పరిధి కాదని, అది కేంద్ర ప్రభుత్వం చేతిలో ఉంటుందని పేర్కొన్నారు.వృత్తిపరమైన ప్రమాదాల బారిన పడే వడ్డెర వృత్తిదారులకు ప్రత్యేక బీమా సదుపాయం అందించడంపై పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని మంత్రి సానుకూలంగా స్పందించారు. వడ్డెర సామాజిక వర్గంలో స్ఫూర్తిని నింపిన..స్వాతంత్ర్య పోరాట యోధుడైన'ఓబన్న' విగ్రహం ఏర్పాటు చేస్తామని, ప్రభుత్వం జయంతి ఉత్సవాల నిర్వహించడంపైనా సమాలోచన చేస్తామని హామీ ఇచ్చారు. కుల వృత్తిమీద ఆధారపడే వారికి ఎటువంటి ఇబ్బంది రానీయకుండా పూర్తి సహకారం అందిస్తామన్నారు.అందరికీ ఇళ్లు కట్టించే వడ్డెరలకోసం ప్రత్యేకంగా ఓ ఆత్మగౌరవ భవనం నిర్మించేందుకు రూ.20 లక్షలు మంజూరు చేసినట్లు ఈ సందర్భంగా మంత్రి బుగ్గన ప్రస్తావించారు. ఇప్పటికే చాలావరకు వడ్డెర సామాజిక వర్గానికి పెద్దపీట వేస్తూ ఇళ్ల పట్టాలు అందించామన్నారు. ఇంకా ఎవరైనా అర్హులైన వారున్నట్లయితే పరిశీలించి వారికి కూడా పక్కాగా ఇళ్ల పట్టాలు అందిస్తామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 25 లక్షల మంది వడ్డెరలున్నారని , అందరిదీ ఒకే భాష, ఒకే మాట అని మంత్రి తెలిపారు.వడ్డెర సామాజిక వర్గ నేపథ్యాన్ని ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ వివరించిన తీరుపై సభలో కరతాళధ్వనులు వినిపించాయి. అది చేస్తాం..ఇది చేస్తాం అని ప్రగల్భాలు పలికే ప్రతిపక్ష పార్టీలను గతంలో అధికారం ఇచ్చిన సమయంలో ఏం చేశారో కచ్చితంగా ప్రశ్నించాలని మంత్రి బుగ్గన తెలిపారు. శుక్రవారం నాడు డోన్ పట్టణంలోని మధు ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన 'వడ్డెర' ఆత్మీయ సమావేశంలో ఎమ్ఎల్ సీ ఏసు రత్నం, రాష్ట్ర మీట్ కార్పొరేషన్ ఛైర్మన్ శ్రీరాములు, మున్సిపల్ ఛైర్మన్ సప్తశైల రాజేష్, డోన్ ఎంపీపీ రేగటి రాజశేఖర్ రెడ్డి, వడ్డెర సంక్షేమ సంఘం డోన్ అధ్యక్షులు గోగుల నాగరాజు, మైనింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ బత్తుల రామారావు,పులివెందుల మున్సిపల్ ఛైర్మన్ వల్లేపు వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నెక్కొండలో మంత్రి సత్యవతి పర్యటన

**వరంగల్** వరంగల్ జిల్లా, నర్సంపేట మండల కేంద్రంలో రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన సంక్షేమ దినోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర గిరిజన,స్త్రీ – శిశు సంక్షేమ శాఖల మంత్రి సత్యవతి రాథోడ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అంతకు ముందు వరంగల్ జిల్లా నెక్కొండ మండలం, నాగారం గ్రామంలో శ్రీ మంజునాథ స్వామి, శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ మరియు బొడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమంలో నర్సంపేట శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డితో కలిసి పాల్గొని ప్రత్యేక పూజలు చేసారు. తరువాత పలు అభివృద్ధి పనులకు శంకుస్తాపనలు చేసారు. మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ కులవృత్తుల సామాజిక, ఆర్థిక అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం.పేద చేతివృత్తిదారులను గుర్తించి, ఆర్థిక చేయూతనిచ్చేలా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుంది.సంక్షేమ రంగంలో తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శం.ఆసరా పెన్షన్లు, సంక్షేమ పథకాలకు 5లక్షల కోట్లు,తొమ్మిదేళ్ళలో పెన్షన్లకే రూ.58,696 కోట్లు ఖర్చు చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కుతుంది. కెసిఆర్ గారి నాయకత్వంలో ప్రతి ఏడాది బీసీ, ఎస్సీ ,ఎస్టీ మైనారిటీ సంక్షేమాలకొసం 50వేల కోట్లను ఖర్చు చేస్తుంది.సబ్బండ వర్గాలకు, ఆసరా అవసరమైన సకల జనులకు కనీస జీవన భద్రత కల్పించాలని ముఖ్యమంత్రి కెసిఆర్ సంకల్పం కార్యరూపం దల్చింది. గిరిజన బిడ్డలు ఉన్న నర్సంపేట ప్రాంతంలో 63 కోట్లతో పలు అభివృద్ధి పనులకు ఈరోజు శంకుస్థాపన చేసుకున్నాం.ముఖ్యమంత్రి దార్శనికతతో మరే రాష్ట్రం అమలు చేయని విధంగా తెలంగాణ ప్రభుత్వం ప్రతి ఏటా రూ.50 వేల కోట్లకు పైగా నిధులతో ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేస్తోంది.దేశానికే ఆదర్శంగా నిలిచిన ఆసరా ఫించన్లు, ఇతర సంక్షేమ పథకాలు పేదల్లో ఆర్థిక భరోసాను ఆత్మగౌరవాన్ని నింపాయి. పెన్షన్లతోపాట రైతులకందించిన పంటపెట్టుబడి వంటి వ్యక్తిగత ఆర్థిక సాయం సామాజిక పెట్టుబడిగా మారింది. ముఖ్యమంత్రి కెసిఆర్ 'మా తండాలో మా రాజ్యం' అనే గిరిజనుల చిరకాల ఆకాంక్ష నెరవేర్చారని అన్నారు.

## ప్రజలకు నిరంతరం మెరుగైన
# సేవలు అందించాలి



**కౌతాళం** ప్రభుత్వ అధికారులు గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ నిరంతరం మెరుగైన సేవలు అందించాలని నూతన ఎంపీడీవో సుబ్బరాజు పేర్కొన్నారుశుక్రవారం ఉదయం గంటలకు , కౌతాళం మండలం లోని ఏరీగేరి మరియు తోవి గ్రామ సచివాలయాలను ఆకస్మిక తనిఖీలు చేసి సిబ్బంది హాజరు పుస్తకమును ఆధారము చేసుకొని బయో మెట్రిక్ అటెండెన్స్ లను పరిశీలించి తదనంతరం వైస్సార్ భీమా ఎన్రోల్మెంట్ , ఈ –సర్వీస్ రిక్వెస్ట్ లు, తదితర అంశాలపై చర్చించి , గ్రామసచివాలయ సిబ్బంది ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించాలని సచివాలయం సిబ్బందిని ఆదేశించడం జరిగిందనీ తెలిపారు. మధ్యాహ్నం ఎంపీడీవో కార్యాలయంలో సచివాల సిబ్బంది వారి పనితీరు మరియు వాలంటీర్స్ పనితీరు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శులు అబ్దుల్ రెహమాన్, అబ్దుల్ వహీద్, యోగేశ్వర్ రెడ్డి, ఆంజనేయులు, నగేష్, హుస్సేనమ్మ, పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరేందుకు నిర్దిష్టమైన లక్ష్యాలు ఏర్పరచుకోవాలి

**- విద్యార్థులకు అంతర్జాతీయ హాకీ క్రీడాకారిణి కుమారి రజని పిలుపు**



**తిరుపతి** విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరేందుకు విద్యార్థి దశలోనే నిర్దిష్టమైన లక్ష్యాలను ఏర్పరచుకోవాలని, విజయం సాధించేదాకా విరామం ఇవ్వరాదని అంతర్జాతీయ హాకీ క్రీడాకారిణి రజని పిలుపునిచ్చారు. ఎస్వీ ఆర్ట్స్ కళాశాల, శ్రీ పద్మావతి మహిళా జూనియర్ కళాశాల విద్యార్థులతో శుక్రవారం " ఇంటరాక్షన్ విత్ రజని " కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా రజని మాట్లాడుతూ, తాను తిరుపతిలోనే చదివి నిరంతర శ్రమతో అనేక పరాజయాల నడుమ అంతర్జాతీయ క్రీడాకారిణిగా విజయం సాధించానని చెప్పారు. శ్రీ వేంకటేశ్వర స్వామి దయతో తాను ఈ స్థాయికి చేరుకోగలిగానన్నారు. జీవితంలో సమస్యలు ఎన్ని వచ్చినా వెనుకంజవేయకుండా లక్ష్యసాధన దిశగా దూసుకుపోవాలని ఆమె పిలుపునిచ్చారు. మహిళలు మానసికంగా అత్యంత ధైర్యంగా ఉండి సమస్యలను ఎదిరించాలని చెప్పారు. తన జీవితంలో ఉన్నత స్థాయికి ఎదిగిన విధానాన్ని హాకీలోని మెలకువలను, క్రీడల వల్ల లభించే కీర్తి ప్రతిష్టలను, ఉన్నత ఉద్యోగ అవకాశాల గురించి వివరించారు. డిఈవో డాక్టర్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు తమ లక్ష్యాన్ని నిరంతరం గుర్తు పెట్టుకోవాలని చెప్పారు . జీవితంలో ఎన్ని ఇబ్బందులు వచ్చినా నిరాశ చెందకూడదన్నారు . అకుంఠిత దీక్ష, శ్రమతో ఎంతటి కష్టాన్నైనా ఎదుర్కోవచ్చన్నారు. విద్యార్థులకు టీటీడీ అందించే సౌకర్యాలను ఉపయోగించుకుని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు.

# మధుసూధన్ రెడ్డి విజయం యువతకు స్ఫూర్తిదాయకం

**హైదరాబాద్** క్రీడల్లో రాణించిన వారు ఏ రంగంపైన దృష్టి సారిస్తే, ఆ రంగంలో అద్భుతమైన విజయాలు సాధించవచ్చు అని స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్ అన్నారు.సైక్లింగ్ క్రీడాకారుడు అన్నాడి మధుసూదన్ రెడ్డి ఇటీవల యూపీఎస్సీ నిర్వహించిన పరీక్షల్లో ఆల్ ఇండియా 51 ర్యాంక్ సాధించడం, సెంట్రల్ ఆర్మ్డ్ రిజర్వు పోలీస్ విభాగంలో అసిస్టెంట్ కమాండెంట్ ఉద్యోగాన్ని సాధించిన సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని సైక్లింగ్ వేలోడ్రమ్ స్టేడియంలో ఆయనకు ఘనంగా సన్మానం జరిగింది.ఈ సందర్భంగా సాట్స్ ఛైర్మన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్ మాట్లాడుతూ, మానసిక శారీరక దృఢత్వం కలిగి ఉండే క్రీడాకారులు ఏ రంగంలోనైనా అద్భుతమైన విజయం సాధించే అవకాశాలు పుష్కలంగా ఉంటాయని దానికి నిదర్శనమే మధుసూదన్ రెడ్డి సాధించిన ఆల్ ఇండియా ర్యాంక్ అని ఆయన పేర్కొన్నారు.సైక్లింగ్ అకాడమిలో విద్యార్థిగా ఉంటూ ఒక ఐపీఎస్ అధికారి సాధించిన విజయాన్ని స్ఫూర్తిగా తీసుకొని క్రీడలతో పాటు చదువుపై దృష్టి సారించి, సివిల్ సర్వీసులో ఆల్ ఇండియా 51 ర్యాంకు సాధించడం రాష్ట్రంలోని వివిధ స్పోర్ట్స్ అకాడమీలు, స్పోర్ట్స్ స్కూళ్లలో ఉన్న విద్యార్థిని విద్యార్థులకే కాకుండా తెలంగాణ గ్రామీణ యువతకు అందరికీ స్ఫూర్తి కలిగిస్తుందని ఆయన అన్నారు. కరీంనగర్ జిల్లా మారుమూల పల్లెలో పుట్టి, క్రీడల్లో రాష్ట్ర స్థాయి జాతీయ స్థాయి పోటీల్లో పతకాలు సాధించి, అదే సమయంలో సివిల్స్‌పై దృష్టి పెట్టడం అభినందనీయమని అన్నారు. భవిష్యత్తులో మధుసూదన్ రెడ్డి తెలంగాణ గ్రామీణ క్రీడాకారులకు, యువతకు స్ఫూర్తి కలిగించేలా తన సేవలు అందించాలని ఛైర్మన్ ఆయనను కోరారు.ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ అథారిటీ డిప్యూటీ డైరెక్టర్ చంద్రారెడ్డి, స్టేడియం అడ్మినిస్ట్రేటర్ సుధాకర్ రావు, స్టేడియం సిబ్బంది, కోచ్‌లు, సైక్లింగ్ క్రీడాకారులు పలువురు పాల్గొన్నారు

# ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులకు ఈ.కె.వై.సి. తప్పనిసరి

**నెల్లూరు** నెల్లూరు నగరం సబ్ ట్రెజరీ పరిధిలోని ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులు తప్పనిసరిగా ఈ.కె.వై.సీ.ఈనెల 15 వ తేదీలోగా తమ కార్యాలయంలో నమోదు చేసుకోవాలని సహాయ ఖజానాధికారి షేక్ అహమద్ తెలిపారు. శుక్రవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈనెల 10వ తేదీ శనివారం మరియు 11వ తేదీ ఆదివారం నెల్లూరు డివిజనల్ సబ్ ట్రెజరీ కార్యాలయంలో ప్రభుత్వ విశ్రాంతి ఉద్యోగులకు ఈ కేవైసీ నమోదు చేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. రెండవ శని వారం, ఆదివారాలు ప్రభుత్వ సెలవు దినములు అయినప్పటికీ తమ కార్యాలయం పనిచేయడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ.కె.వై.సీ.నమోదు చేయించుకునేందుకు ఆధార్ కార్డు, ఫోన్ తప్పనిసరిగా తీసుకుని రావాలని సూచించారు.ప్రభుత్వ విశ్రాంతి ఉద్యోగుల సంఘం నాయకులు కూడా పెన్షన్ దారులకు ఈ విషయమై అవగాహన కల్పించాలని ఆయన కోరారు.

# స్విమ్స్ నెఫ్రాలజిలో టెలీ మెడిసిన్ వ్యవస్థ ప్రారంభించాలి

**- అధికారులకు టీటీడీ ఈవో ఆదేశం**



**తిరుపతి** కిడ్నీ వ్యాధులతో బాధపడే వారికి తగిన సలహాలు, సూచనలు, వైద్య సహాయం అందించడానికి నెఫ్రాలజి విభాగం టెలీ మెడిసిన్ వ్యవస్థను ప్రారంభించడానికి చర్యలు తీసుకోవాలని టీటీడీ ఈవో ఎవి ధర్మారెడ్డి అధికారులను ఆదేశించారు. టీటీడీ జేఈవో సదా భార్గవి, స్విమ్స్ డైరెక్టర్ డాక్టర్ వెంగమ్మ తో కలసి శుక్రవారం ఆయన నెఫ్రాలజి, యూరాలజి విభాగాలను పరిశీలించారు. ఇన్ పేషంట్ వార్డులు, డయాలసిస్ వార్డులు, ఐ సి యూ విభాగాలను పరిశీలించారు. ఇక్కడ అందిస్తున్న సేవల గురించి తెలుసుకున్నారు. ఇంటి వద్దే డయాలసిస్ చేసుకునే అవకాశం ఉండి ఆసుపత్రికి వస్తున్న రోగుల గురించి ఈవో వివరాలు తెలుసుకున్నారు. డయాలసిస్ కోసం ఉపయోగించే బ్యాగులకు డిమాండ్ ఉందని డాక్టర్లు చెప్పారు. ఏపీ ఎం ఐడిసి ఛైర్మన్ డాక్టర్ చంద్ర శేఖర్ రెడ్డి తో ఈవో అక్కడి నుండే ఫోన్ లో మాట్లాడి స్విమ్స్ కు డయాలసిస్ బ్యాగులను పంపాలని కోరారు. రోగులతో మాట్లాడి వారి ఇబ్బందులను తెలుసుకున్నారు. డయాలసిస్ చేయించుకుంటున్న పిల్లలకు పెన్షన్ రావడం లేదని బాధితుల కుటుంబీకులు ఈవో దృష్టికి తెచ్చారు. పెన్షన్ మంజూరు చేయించడానికి తమవైపు నుంచి సహాయం చేస్తామని ఈవో చెప్పారు. స్విమ్స్ హాస్టల్ విద్యార్థులకు ఉచితంగా అందిస్తున్న టిఫిన్, భోజనం నాణ్యత గురించి విద్యార్థులతో మాట్లాడారు. అనంతరం ఈవో ఆయా విభాగాధిపతులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మారెడ్డి మాట్లాడుతూ, ఆసుపత్రి నిర్వహణకు సంబంధించిన సాఫ్ట్ వేర్ లో ఎక్కడా ఇబ్బందులు ఎదురుకాకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఐటి అధికారులను ఆదేశించారు. ఆసుపత్రికి సంబంధించిన ఇంజినీరింగ్ నిర్వహణ పనులకు సంబంధించి ఎప్పటికప్పుడు సంబంధిత అధికారులతో మాట్లాడి పనులు చేయించుకోవాలని సూచించారు. నెఫ్రాలాజి, యూరాలజి విభాగాల పనితీరు బాగుందని అభినందించారు.

## నగరపాలక పరిధిలో గృహనిర్మాణాలు
# వేగవంతం కావలి

**తిరుపతి** నగరపాలక పరిధిలో గృహనిర్మాణాలు వేగవంతం కావలని తప్పనిసరి ప్రత్యేకంగా నోడల్ అధికారి నియామకంతో లక్ష్యాలు నిర్దేశించుకుని పురోగతి ఉండేలా చూడాలని జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణా రెడ్డి ఆదేశించారు. శుక్రవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ లో నగరపాలక పరిధిలో నిర్మాణాలు జరుగుతున్న గృహాల పురోగతిపై నగరపాలక సంస్థ కమిషనర్ హరిత తో కల్సి జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గృహనిర్మాణాలకు నీరు , మెటీరియల్ , అప్రోచ్ రోడ్లు సౌకర్యం వుందని లేబర్ కూడా అందుబాటులో వున్నారని ప్రణాళికా బద్దంగా లక్ష్యాలు నిర్దేశించి ప్రతి రోజు కనీసం స్టేజ్ కన్వర్షన్ పై మూడు సార్లుగా సమీక్షించాలని సూచించారు. మరో మూడు నెలల్లో వర్షాలు వస్తే మరల పనులు ఆగుతాయని నోడల్ అధికారి నియామకంతో గృహనిర్మాణాలు వేగావంతం చేయాలని అన్నారు. ఇంకా దాదాపు 11 వేలమందికి ఐ ఐ సి బ్యాంక్ ఖాతాలకు లోన్ ఋణం మంజూరు చేయాల్సి వుందని అన్నారు. పేదలకు అందించే గృహాలు ప్రత్యేక ప్రాధాన్యత నిచ్చి పురోగతి తీసుకురావాలని అన్నారు. నగరపాలక సంస్థలో మంజూరుచేసి కేటగిరి 3 తో కాంట్రాక్టర్ ద్వార నిర్మాణాలు జరుగుతున్నచిందే పల్లి , జి.పాలెం , కల్లూరు , ఎం.కొత్తపల్లి , సూరప్పకశం , పిసి అగ్రహారం లే ఔట్లలో వసతులు పై సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో హౌసింగ్ పి డి వెంకటేశ్వర్లు, మునిసిపల్ ఇంజనీర్ చంద్ర శేఖర్ , డి ఇ లు విజయకుమార్ రెడ్డి, సంజయ్ కుమార్ , గోమతి , దేవిక , మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీతో పొత్తా..?
# హైకమాండ్ కు వద్దంటున్న కమలం వినతి

**విజయవాడ :** ఏపీలో బీజేపీ అంటే బాబు, పవన్, జగన్ అని ప్రత్యర్థులు సెటైర్లు వేస్తుంటారు. ఏపీలో ఎవరు గెలిచినా తాము గెలిచినట్టే అని బీజేపీలోని ఓ వర్గం చెప్పుకుంటుంది. బీజేపీ అధిష్ఠానం కూడా ఇద్దరితో సఖ్యతగానే ఉంటోందన్న ప్రచారం జోరుగా ఉంది. ఎన్నికలు వస్తున్న టైంలో టీడీపీ, బీజేపీ మధ్య బంధం బలపడుతోందన్న విశ్లేషణలు గట్టిగా వినిపిస్తున్నాయి. అయితే ఈ టైంలోనే ఈసారి చంద్రబాబుతో స్నేహం వద్దనే వర్గం బీజేపీలో బలపడుతోందన్న టాక్ నడుస్తోంది. 2024 అసెంబ్లీ ఎన్నికలు ఏపీలోని అన్ని పార్టీలకు జీవన్మరణ సమస్య. అందుకే విజయం కోసం ఎవరి ప్రయత్నాలు వారు చేస్తున్నారు. ఎవరు ఎన్ని ప్రయత్నాలు చేసినా చంద్రబాబుతో స్నేహం మాత్రం వద్దని బీజేపీ స్టేట్ లీడర్లు గట్టిగా చెబుతున్నారట. ఆయన ఉంటే మిగిలిన నాయకులకు, పార్టీలకు ఎదిగేందుకు అవకాశం లేకుండాపోతోందని ఆవేదన చెందుతున్నారట. గత అనుభవాలను తెరపైకి తీసుకొస్తోందా వర్గం. ఇదే విషయాన్ని ఇప్పటికే పార్టీ అధినాయకత్వానికి చేరవేసినట్లుగా చెబుతున్నారు. తెలుగు దేశంతో పొత్తు వ్యవహారంలో భారతీయ జనతా పార్టీకి చెందిన కొందరు నాయకులు నో అనే చెబుతున్నారని టాక్. తెలగు దేశం పార్టీకి నాయకత్వం వహిస్తున్న చంద్రబాబుపై ప్రజలకు బోర్ కొట్టేసిందనే అభిప్రాయాన్ని వారు వ్యక్తం చేస్తున్నారని సమాచారం. దశాబ్దాలుగా రాజకీయాల్లో అనుభవం ఉన్నప్పటికి నేటి తరం ఓటర్లకు కావాల్సిన కొత్తతరం నాయకత్వం కోసం ప్రయత్నలు చేయటం ద్వార పార్టీని బలోపేతం చేసుకోవచ్చనే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఓటర్ల థింకింగ్ మారిందనే అభిప్రాయం భారతీయ జనతా పార్టీకి చెందిన రాష్ట్ర నాయకత్వం వ్యక్తం చేస్తోంది. ఇది 2014 ఎన్నికల్లోనే కనిపించిందని అంటున్నారు. రాష్ట్ర విభజన తరువాత అనుభవం ఉన్న నాయకుడు కాబట్టి చంద్రబాబును ఎన్నుకున్నారని అంతా భావించినప్పటికి, ఓటింగ్ శాతం ప్రకారం చూస్తే జగన్‌కు కూడ భారీగానే ఓట్లు నమోదయ్యాయి. అయితే 2019 ఎన్నికలకు వచ్చే సరికి ఎవరూ ఊహించని విధంగా ఓటర్లు తీర్పు వచ్చింది. 151సీట్ల సీఎంగా జగన్ మోహన్ రెడ్డికి బాధ్యతలు అప్పగించారు. కేవలం ఐదు సంవత్సరాల్లో ఇంత భారీగా మార్పులు రావటానికి కారణం, ఓటర్లలో వచ్చిన నూతన ఒరవడి కారణమని అంటున్నారు. సో ఇప్పుడు కూడా అదే పరిస్థితులు ఉంటాయని బల్ల గుద్ది చెబుతున్నారు. కొత్తతరం ఓటర్లకు అవకాశాలు వచ్చాయి కాబట్టి బీజేపీతోపాటు జనసేనకు అవకాశాలు పుష్కలంగా ఉంటాయన్న అభిప్రాయం వ్యక్తం అవుతుంది. చంద్రబాబుతో పొత్తులు పెట్టుకొని ఎన్నికలకు వెళ్తే జనసేన బీజేపీకీ కూటమికి పడే ఓట్లు కూడా పడవేమో అనే అనుమానాలు నేతలు వ్యక్తం చేస్తున్నారు.అయితే ఇదే సందర్భంలో భారతీయ జనతా పార్టీతో పొత్తులో ఉన్న జనసేన అధినేత పవన్ కల్యాణ్ కూడా చంద్రబాబుకు ఎస్ చెప్పేశారు. మూడు పార్టీల కూటమితో ఎన్నికలు ఉంటాయని ఆయన క్లారిటీ ఇచ్చేశారు. దీంతో పవన్ నోటి వెంట నుంచే చంద్రబాబు మాట రావటంతో బీజేపీ నేతలకు మింగుడుపడటం లేదు. పొత్తులో రెండు పార్టీలు ముద్దు–మూడో పార్టీ వద్దు అనే ఆలోచనలో ఉన్న బీజేపీ నేతలు ఢిల్లీకి స్టేట్ పొలిటికల్ పరిస్థితిపై డైలీ రిపోర్ట్ పంపుతున్నారని చెబుతున్నారు. మరి భారతీయ జనతా పార్టీ హై కమాండ్ నిర్ణయం ఎలా ఉంటుంది, ఎన్నికల్లో మూడు పార్టీల వ్యూహాల మాటేంటనే అంశాలపై పెద్ద ఎత్తున చర్చ జరుగుతుంది.

# జూన్ 12 నుంచి స్కూల్స్..28న అమ్మ ఒడి

**విజయవాడ :** జూన్ 12 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలు పున: ప్రారంభమవుతయని మంత్రి బొత్స సత్యనారాయణ స్పష్టం చేశారు. 2500 రూపాయలతో ఒక్కో విద్యార్థికి జగనన్న విద్యా కానుక కిట్ ఇస్తున్నట్లు తెలిపారు. 12 వ తేదీన విద్యార్థులు అందరికీ ఈ కిట్స్ ఇచ్చేందుకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. పిల్లలకు కావల్సిన అన్ని వసతులు జూన్ 12వ తేదీనే ఇవ్వడం జరుగుతుందని ప్రకటించారు. ఇక, పల్నాడు జిల్లా పెదకూరపాడు మండలం కోసూరులో సీఎం చేతుల మీదుగా జగనన్న విద్యాకానుక ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. మరోవైపు.. ఈ నెల 20న రాష్ట్ర స్థాయి, 17న జిల్లా స్థాయి, 15న నియోజకవర్గ స్థాయి టాపర్లకు ప్రోత్సాహకాలు అందించనున్నట్టు వెల్లడించారు మంత్రి బొత్స సత్యనారాయణ.ఇక ఈ నెల 28న అమ్మ ఒడిని నగదును సీఎం జగన్ విడుదల చేస్తారని చెప్పారు. మొదటి దశలో 12 వేల స్కూళ్లలో డిజిటల్ ఎడ్యుకేషన్‌ను జూన్ 12 నుంచి ప్రారంభించబోతున్నట్లు తెలిపారు. విద్యార్థులకు బోధించే ఉత్తమ ఉపాధ్యాయులను విదేశాలకు తీసుకెళ్లి శిక్షణ ఇప్పిస్తామన్నారు. గోరు ముద్ద ద్వారా విద్యార్థులకు మంచి భోజనం అందిస్తున్నామన్నారు. ఫౌండేషన్ నుంచే విద్యార్థి ఎదుగుదలకు చర్యలు తీసుకుంటున్నామని.. నిధుల గురించి ఎక్కడా రాజీపడడం లేదని స్పష్టం చేశారు.ఇక విద్యాశాఖపై తాడేపల్లిలోని తన క్యాంప్ కార్యాలయంలో సీఎం జగన్ సమీక్ష నిర్వహించారు. విద్యాశాఖకు పలు ఆదేశాలు జారీ చేశారు సీఎం జగన్. ప్రతి బాలుడు, బాలిక తప్పనిసరిగా స్కూల్లో చేరాలని, 100శాతం జీఈఆర్ సాధించే దిశగా ముందుకు సాగాలని సీఎం జగన్ ఆదేశాలు జారీ చేశారు. ప్రతి మండలంలో రెండు జూనియర్ కాలేజీలు ఉండేలా చూసుకోవాలని, ఒకటి బాలికలకు, రెండోది కో?ఎడ్యుకేషన్ ఉండాలని సూచించారు. నాడు ? నేడు ద్వారా అదనపు తరగతి గదుల నిర్మాణం చేపట్టాలని సూచించారు.

# వివేకా కేసులో సీబీఐ అప్ డేట్ -

**హైదరాబాద్ :** మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్య కేసులో .. ఎంపీ అవినాష్ రెడ్డిని నిందితుడిగా చేర్చింది సీబీఐ. ఇప్పటి వరకూ నిందితుడిగా ఎక్కడా చెప్పలేదు. తొలిసారిగా ఆయన తండ్రి భాస్కర్ రెడ్డి బెయిల్ పిటిషన్ ను వ్యతిరేకిస్తూ దాఖలు చేసిన కౌంటర్ లో అవినాష్ రెడ్డిని ఎనిమిదో నిందితుడిగా చేర్చింది. హత్యకు కుట్ర, సాక్ష్యాల చెరివివేతలో కీలకంగా వ్యవహరించారని సీబీఐ కౌంటర్ లో తెలిపింది. భాస్కర్ రెడ్డికి బెయిల్ ఇస్తే.. దర్యాప్తు, సాక్షులను తీవ్రంగా ప్రభావితం చేస్తారని సీబీఐ కౌంటర్ లో తెలిపింది. భాస్కర్ రెడ్డి పులివెందులలో చాలా ప్రభావితం చేయగల వ్యక్తి అని ... ఆయనకు బెయిల్ ఇవ్వొద్దని కోరింది. భాస్కర్ రెడ్డిని అరెస్ట్ చేసినప్పుడు ధర్నాలు, రాస్తారోకోలు చేశారని.. ఆయన బయట ఉంటే.. పులివెందుల సాక్షులు ప్రభావితమైనట్లేనని కౌంటర్ లో సీబీఐ స్పష్టం చేసింది. బెయిల్ ఇచ్చి ఎన్ని షరతులు పెట్టినా ప్రయోజనం ఉండదని స్పష్టం చేశారు. విచారణకు సహకరిస్తున్నామని భాస్కర్ రెడ్డి చెబుతున్నారని..కానీ అదంతా అబద్ధమన్నారు. శివశంకర్ రెడ్డి ఫోన్ చేసిన నిమిషంలోపే అవినాష్ రెడ్డి హత్యాస్థలానికి చేరుకున్నారని అంతకు ముందే .. గంగిరెడ్డి, శివంకర్ రెడ్డి , అవినాష్ రెడ్డి మాట్లాడుకున్నారని దస్తగిరి వాంగ్మూలం ఇచ్చారన్నారు. కేసు పెట్టవద్దని.. వివేకా మృతదేహానికి పోస్టుమార్టం వద్దని సీఐ శంకరయ్యకు అవినాష్ , శివశంకర్ రెడ్డి చెప్పారన్నారు. సీబీఐ , కోర్టుకు ఏమీ చెప్పవద్దని దస్తగిరిని ప్రలోభపెట్టారని సీబీఐ తెలిపింది. వివేకా హత్య కేసులో భారీ కుట్ర ఉందని దానిపై దర్యాప్తు చేస్తున్నామని సీబీఐ తెలిపింది. హైకోర్టులో అవినాష్ రెడ్డి బెయిల్ పిటిషన్ ను వ్యతిరేకిస్తూ.. దాఖలు చేసిన కౌంటర్ లో సీబీఐ సీఎం జగన్ ప్రస్తావన తీసుకు వచ్చింది. వైఎస్ వివేకా హత్యకు గురయ్యారని బయట ప్రపంచానికి తెలియక ముందే .. సీఎం జగన్ తెలుసని కౌంటర్ దాఖలు చేసింది. తాజాగా సీబీఐ కోర్టులోనూ చెప్పింది. దీంతో మరోసారి జగన్ ప్రస్తావనను సీబీఐ తెచ్చినట్లయింది. భాస్కర్ రెడ్డి తరపున న్యాయవాది ఉమా మహేశ్వర్ రావు వాదనలు వినిపించారు. భాస్కర్ రెడ్డి ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని బెయిల్ మంజూరు చేయాలని కోరారు. ఇదే కేసులో అవినాష్ రెడ్డికి హైకోర్టు ఇచ్చిన ముందస్తు బెయిల్ తీర్పును న్యాయవాది ప్రస్తావించారు. వివేకా హత్య కేసులో ఎలాంటి సంబంధం లేని వ్యక్తిని సీబీఐ అధికారులు అరెస్ట్ చేశారని న్యాయవాది ఉమా మహేశ్వర్ రావు అన్నారు. ఆరోపణలు మాత్రమే సీబీఐ పరిగణలోకి తీసుకుందని, భాస్కర్ రెడ్డి సమాజంలో పలుకబడి ఉన్న వ్యక్తి అని, ఒక సీనియర్ సిటిజన్‌ను అక్రమ కేసులో ఇరికించారన్నారు. ఎలాంటి నేర చరిత్ర లేనటువంటి వ్యక్తి భాస్కర్ రెడ్డి అని, ఆయన నేరం చేశారనడానికి ఎక్కడా సరైన సాక్ష్యాలు లేవన్నారు. ఎర్ర గంగిరెడ్డి ఎక్కడ కూడా భాస్కర్ రెడ్డి పేరు ప్రస్థావించలేదని అన్నారు. ఈ కేసు విషయంలో ఇంప్లీడ్ అయ్యేందుకు గతంలో వైఎస్ సునీత పిటిషన్ దాఖలు చేశారు. సునీత ఇంప్లీడ్ పిటిషన్ ను న్యాయమూర్తి అంగీకరించారు.

## పెందుర్తి ఎస్.ఆర్.పురం గ్రామంలో విషాదం



**పెందుర్తి** పెందుర్తి ఎస్ ఆర్ పురంలో విషాదం నెలకింద. చిన్నారి పల్లా తేజ(5) అనుమానాస్పద మృతి చెందాడు. గురువారం బాలుడు తప్పిపోయినట్లుగా పెందుర్తి స్టేషన్ లో తల్లిదండ్రులు ఫిర్యాదు చేసారు. శక్రవారం నాడు ఒక షెడ్డు వద్ద బాలుడు విగతజీవుడుగా కనపడటంతో తల్లిదండ్రులు,గ్రామస్థులు ఆందోళనకు గురయ్యారు. శవాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం కె.జి.హెచ్.కు తరలించారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి పోలయీసులు దర్యాప్తు చేస్తున్‌ఆనరు. బాలుడు తేజ ఒంటిపై కాటులు ఉండటంతో..పాము కరిచి వుండవొచ్చుననే అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

### అతి గతి లేని సోమశిల ఎత్తిపోతల పథకం

# అటక ఎక్కిందా?

**బద్వేలు** ప్రస్తుత ముఖ్యమంత్రి నాటి ప్రతిపక్ష నేత వైయస్ జగన్మోహన్ రెడ్డి నాడు పాదయాత్రలో భాగంగా బద్వేలు నియోజకవర్గం బద్వేలు పట్టణం నడిబొడ్డున అంబేద్కర్ విగ్రహం సర్కిల్ వద్ద సోమశిల ఎత్తిపోతల పథకానికి నిధులు కేటాయించి ఈ ప్రాంత రైతుల కళ్ళలో ఆనందం చూస్తానని ఆనాడు వేలాదిమంది సమక్షంలో ఇచ్చిన మాట ఏమైందని సిపిఐ బద్వేల్ రూరల్ కార్యదర్శి నాగదాసరి ఇమ్మానుయేలు అన్నారు శుక్రవారం ప్రెస్ మీట్ లో ఇమ్మానుయేలు మాట్లాడుతూ, కుందూఎత్తిపోతల పథకం కుదేలైందా, బ్రహ్మ సాగర్ నిండింది లేదు బద్వేలు నియోజకవర్గంలో పంటలు పండింది లేదు అని ఆయన మండిపడ్డారు.బద్వేలు నియోజకవర్గంలోని గోపవరం అట్లూరు బద్వేలు ఈ మూడు మండలాలు సుభిక్షంగా వ్యవసాయం సాగు సాగాలంటే ఈ ప్రాంతానికి కచ్చితంగా వెనుక జలాల ద్వారా ఎత్తిపోతల పథకం అవసరం అని ఎందుకంటే ఈ ప్రాంతంలో నీటి సమస్య అధికంగా ఉన్నది బద్వేల్ నుండి దాదాపు 20 కిలోమీటర్ల దూరంలో ఉన్నటువంటి వెనుక జలాలను తాగునీటి కి గాని సాగునీటికి గాని ఉపయోగించుకోలేని పరిస్థితుల్లో ఈ ప్రాంత ప్రజలు ఉండడం ఈ ప్రాంత ప్రజల యొక్క దౌర్భాగ్యం ఇదే విషయమై బద్వేలు పెద్ద చెరువుకు సోమేసుల వెనక జలాలను ఎత్తిపోతల పథకం ద్వారా తీసుకురావాలనటువంటి అంశం మీద వామపక్షాలు సోమశిల వెనక జలాల సాధన సమితి ప్రజా సంఘాలు అవిరాళంగా కృషిచేసి అనేక పోరాటాలు చేసి పాదయాత్రలు చేసి ఎటువంటి అభ్యంతరాలు లేకుండా జీవోను సాధించడం జరిగింది. అయితే అప్పటి ప్రభుత్వం నిధులను కేటాయించకపోవడం వల్ల ఆ పథకం వెనుకబడింది ఇదే విషయాన్ని జగన్ మోహన్ రెడ్డి గారు పాదయాత్ర సందర్భంగా బద్వేలుకు వచ్చినప్పుడు బద్వేలు నడిబొట్టులోని అంబేద్కర్ సాక్షిగా ఆయన ఈ విషయంపై స్పందించి 184 కోట్ల ఖర్చుతో కూడిన ఈ ప్రాజెక్టు మన ప్రభుత్వం రాగానే నిధులు కేటాయించి సంవత్సరం లోపు సోమశిల వెనుక జలాలను ఎత్తిపోతల పథకం ద్వారా పెద్ద చెరువుకు నీళ్లు మళ్లించి ఈ ప్రాంతాన్ని సుభిక్షం చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది కానీ ఆయన ముఖ్యమంత్రి పదవి అలంకరించి నాలుగు సంవత్సరాలు కావస్తున్నా ఇప్పటికీ అధి గతి లేకుండా పోవడమేంటని ఆయన అన్నారు. ఈ విషయాన్ని మళ్లీ జగన్మోహన్ రెడ్డి పునః పరిశీలించి ఈ ప్రాంతానికి సోమశిల వెనుక జలాలను ఎత్తిపోతల పథకం ద్వారా ఈ ప్రాంతాన్ని సుభిక్షం చేయాల్సిన అవసరం ఉందని అదేవిధంగా బద్వేలు జగన్మోహన్ రెడ్డి కుటుంబాన్ని ఆదరిస్తుంది కనుక ఈ ప్రాంతం పై ఆయన ప్రేమను చాటుకోవాలని వారు తెలిపారు అలా లేని ఎడల ఈ ప్రాంతంపై ఆయనకు ఏమాత్రం చిత్తశుద్ధి లేదని అనుకోవాల్సి వస్తుందన్నారు తక్షణమే ఈ విషయంపై ముఖ్యమంత్రి లు స్పందించి ఈ ప్రాంత వ్యవసాయ విషయంలో ఈ ప్రాంతానికి నీటిని అందించాల్సినటువంటి అవసరం ఉన్నదని అదేవిధంగా ఈ ప్రాంతంలో వ్యవసాయాన్ని ప్రోత్సహించిన వారవుతారని వారు పేర్కొన్నారు అన్ని ప్రాంతాలపై అభివృద్ధి సంక్షేమం జల్లులు కురిపించినటువంటి ముఖ్యమంత్రికి ఈ బద్వేల్ ప్రాంతంలో జీవో సాధించిన ఎత్తిపోతల పథకం ఎందుకు కనిపించడం లేదు ఎందుకు మరిచిపోయారు అసలు అర్థం కాని పరిస్థితి అని వారు అన్నారు వెంటనే ఈ ప్రాజెక్టుకు రూపకల్పన చేయాలని గత ప్రభుత్వంలో ఇచ్చినటువంటి జీవోను ఆధారంగా చేసుకొని నిధులు కేటాయించి అతి తక్కువ దూరం ఉన్నటువంటి నీటిని బద్వేలుకు తరలిస్తే అట్లూరు గోపవరం బద్వేలు చుట్టూ ప్రాంతాల్లో ఉన్నటువంటి దాదాపు 36 చెరువులలో నీరు నిండి ఈ ప్రాంతం వ్యవసాయంగా భూసారంగా కలకలాడుతుందని ఆ విషయాన్ని ముఖ్యమంత్రి గారు ఆలోచించి ఈ ప్రాంత ప్రజలఆకాంక్షను నెరవేర్చాల్సినటువంటి బాధ్యత ముఖ్యమంత్రి గారికి ఉందని లేనిపక్షంలో మరో ఉద్యమ కార్యచరణను ప్రకటిస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సుబ్బరాయుడు నరసింహులు చంద్ర సురేష్ పాల్గొన్నారు

## ప్రైవేట్ కళాశాలల్లో అడ్మిషన్స్ నిర్వహిస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలి

**- ఎస్.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి సగిలి రాజేంద్ర ప్రసాద్**



**బద్వేలు** బద్వేల్ పట్టణంలోని ప్రైవేట్ జూనియర్ కళాశాలలకు అడ్మిషన్స్ నిర్వహిస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయులపై జిల్లా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఎస్.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి సగిలి రాజేంద్ర ప్రసాద్ అధికారులను డిమాండ్ చేశారు. శుక్రవారం మధ్యాహ్నం వారు స్థానిక సుందరయ్య భవన్ నందు విలేఖరులతో మాట్లాడుతూ... బద్వేల్ పట్టణంలోని ప్రభుత్వ ఉపాధ్యాయులు ప్రైవేట్ జూనియర్ కళాశాలలకు అమ్ముడు పోయి ప్రైవేట్ జూనియర్ కళాశాలల్లో భాగస్వామ్యం కలిగి విద్యార్థులను ప్రైవేట్ జూనియర్ కళాశాలల్లో చేర్పిస్తూ పి.ఆర్.ఓ ల అవతారమెత్తారని వారు తెలిపారు.

ప్రభుత్వ ఉపాధ్యాయులుగా ఉంటూ విద్యార్థులను ప్రైవేట్ జూనియర్ కళాశాలల్లో చేర్పించడం దారుణమన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయులుగా ఉంటూ ప్రైవేట్ జూనియర్ కళాశాలల్లో భాగస్వామ్యం కలిగిన అధ్యాపకులపై జిల్లా విద్యాశాఖ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో అర్థం కావడం లేదన్నారు. ప్రైవేట్ జూనియర్ కళాశాలలను నిర్వహిస్తున్న ప్రవంభుత్వ ఉపాధ్యాయుల గురించి తెలిసి కూడా జిల్లా అధికారులు మామూళ్ల మత్తులో వారికి సహకరిస్తూ వారిపై చర్యలు తీసుకోకుండా కాపాడుతున్నారని వారు తెలిపారు. బద్వేల్ లో బాలికల క్యాంపస్ లేకున్నా కూడా ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు బాలికల క్యాంపస్ వుందని చెప్పి అడ్మిషన్స్ నిర్వహిస్తున్నారని వారు తెలిపారు. ప్రభుత్వ ఉపాధ్యాయులుగా ఉంటూ ప్రైవేట్ జూనియర్ కళాశాలల్లో అడ్మిషన్స్ నిర్వహిస్తున్న అధ్యాపకులపై వెంటనే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు.

### జిపిఎస్ ను ఒప్పుకోం, పాత పెన్షన్‌ను

# అమలు చేయాల్సిందే !

**- యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయ కుమార్ డిమాండ్**

**బద్వేలు** కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం (సిపిఎస్) స్థానంలో పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాల్సిందేనని, సిపిఎస్ కు బదులు జిపిఎస్ విధానాన్ని అంగీకరించే ప్రశ్నే లేదని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయ కుమార్ పేర్కొన్నారు.శుక్రవారం సాయంత్రం బద్వేల్ లోని స్థానిక మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈ సందర్భంగా మాదన విజయకుమార్ మాట్లాడుతూ సిపిఎస్ కు బదులుగా జిపిఎస్ విధానాన్ని అమలు చేసేందుకు బుధవారం రాష్ట్ర మంత్రివర్గం తీసుకున్న నిర్ణయం రాష్ట్రంలోని 13 లక్షల మంది ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆశలను నీరుగారుస్తూ ఆవేదనకు గురయ్యేలా చేసిందని పేర్కొన్నారు. సాక్షాత్తు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీనే అమలు కాకపోవడం అత్యంత బాధాకరమన్నారు. 2019 ఎన్నికల సందర్భంగా ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అప్పటి ప్రతిపక్ష హోదాలో చేపట్టిన పాదయాత్రలో, పలు బహిరంగ సభల్లో తాను అధికారంలోకొస్తే వారంలోపే సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిస్తానని ఇచ్చిన హామీ ఏమైందని ఆయన ప్రశ్నించారు. పాత పెన్షన్ పునరుద్ధరణ అంశాన్ని ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన విషయం వాస్తవం కాదా అని ఆయన నిలదీశారు. రాజకీయ పార్టీలు విశ్వసనీయతను నిలబెట్టుకోవాలని పదేపదే చెబుతున్న ముఖ్యమంత్రి, పాత పెన్షన్ పునరుద్ధరణ విషయంలో విశ్వసనీయత ఏమైందో సమాధానం చెప్పాలన్నారు. పాత పెన్షన్ పునరుద్ధరణ అంశంతో పాటు ఉద్యోగ,ఉపాధ్యాయులకు ఇచ్చిన పలు హామీలను నమ్మి జగన్మోహన్ రెడ్డి సర్కార్ అధికారంలోకి రావడానికి ఉద్యోగ, ఉపాధ్యాయులు సహకరించిన విషయం మరచిపోకూడదన్నారు. సిపిఎస్ రద్దు పై నాలుగేళ్లు కాలయాపన చేసి ఇప్పుడు కంటి తడుపు చర్యగా జిపిఎస్ విధానాన్ని అమలు చేస్తామనడం ఉద్యోగ, ఉపాధ్యాయులను మరోసారి వంచించడమేనన్నారు. పాత పెన్షన్ విధానానికి (ఓపిఎస్) గ్యారెంటీ పెన్షన్ స్కీమ్(జిపిఎస్) ప్రత్యామ్నాయం కానే కాదన్నారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీకి కట్టుబడి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరణ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సిపిఎస్, జిపిఎస్ లాంటి విధానాలను ఉద్యోగ ఉపాధ్యాయులు అంగీకరించే ప్రశ్నే లేదన్నారు. సిపిఎస్ బదులు జిపిఎస్ విధానాన్ని అమలు చేయడమంటే కొత్త సీసాలో పాత సారా పోయడం లాంటిదేనని ఆయన పేర్కొన్నారు. సిపీఎస్, జిపిఎస్ విధానాల రెండింటిలోనూ ఉద్యోగుల కాంట్రిబ్యూషన్ ఉందని, అలాగే షేర్ మార్కెట్ లాభనష్టాలతో ఉద్యోగుల పెన్షన్ ఆధారపడి ఉంటుందన్నారు. షేర్ మార్కెట్ పై ఆధారపడి వచ్చే పెన్షన్ కు సామాజిక భద్రత ఎలా ఉంటుందో ప్రభుత్వమే సమాధానం చెప్పాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కాంట్రాక్టు ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేస్తామని హామీ ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం 02-06-2014 నాటికి ఐదేళ్ల సర్వీసు పూర్తి చేసుకున్న వారిని మాత్రమే రెగ్యులర్ చేస్తామనటం ఉద్యోగులను వంచించడమేనన్నారు. ప్రభుత్వ నిర్ణయం వల్ల కస్తూర్బా పాఠశాలలు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, గురుకుల పాఠశాలల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉపాధ్యాయులకు, అధ్యాపకులకు ఎటువంటి ప్రయోజనం ఉండదని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా ఆలోచించి మంత్రివర్గ నిర్ణయాలను పునః సమీక్షించాలని , సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, కాంట్రాక్ట్ ఉద్యోగులందరినీ క్రమబద్ధీకరించాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కలిసి వచ్చే ఉద్యోగ,ఉపాధ్యాయులను కూడగట్టి ఉద్యమాలు చేపడతామని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం దిగి రాకపోతే తగు మూల్యం చెల్లించాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు.

## విద్యతోనే పిల్లలకు ఉజ్వల భవిష్యత్తు




**తుగ్గలి** ప్రస్తుత సమాజంలో విద్యతోనే పిల్లలకు మెరుగైన ఉజ్వల భవిష్యత్తు లభిస్తుందని అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్లు ప్రతాప్ రెడ్డి,కనక లక్ష్మి లు తెలియజేశారు.శుక్రవారం రోజున మండల కేంద్రమైన తుగ్గలిలో బాల కార్మికుల చట్ట పరిరక్షణలో భాగంగా ఏఎల్ఓ అధికారులు,చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు దుకాణాల యందు,హోటళ్ళ యందు మరియు తదితర వ్యాపార సముదాయాల యందు తనిఖీలను నిర్వహించి,వ్యాపార సముదాయ యజమానులకు చిన్నపిల్లలను పనుల యందు ఉంచుకోరాదని తెలియజేశారు.ఎవరైనా చిన్నపిల్లలను పనులలో ఉంచుకుంటే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ విద్యా హక్కు చట్టం పరిరక్షణలో భాగంగా పిల్లలను పనులలో కాకుండా బడులలో వదలాలని వారు తెలియజేశారు. పిల్లల చదువు కొరకు రాష్ట్ర ప్రభుత్వం జగనన్న విద్యా కానుక,అమ్మ ఒడి,మధ్యాహ్న భోజన పథకం వంటి పథకాలను ప్రవేశపెట్టి విద్యను ప్రోత్సహిస్తుందని వారు తెలియజేశారు.బాలల సంక్షేమ కార్యక్రమంలో భాగంగా జూన్ 1 నుండి 30 తేదీ వరకు ప్రత్యేక అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నట్లు వారు తెలియజేశారు. చదువుకునే వయసు గల పిల్లలను పనులలో ఉంచుకుంటే తల్లిదండ్రులపై మరియు యజమానిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని వారు తెలియజేశారు. బాలల సంక్షేమ చట్టాన్ని అతిక్రమించిన వారిపై రెండు సంవత్సరాల కారాగార శిక్షతోపాటు,50000 రూపాయల జరిమానా విధింపబడుతుందని వారు తెలియజేశారు.అదేవిధంగా షాప్ యజమానికి సంబంధించి శాశ్వతంగా లైసెన్స్ రద్దు చేయబడుతుందని వారు తెలియజేశారు. కనుక బడి ఈడు పిల్లలందరూ పాఠశాలలో చదువుకోవడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు సంజీవరెడ్డి,1908 చైల్డ్ లైన్ డిపార్ట్మెంట్ నరసింహ రాజు, నవయుగ అసోసియేషన్ ఈరన్న,ఐసిపిఎస్ నాగేశ్వరరావు, ఎన్సీఎల్పీ ఆఫీసర్ ఎస్వీ రంగారెడ్డి,తుగ్గలి పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ నరసప్ప,తుగ్గలి పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చిన్న చిత్రాలను ఆదరించండి

**- ప్రముఖ దర్శకుడు రాజ్ నరేంద్ర**




**జగిత్యాల** జగిత్యాల జిల్లాకు చెందిన యువ హీరోలు వెంకీ ఈశాన్ సందీప్ సక్సేన సాయిరాజ్ దాలియా షరీఫా స్నేహ శర్మ నటించిన బైరాన్ పల్లి చిత్రం, చిత్ర నిర్మాతగా నరేష్ వర్మ, వెంకట్ కాచర్ల దర్శకత్వంలో రూపొందించన చిత్రాన్ని ఆదరించాలని ప్రముఖ దర్శకుడు రాజ్ నరేందర్ అన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత చిన్న హీరోలు నటించిన చిత్రాలకు ఆదరణ పెరిగిందని, ప్రాంతీయ నటులను ఆదరించి ప్రోత్సాహం అందించాలని రాజ్ నరేందర్ పేర్కొన్నారు. జగిత్యాల దుర్గ థియేటర్ లో శుక్రవారం ఉదయం ఆటతో విడుదలైన బైరాన్ పల్లి చిత్రాన్ని అందరూ చూడాలని కళాశ్రీ అధినేత గుండేటి రాజు అన్నారు. ఈ సందర్భంగా థియేటర్ లో కేకు కత్తిరించి, భారీ ఎత్తున బాణా సంచా కాల్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు చంద్ర ప్రకాష్ రావు, న్యాయవాది భూసారపు శ్రీనువాసు గౌడ్, గుగ్గిళ్ల రామ్, కనపర్తి మహేష్, ఎలిగేటి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

### సమగ్ర శిక్ష ఉద్యోగుల దశల వారి

# నిరసనకు మద్దతు తెలపాలి

**- మండలంలోని ఉపాధ్యాయ సంఘాల నేతల కు వినతి పత్రం**

సమగ్ర శిక్ష ఉద్యోగుల క్రమబద్ధీకరణ, కనీస వేతన స్కేలు అమలు చేయాలని కోరుతూ చేపట్టే దశల వారి నిరసన కార్యక్రమానికి మద్దతు తెలపాలని కోరుతూ శుక్రవారం సమగ్ర శిక్ష సిబ్బంది కోరుట్ల మండలంలోని ఉపాధ్యాయ సంఘాల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులకు వినతి పత్రాలు సమర్పించారు. 2022- 23 రాష్ట్ర బడ్జెట్ సమావేశాల్లో ముఖ్యమంత్రి కేసీఆర్, ఆర్థిక మంత్రి హరీష్ రావు 2023 ఏప్రిల్ నుంచి ఒప్పంద ఉద్యోగుల క్రమబద్ధీకరణ చేస్తామని, వేతనాల పెంపు చేపడతామని ప్రకటించడం హర్షణీయమన్నారు. విద్యా శాఖలో రోస్టర్, మెరిట్, రోల్ ఆఫ్ రిజర్వేషన్ ఆధారంగా నియమితులై గత 12 సంవత్సరాలుగా విద్యాశాఖలో కీలక బాధ్యత నిర్వహిస్తూ, విద్యా వృద్ధికి కృషి చేస్తున్న తమ సేవలను గుర్తించాలని కోరారు. సమగ్ర శిక్ష లో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న సిబ్బందిని క్రమబద్ధీకరించాలని, క్రమబద్ధీకరణ ప్రక్రియ జరిగే వరకు కనీస వేతన స్కేల్ అమలు చేయాలని, జీవిత బీమా తో పాటు, రూ.10 లక్షల ఆరోగ్య భీమా వర్తింపజేయాలని కోరుతూ సమగ్ర శిక్ష ఐక్య కార్యాచరణ కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు దశల వారి నిరసన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.ఈ కార్యక్రమంలో ఎంఐఎస్ కోఆర్డినేటర్ లావణ్య, సీసీఓ రాజేశ్వర్, సిఆర్పిలు పి.గంగాధర్, దేవేందర్,కార్తిక్,జ్యోతి,మాన్విత, మెసెంజర్ శేఖర్ లు పాల్గొన్నారు.

### కుటీర పరిశ్రమలకు పెట్టింది పేరు

# సర్వవరం మామిడి తాండ్ర..

**- మాజీ వ్యవసాయ శాఖ మంత్రి ఎమ్మెల్యే కురసాల కన్నబాబు..**

**కాకినాడ** గత 80 సంవత్సరాల నుంచి సర్వవరం గ్రామం కేంద్రంగా కుటీర పరిశ్రమగా తరతరాలుగా కుటుంబ నిర్వహణ గా మామిడి తాండ్ర ప్రసిద్ధి గాంచిందని మాజీ వ్యవసాయ శాఖ మంత్రి కాకినాడ జిల్లా వైకాపా జిల్లా అధ్యక్షుడు మరియు ఎమ్మెల్యే కురసాల కన్నబాబు తెలియజేశారు. కాకినాడ రూరల్ మండలం సర్వవరం గ్రామం ఒకటవ సచివాలయం పరిధిలో రెడ్డి అర్జున్ రావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మామిడి తాండ్ర వేయు విధానాన్ని పరిశీలించడం జరిగిందని, అలాగే ఆటోనగర్ లో గల వీరేంద్ర ఫుడ్ ప్రాసెసింగ్ వినకొండ చక్ర రావు మామిడి తాండ్రని పరిశీలించడం జరిగిందని సర్వవరం మామిడి తాండ్ర రాష్ట్రాలు దేశాలలో ఎంతో ప్రసిద్ధిగాంచిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శీలం చిన్న, ఉప సర్పంచ్ పుల్ల ప్రభాకర్ రావు, పుల్ల చందర్రావు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పుల్ల చందు, భవన్నారాయణ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ పుల్లా నారాయణరావు, పుల్ల కోటి, జోకా సత్తిబాబ, పుల్ల చక్రధర్, జోకా సత్తిబాబు, ఘంటసాల సతీష్, వానపల్లి వీరబాబు, రాయుడు విజయ్, వాసన్ శెట్టి గోవిందు, గుత్తుల రవి, పుల్ల స్వాములు, రెడ్డి అర్జున్, పుల్ల మంగపతి, కార్యదర్శి సత్యనారాయణగ్రామస్తులు కార్యకర్తలు దళితులు పాల్గొన్నారు.

# స్వరాష్ట్రంలో సుపరిపాలన ..

- 33 జిల్లాలు... 74 రెవెన్యూ డివిజన్స్ ...612 మండలాలు...
- ప్రభుత్వ పరిపాలన ప్రజలకు మరింత చేరువ...
- ప్రభుత్వ పథకాలు సమర్ధవంతంగా అమలు....
- సుపరిపాలనలో ఎన్నో అవార్డులు... రివార్డులు....

**హైదరాబాద్ :** ప్రభుత్వ పరిపాలనను ప్రజలకు మరింత చేరువ చేయడం కోసం తెలంగాణ ప్రభుత్వం అత్యంత సాహసోపేతంగా పరిపాలనా సంస్కరణలు అమలు చేసింది. ఏకకాలంలోనే పరిపాలనా విభాగాల పునర్విభజన చేపట్టింది. కొత్త పరిపాలనా విభాగాలను కూడా ఏర్పాటు చేసింది.కొత్త జిల్లాల ఏర్పాటు 2016 అక్టోబర్ కు ముందు తెలంగాణలో 10 జిల్లాలుండేవి. ఒక్కో జిల్లాలో సగటున 35 లక్షలకు పైగా జనాభా ఉంది. దీనివల్ల పరిపాలన కష్టతరమయ్యేది. కొన్నిచోట్ల జిల్లా కేంద్రాలకు, కార్యాలయాలకు పోవాలంటె 200 నుంచి 250 కి.మీ.ల దూరం వుండేది. దీంతో జిల్లా కేంద్రాల అధికారులు గ్రామాలకు పోవాలన్నా, ప్రజలు జిల్లా కేంద్రాలకు వెళ్లాలన్నా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొనేవారు. జిల్లాలో కుటుంబాల సంఖ్య 10 లక్షలుండేది. దీంతో ఎవరి పరిస్థితి ఏంటో తెలుసుకోవడం అధికారులకు కష్టం అయ్యేది. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల నిర్వహణ కష్టం అయ్యేది. దీంతో అధికారులకు ప్రజల సమస్యలపై దృష్టి కేంద్రీకరించడం కష్టంగా వుండేది. ఈ సమస్యలను అధిగమించటానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జిల్లాల పునర్వ్యవస్థీకరణ చట్టం-1974 ప్రకారం తెలంగాణలో మరో 23 కొత్త జిల్లాలను ఏర్పాటు చేసి, జిల్లాల సంఖ్యను 33 వరకు పెంచింది. దీంతో చిన్న పరిపాలనా విభాగాలతో సమర్దవంతమైన పాలన జరుగుతున్నది. కొత్త జిల్లాలను 2016 అక్టోబర్ 11న ప్రారంభించారు. రెవెన్యూ డివిజన్ల సంఖ్యను 43 నుంచి 74 వరకు, మండలాల సంఖ్యను 459 నుంచి 612 వరకు, గ్రామ పంచాయతీల సంఖ్యను 12,769 వరకు పెంచింది.

## నూతన జిల్లాల ఏర్పాటుతో పరిపాలనా సౌలభ్యం

ప్రభుత్వ శాఖలన్నింటి నూతన విభాగాలను ఆ జిల్లాల్లో ప్రభుత్వం ఏర్పరిచింది. దీంతో ప్రజలు గంట సేపట్లోనే తమ జిల్లాలోని ఏ ప్రదేశానికైనా వెళ్లే అవకాశం కలిగింది. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు తీరు, పర్యవేక్షణ అధికారులకు సులువవుతున్నది. స్థానిక పరిస్థితులు, వనరులు, ప్రత్యేకతలు, ప్రజల అవసరాలు, సామాజిక స్థితిగతులపై అధికారులకు పూర్తి అవగాహన కలుగుతున్నది. స్థానిక వనరులను గుర్తించి, అభివృద్ధి నమూనాల రూపకల్పన చేయడం సులువవుతుంది. కేంద్ర ప్రభుత్వం అమలు చేసే కొన్ని కార్యక్రమాలను కూడా జిల్లా యూనిట్ గానే నిర్వహిస్తారు. దీని వల్ల ఎక్కువ జిల్లాలున్న రాష్ట్రాలకు మేలు కలుగుతుంది. కొన్ని కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలను జిల్లా కేంద్రాల్లో పెడతారు. ఒక్కో జిల్లా కలెక్టర్ పరిధిలో రెండు, మూడు లక్షల కుటుంబాలు మాత్రమే వుండడం వల్ల పేదరిక నిర్మూలన కార్యక్రమాలు చేపట్టడానికి వీలవుతున్నది. రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో ఏజన్సీ, అటవీ ప్రాంతాలు వున్నాయి. అటవీ రక్షణ, గిరిజనుల కోసం ప్రత్యేక కార్యక్రమాలు చేయడం అధికారులకు సులువవుతుంది. కొన్ని జిల్లాల్లో ఎస్సీ జనాభా ఎక్కువ వుంది. అక్కడ ఎస్సీల కోసం ప్రత్యేక కార్యక్రమాలు చేయడం జరుగుతుంది. పట్టణ ప్రాంత అవసరాలకు తగ్గ కార్యక్రమాలు చేస్తున్నారు. ముస్లిం, మైనారిటీలపై ఎక్కువ దృష్టి పెట్టడానికి వీలవుతున్నది. అటవీ శాతం తక్కువ వున్న జిల్లాల్లో పర్యావరణ సమతుల్యానికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతున్నది. ఉత్సాహవంతులైన యువ కలెక్టర్లను కొత్త జిల్లాలకు కేటాయించడంతో అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా జరుగుతున్నాయి. పోలీసు కమిషనరేట్ల పరిధి, పోలీస్టేషన్ల పరిధి తగ్గడం వల్ల నేర నియంత్రణ, నేర పరిశోధన సులువైంది. నేరం జరిగిన ప్రాంతానికి పోలీసుల త్వరగా చేరుకోగలుగుతున్నారు.

### 11న జెట్టి శేషారెడ్డి 13వ

# స్మారక రాష్ట్ర సదస్సు

**నెల్లూరు** ప్రజావైద్యులు డా జెట్టి శేషారెడ్డి స్మృతిలో ఆయన 13వ స్మారక రాష్ట్ర సదస్సు 2023, అను ఈనెల 11న, ఆదివారం ఉదయం గం.9.30లకు నెల్లూరు అపోలో ఆసుపత్రికి ఎదురుగా ఉన్న డా??శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో నిర్వహించబడుతుందని ప్రజా ఆరోగ్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎంవి రమణయ్య శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన తెలిపిన వివరాలు మేరకు ఈ సదస్సులో 2 ప్రధాన అంశాలపై ప్రముఖల ఉపన్యాసాలు ఉంటాయని తెలిపారు.ప్రముఖ రాజకీయ విశ్లేషకులు ప్రొఫెసర్ కె. నాగేశ్వర్ “జాతీయ వాదం - ప్రస్తుత పోకడలు”అంశంపై ఉపన్యసిస్తారని తెలియజేశారు.ఆంధ్రప్రదేశ్ మాజీ వైద్య ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి డా?? పి. వి. రమేష్ “ఆంధ్రప్రదేశ్ ప్రజారోగ్య వ్యవస్థ - రేపటి అవసరాలు - ప్రభుత్వ బాధ్యత” అంశంపై ప్రసంగిస్తారని తెలిపారు.

ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా మాజీ శాసనమండలి సభ్యులు విఠపు బాలసుబ్రమణ్యం పాల్గొంటారని తెలియజేశారు.డా రామచంద్రారెడ్డి ప్రజావైద్యశాల సూపరింటెండెంట్ డా బి.రాజేశ్వరరావు అధ్యక్షతన జరిగే ఈ రాష్ట్ర సదస్సును డా శేషారెడ్డి విజ్ఞాన కేంద్రం, డా రామచంద్రారెడ్డి ప్రజావైద్యశాల, ప్రజా ఆరోగ్య వేదిక, జన విజ్ఞాన వేదిక, ఎ.పి.మెడికల్ అండ్ సేల్స్ రెప్స్ యూనియన్, యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్, ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సంయుక్తంగా నిర్వహిస్తున్నాయని పేర్కొన్నారు.కావున అందరూ ఈ సదస్సులో పాల్గొని జయప్రదం చేయవలసినదిగా నిర్వాహకులు ఈ సందర్భంగా కోరారు.

ప్రజాప్రశ్న

హైదరాబాద్, శనివారం 10, జూన్ 2023

## తెలంగాణ కోవర్ట్ కథ

ఉండదమే కారణం. కాంగ్రెస్ పార్టీకి వలసలు కొత్తేమీ కాదు. అయితే వలస వచ్చిన నేతలకు పార్టీ పగ్గాలు ఇవ్వడమే సీనియర్లకు నచ్చడం లేదు. ఈ క్రమంలోనే ఆ పార్టీలో కోవర్టుల చర్చ తెరపైకి వచ్చింది. ఇక బీజేపీలోకి గతంలో వసలు ఉండేవి కావు. ఐటీవల పార్టీ పుంజుకోవడం, మోదీ, షా పార్టీని తెలంగాణలో అధికారంలోకి తేవాలని ప్రయత్నించడంతో వలసలను ప్రోత్సహిస్తున్నారు. వాస్తవానికి బీజేపీలో ఆ పార్టీ సిద్ధాంతానికి కట్టుబడి పనిచేసే నేతలే ఉంటారు. వలసలు పెరగడంతో వలసవాదులు, ఒరిజినల్ నేతల మధ్య సఖ్యత కుదరడం లేదు. ఈ క్రమంలోనే ఆ పార్టీలోనూ కోవర్టుల అంశం తెరపైకి వస్తోందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. మరి రెండు పార్టీల నేతలు కోవర్టులను ఏరిపేస్తారా లేక బీఆర్ఎస్‌తో తమ కోవర్టులను పెడతారా చూడాలి.

## 2024 ఎన్నికలకు దూరంగా ప్రియాంక గాంధీ

ఉంది. కాకపోతే సోనియా గాంధీ సందిగ్ధంలో పడినట్టు తెలుస్తోంది. ఐటీవలే పార్టీలోని కీలక నేతలందరితోనూ సోనియా సమావేశం నిర్వహించారు. అప్పుడే ప్రియాంక గాంధీ "ప్యూచర్ ప్లానింగ్" వివరించారట. ఆమె ప్రచారం చేస్తే కాంగ్రెస్‌కు చాలా ప్లస్ అవుతుందని సీనియర్ నేతలంతా ఏకగ్రీవంగా చెప్పారట. అందుకే 2024 ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉండనున్నారని సమాచారం. ఎన్నికల్లో పోటీ చేస్తే..ప్రచారంపై పూర్తి స్థాయిలో దృష్టి పెట్టడం సాధ్యం కాదని భావిస్తోంది హైకమాండ్. అయితే..కొందరు నేతలు మాత్రం "ప్రియాంక గాంధీ పోటీ చేస్తే బాగుంటుంది" అన్న అభిప్రాయం వ్యక్తం చేసినట్టు సమాచారం. యూపీ ఇన్‌ఛార్జ్ బాధ్యతల నుంచీ ఆమె తప్పుకుంటారని మరో సమాచారం. కాంగ్రెస్ గెలిచే అవకాశం ఉన్న రాష్ట్రాల్లో ఆమె భారీ ఎత్తున ప్రచారం చేయనున్నారు. అమేథీ నియోజకవర్గంపై ఏ మాత్రం ఇంట్రెస్ట్ చూపించడం లేదు కాంగ్రెస్. అంతే కాదు. అసలు అక్కడ ఏ అభ్యర్థినీ నిలబెట్టకూడదని నిర్ణయం తీసుకున్నట్టు కూడా తెలుస్తోంది. ప్రధాని అభ్యర్థిని ప్రకటించకుండా వ్యూహాత్మకంగా వ్యవహరించాలని కాంగ్రెస్ భావిస్తోంది. అలా అయితే మిత్రపక్షాలకు ఎలాంటి ఇబ్బంది ఉండదని కొందరు సలహా ఇచ్చారట.చాలా రోజులుగా ప్రియాంక గాంధీ తన క్యాంపెయినింగ్ స్టైల్ మార్చేశారు. గతంలో కన్నా చాలా వాడిగా విమర్శలు చేస్తున్నారు. మోదీ సర్కార్‌పై మండి పడుతున్నారు. గతేడాది జరిగిన గుజరాత్, హిమాచల్ ప్రదేశ్ ఎన్నికల్లో హిమాచల్‌లో కాంగ్రెస్ విజయం సాధించింది. ఆ విజయం వెనక ఉన్నది ప్రియాంక గాంధీయే అని ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. కీలక నేతలందరితోనూ కలిసి విస్తృతంగా ప్రచారం చేశారు. ప్రజల్లో ఆకట్టుకున్నారు. బీజేపీ నేతలు పదేపదే "పరివార రాజకీయాలు" అని విమర్శిస్తున్నా అందుకు తగ్గ కౌంటర్ ఇస్తూ వస్తున్నారు ప్రియాంక గాంధీ. ముఖ్యంగా ప్రధాని మోదీని టార్గెట్ చేసుకుని గట్టిగానే బదులు చెబుతున్నారు. ఆమెకు తోడు రాహుల్ గాంధీ కూడా స్వరం మార్చారు. "తగ్గేదే లేదు" అనే స్థాయిలో మోదీ సర్కార్‌పై విరుచుకు పడుతున్నారు.

## బీఆర్ఎస్ ఒక్కటే టార్గెట్

పేర్కొన్నారు.బీఆర్ఎస్‌కు వడ్డీతో సహా ఇచ్చిపడేసే సమయం వచ్చిందని, ప్రజలను పట్టించుకోని బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఇంటికి పంపిస్తామని పొంగులేటి చెప్పారు. ఉమ్మడి ఖమ్మంలో వేలాదిమంది అభిప్రాయాలు తీసుకున్నానని, వారి అభిప్రాయాలకు అనుగుణంగా నిర్ణయం ప్రకటిస్తానన్నారు. రెండు, మూడు రోజుల్లో పార్టీ పేరు, చేరే తేదీని చెబుతానని స్పష్టం చేశారు.ఖమ్మంలో ముఖ్య అనుచరులతో పొంగులేటి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఏ పార్టీలో చేరాలనే దానిపై చర్చలు జరిపారు. ఈ చర్చ అనంతరం ఏ పార్టీలో చేరాలనే దానిపై పొంగులేటి తుది నిర్ణయం తీసుకున్నారు. ఒకవైపు పొంగులేటి కీలక భేటీ, మరోవైపు నేడు ఖమ్మంలో రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ పర్యటన ఉండటంతో పొలిటికల్ హీట్ నెలకొంది. ఈ నెల 15న ఖమ్మం పార్లమెంట్ పరిధిలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా బహిరంగ సభ నిర్వహించనున్నారు. ఈ సభ ఏర్పాట్లను పరిశీలించేందుకు బండి సంజయ్ ఖమ్మంకు వచ్చారు. ఖమ్మంలో పట్టు సంపాదించేందుకు బీజేపీ ప్రయత్నాలు చేస్తోంది.

అందుకోసం జాతీయ నేతలతో భారీ సభలకు ప్లాన్ చేస్తోంది. దాదాపు లక్షమందితో అమిత్ షా సభకు నిర్వహించేందుకు కసరత్తులు చేస్తోన్నారు. ఇక ఈ నెలలో కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ లేదా ప్రియాంకగాంధీ ఖమ్మం రానున్నారని తెలుస్తోంది. ఈ సందర్భంగా నిర్వహించే బహిరంగ సభలో పొంగులేటి కాంగ్రెస్ కండువా కప్పుకుంటారని సమాచారం. పొంగులేటితో పాటు మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు, మరికొంతమంది కీలక నేతలు హస్తం గూటికి చేరనున్నారని తెలుస్తోంది. ఈ నేతల చేరికలతో రాష్ట్రంలో కాంగ్రెస్ మరింత బలపడనుంది. తమ వెంట ఇతర పార్టీల్లో అసంతృప్తిగా ఉన్న నేతలను కాంగ్రెస్‌లోకి తీసుకెళ్లేలా పొంగులేటి, జూపల్లి సంప్రదింపులు జరుపుతున్నారు. దీంతో కొంతమంది నేతలు కాంగ్రెస్‌లో చేరేందుకు ఆసక్తి చూపినట్లు వార్తలొస్తున్నాయి. రెండు నెలల క్రితం పొంగులేటి, జూపల్లిని బీఆర్ఎస్ నుంచి సస్పెండ్ చేయగా అప్పటినుంచి వారిద్దరూ భవిష్యత్ కార్యాచరణపై చర్చిస్తున్నారు. ఒక దశలో కొత్త పార్టీ పెట్టాలనే ఆలోచనకు కూడా వచ్చారు. కానీ ఆ ఆలోచనను విరమించుకున్నారు.

## ధరణి లేకపోతే ఎన్నో హత్యలు జరిగేవి

గొడవలు పడేవాళ్లని, ధరణితో భూసమస్యలు పరిష్కారం అవుతున్నాయని తెలిపారు. రైతాంగం అభివృద్ధి చెందాలని, రైతాంగం బాధలు పోవాలనే ధరణి పోర్టల్ తీసుకురావడం జరిగిందని కేసీఆర్ స్పష్టం చేశారు."ఇవాళ తెలంగాణలో భూముల ధరలు ఎలా ఉన్నాయి? మారుమూల ప్రాంతాల్లోనూ ఎకరా రూ.25 లక్షల నుంచి రూ.30 లక్షలకు తక్కువలేదు. రోడ్డు పక్కన భూములు అయితే ఎకరా రూ.50 లక్షలు పలుకుతోంది. హైవే పక్కన భూములు అయితే రూ.1 కోటి-రూ.2 కోట్ల ధర ఉంది. ఇలాంటి వేళ ధరణి పోర్టల్ లేకుంటే ఎన్ని కొట్లాటలు జరిగేవి? ఎన్ని తలకాయలు పగిలేవి? ఎన్ని గట్టు పంచాయితీలు జరిగేవి? ఉన్న భూమిని ఇంకొకరి పేరు మీద రాయడం, మంచిగా చేయమంటే లంచాలు అడగడం ధరణి రాకతో ఇవన్నీ తప్పాయి. కానీ, ధరణి ఎత్తేయాలంటున్నారు. ధరణి పోతే మళ్లీ దళారుల రాజ్యం, పైరవీకారుల రాజ్యం, డబ్బులు గుంజేవారి రాజ్యం వస్తుంది. రైతులు ఇక పొలాలు, వ్యవసాయం చుట్టూ కాకుండా న్యాయవాదులు చుట్టూ, కోర్టుల చుట్టూ తిరగాల్సి ఉంటుంది. ధరణి లేకపోతే ఇలాంటి పరిస్థితే వస్తుంది. అందుకే ధరణిని బంగాళాఖాతంలో వేయాలంటున్నవారిని ప్రజలే బంగాళాఖాతంలో కలిపేయాలి" అని సీఎం కేసీఆర్ పిలుపునిచ్చారు.పోరాడి సాధించుకున్న తెలంగాణను దేశానికి తలమానికంగా నిలిపామని, విద్యుచ్ఛక్తి వినియోగం, గ్రామ పంచాయతీలు, తలసరి ఆదాయం, మంచినీటి సరఫరా.. వంటి పథకాలను ప్రజలకు అందించే రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని కేసీఆర్ పునరుద్ఘాటించారు. రైతులకు ఉచితంగా విద్యుత్‌ను సరఫరా చేస్తోన్నామని, ఇలాంటి పథకం దేశంలో మరెక్కడా లేదని అన్నారు. రైతుబంధు కింద 60,000 కోట్లను ఖర్చు చేశామని పేర్కొన్నారు. బొగ్గు ఉత్పత్తిలో సింగరేణి టర్నోవర్‌ను 33,000 కోట్లకు పెంచుకోగలిగామని కేసీఆర్ అన్నారు. గతంలో సింగరేణికి వచ్చే లాభాలు రూ.400 కోట్ల వరకు పరిమితం అయ్యేదని, కార్మికులకు బోనస్ చాలా తక్కువగా లభించేదని గుర్తు చేశారు.

2,184 కోట్ల రూపాయలను ఈ ఏడాదే లాభాలుగా ఆర్జించామని కేసీఆర్ అన్నారు. వచ్చే దసరాకు 700 కోట్ల రూపాయల బోనస్‌ను సింగరేణి కార్మికులకు పంచబోతోన్నామని ప్రకటించారు.కేంద్ర ప్రభుత్వం సింగరేణిని ప్రైవేట్‌పరం చేయాలని ప్రయత్నిస్తోందని, దీన్ని అడ్డుకుని తీరుతామని కేసీఆర్ అన్నారు. ఈస్టర్న్ కోల్ ఫీల్డ్స్, వెస్టర్న్ కోల్ ఫీల్డ్స్ ద్వారా 300 బిలియన్ టన్నుల బొగ్గు అందుబాటులో ఉంటోందని, అలాంటి సంస్థలను కేంద్రం ప్రైవేట్ పరం చేసే కుట్ర పన్నిందని ధ్వజమెత్తారు. సింగరేణిని కాంగ్రెస్ సగం ముంచితే- బీజేపీ నిండా ముంచబోతోందని ధ్వజమెత్తారు. ఖమ్మం జిల్లాలో ఖనిజ నిల్వలు అపారంగా ఉన్నాయని, వాటితో పాటు ఇతర గనుల తవ్వకాల్లోనూ సింగరేణి సేవలను వినియోగిస్తామని కేసీఆర్ చెప్పారు. మొత్తం దేశానికే విద్యుత్‌ను సరఫరా చేసేంతటి బొగ్గు నిల్వలు ఉన్నాయని, అయినా ఆస్ట్రేలియా, ఇండనేషియా నుంచి దిగుమతి చేసుకుంటూ దేశ ప్రజల మీద మోయలేని భారాన్నికేంద్రం మోపుతోందంటూ కేసీఆర్ ఆరోపించారు. ఈ సందర్భంగా కేసీఆర్ దివ్యాంగులకు శుభవార్త చెప్పారు. ప్రతినెలా వారికి 3,116 రూపాయల మొత్తాన్ని పింఛన్‌గా అందజేస్తోన్నామని, దీన్ని మరో 1,000 రూపాయలకు పెంచుతున్నానని అన్నారు. ఇకపై ప్రతి నెలా 4,116 రూపాయల పింఛన్ ఇస్తానని ప్రకటించారు. దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఈ మాట చెప్పాలని దీన్ని సస్పెన్స్‌లో ఉంచానని పేర్కొన్నారు.

## టీ-కాంగ్రెస్ లో ఇద్దరు కొత్త ఏఐసీసీ ఇంచార్జిలు

కాంగ్రెస్ ఈ సారి దెబ్బ కొట్టాలనే పట్టుదలతో ఉంది. ఇందులో భాగంగా తెలంగాణ కాంగ్రెస్‌లో కీలక మార్పులు చేసే అవకాశాలు ఉన్నాయనే సంకేతాలను పంపించింది. తాజాగా తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్‌ని ఇద్దరు నేతలను అటాచ్ చేసింది.

పార్టీ సీనియర్ నాయకుడు మన్సూర్ అలీ ఖాన్‌ను రాష్ట్ర ఇన్‌ఛార్జ్‌కి అటాచ్ చేసింది. అలాగే కర్ణాటక కాంగ్రెస్ బాధ్యతలను పర్యవేక్షించిన పీసీ విష్ణునాథ్‌ను కూడా అదే పదవిలో అపాయింట్ చేసింది.గుజరాత్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా రాజ్యసభ సభ్యుడు శక్తిసిన్హ్ గోహిల్‌ను నియమించింది. గత ఏడాది జరిగిన గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘోర పరాజయాన్ని చవి చూసిన విషయం తెలిసిందే. పార్టీని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేయడంపై దృష్టి సారించింది. ఇందులో భాగంగా శక్తిసిన్హ్ గోహిల్‌కు పీసీసీ చీఫ్ బాధ్యతలను అప్పగించింది. ప్రస్తుతం జగదీష్ ఠాకూర్ గుజరాత్ పీసీసీ అధ్యక్షుడిగా ఉన్నారు. ఆయనను ఈ బాధ్యతల నుంచి తప్పించింది. అదే సమయంలో పుదుచ్చేరి పీసీసీ అధ్యక్షుడిగా ఎంపీ వైథిలింగం నియమితులయ్యారు. ముంబై ఆర్సీసీ అధ్యక్షురాలిగా శాసన సభ్యురాలు వర్షా గైక్వాడ్‌ను నియమించింది. గుజరాత్ పీసీసీ చీఫ్‌గా శక్తిసిన్హ్ గోహిల్‌ను నియమించినందున ఆయన స్థానంలో హర్యానా- ఢిల్లీ ఇన్‌ఛార్జ్‌గా దీపక్ బబారియాను అపాయింట్ చేసింది.

## హత్య చేసి..మ్యాన్‌హోల్‌లో పడేసి

పెళ్లవ్వగా ఇద్దరు పిల్లలు కూడా ఉన్నారు. అయితే కొద్ది నెలల క్రితం సరూర్‌నగర్‌లోని వెంకటేశ్వర కాలనీలో నివాసం ఉంటున్న అప్సర(30) అనే యువతితో పరిచయం ఏర్పడింది. ఈ పరిచయం కాస్త ప్రేమకు దారితీయడంతో యువతితో వివాహేతర సంబంధం నడుపుతున్నాడు. కొద్దిరోజులుగా తనను పెళ్లి చేసుకోవాలని పూజారిని యువతి నిలదీస్తూ వస్తోంది. దీంతో ఎలాగైనా ఆమెను వదిలించుకునేందుకు హత్యకు పాల్పడ్డాడు.సరూర్‌నగర్ నుంచి అప్సరను కారులో ఎక్కించుకుని శంషాబాద్ పరిధిలోని నర్కుడ వద్దకు సాయికృష్ణ తీసుకెళ్లాడు. అక్కడ ఆమె తలపై రాయితో బాది హత్య చేశాడు. అనంతరం అప్సర డెడ్ బాడీని కవర్‌లో కట్టి శంషాబాద్ నుంచి కారులో సరూర్‌నగర్ తీసుకొచ్చాడు. ఎవరికీ అనుమానం లేకుండా సరూర్‌నగర్‌లోని ఓ మ్యాన్‌హోల్‌లో అప్సర డెడ్ బాడీని పడేశాడు. చివరికి తనపై అనుమానం రాకుండా ఉండేందుకు ఆర్‌జీఐఏ పోలీస్ స్టేషన్‌లో సాయికృష్ణ ఫిర్యాదు చేశాడు. పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టగా సాయికృష్ణనే అప్సరను హత్య చేసినట్లు బయటపడింది. సీసీ ఫుటేజీతో పాటు అప్సర సెల్‌ఫోన్ డేటాను పోలీసులు సేకరించగా సాయికృష్ణపై అనుమానం కలిగింది. అతడిని అదుపులోకి తీసుకుని వివిధ కోణాల్లో ప్రశ్నించగా.. తానే హత్య చేసినట్లు ఒప్పుకున్నాడు. ఈనెల 3వ తేదీన హత్య చేసినట్లు పోలీసులు గుర్తించారు. పోలీసులు జేసీబీ సహాయంతో మృతదేహాన్ని మ్యాన్‌హోల్ నుంచి బయటకు తీస్తున్నారు. అప్సర హత్యపై నిందితుడు సాయికృష్ణ తండ్రి స్పందించాడు. తన కుమారుడు చాలా మంచివాడని, హత్య చేసి ఉండదని చెప్పాడు. తన కుమారుడి తప్పు చేసి ఉంటే చట్టపరంగా శిక్ష పడుతుందన్నాడు. యువతితో తమకు ఎలాంటి బంధుత్వం లేదని, యువతి గతంలో చెన్నైలో ఉండి కొన్ని సినిమాల్లో నటించిందని తెలిపాడు. సాయికృష్ణ చుట్టుపక్కల చాలా దేవాలయాల్లో పూజారిగా పనిచేస్తున్నాడని, అతడిని అందరూ గౌరవిస్తారని తండ్రి చెబుతున్నాడు. చాలామందికి సహాయం కూడా చేసేవాడని అంటున్నాడు.

## ఖమ్మంలో కమలం వికసిస్తుంది

వస్తారని చెప్పారు.రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో బహిరంగసభలు నిర్వహించబోతున్నామని బండి సంజయ్ తెలిపారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ దుకాణం బంద్ అయిందన్నారు. బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. బీజేపీ కార్యకర్తలను ప్రభుత్వం వేధిస్తోందన్నారు. రాష్ట్ర అధ్యక్షుడిగా తాను రెండుసార్లు జైలుకు వెళ్లానని చెప్పారు. ఖమ్మంలో బీఆర్ఎస్ నాయకుల అరాచకాలు ఎక్కువయ్యాయన్నారు బండి సంజయ్. కర్ణాటకలో కాంగ్రెస్ గెలిస్తే తెలంగాణలో ఉత్సవాలు చేసేందుకు కార్యకర్తలు, నాయకులు లేరని.. బీజేపీ ఎమ్మెల్సీ గెలిస్తే ప్రతి మండలంలో ఉత్సవాలు చేశారన్నారు బండి సంజయ్. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని జాకీ పెట్టి లేపినా లేవలేని పరిస్థితిలో ఉందని బండి సంజయ్ ఎద్దేవా చేశారు. ఖమ్మం ప్రజలపై బీజేపీ రాష్ట్ర, జాతీయ నాయకత్వానికి బాగా నమ్మకం ఉందన్నారు. జిల్లాలో కమలం తప్పకుండా వికసిస్తుందన్నారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్‌పై బండి సంజయ్ విమర్శలు గుప్పించారు. ఖమ్మంలో డబుల్ బెడ్రూం ఇళ్లు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. పోలీస్ సిబ్బందికి కూడా వారికి రావాల్సిన అలవెన్స్‌లు ఇవ్వడం లేదన్నారు. అప్పుల రాష్ట్రం అభివృద్ధి రాష్ట్రంగా మారాలన్నారు. ఇవాళ జన సంపర్క్ అభియాన్ కార్యక్రమం ద్వారా మోడీ తొమ్మిదేళ్ల పాలనను చేసిన అభివృద్ధిని వివరిస్తున్నట్లు చెప్పారు.

## కాంగ్రెస్ నేతలు టూరిస్టులు

కాంగ్రెస్ పార్టీ పై కవిత ట్వీట్ రూపంలో మందలించే ప్రయత్నం చేసారు. కాంగ్రెస్ పార్టీ వాస్తవాలను ఎప్పటికీ గమనించలేదని ట్వీట్ ద్వారా విమర్శించారు. సీఎం చంద్రశేఖర్ రావు నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వ పరిపాలన మోడల్ ని ఏ పార్టీ కూడా విమర్శించే నైతికత లేదని కవిత ఉద్ఘాటించారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను, కల్పిస్తున్న ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలను ప్రతి పౌరుడితో పాటు "టూరిస్టులు" కూడా ప్రశంసించిన విషయాన్ని కాంగ్రెస్ నేతలు గుర్తించుకుంటే మంచిదని హితవు పలికారు. టూరిస్టులు అంటే ఇక్కడ కాంగ్రెస్ పార్టీ జాతీయ నేతలుగా కవిత ట్వీట్ లో అభివర్ణించారు.తెలంగాణ దశాబ్ది ఉత్సవంలో భాగంగా ప్రతి నియోజకవర్గంలో పండుగ పండుగ వాతావరణం నెకొందని కల్వకుట్ల కవిత స్పష్టం చేసారు. తెలంగాణ అభివృద్ధిలో దూసుకెళ్తుంటే కాంగ్రెస్ నాయకులకు కనిపించడం లేదా అని కవిత ప్రశ్నించారు. గులాబీ పార్టీ ఏం ఒరగబెట్టింది గనక సంబరాలు చేసుకుంటున్నారని కాంగ్రెస్ నేతలు ప్రశ్నించడం విడ్డూరంగా ఉందన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఏడాది మొత్తంలో 600 కోట్ల రూపాయల విలువైన ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేసేదని, 2014 నుంచి ఇప్పటి వరకు 12 వేల కోట్ల రూపాయల విలువైన ధాన్యాన్ని కొనుగోలు చేశాము కాబట్టి ఇవాళ సంబరాలు చేసుకుంటున్నామని తేల్చిచెప్పారు. తెలంగాణ రాష్ట్రానికి అప్పుడప్పుడూ టూరిస్టుల్లాగా వచ్చే కాంగ్రెస్ నేతల మాటలు తెలంగాణ ప్రజలు అస్సలు పట్టించుకోకూడదన్నారు కవిత. కవిత చేసిన ఘాటు వ్యాఖ్యల పట్ల కాంగ్రెస్ పార్టీ ఎలాంటి కౌంటర్ ఇస్తుందో అనే అంశంపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

## 9 నెలల్లో మళ్లీ అమరావతి నిర్మాణం పరుగులు

సోషల్ మీడియా లో విస్తృత ప్రచారం కల్పించింది ఐ-టీడీపీ నే అని ప్రశంసించారు. బీసీల రక్షణ కోసం ప్రత్యేక చట్టం తెస్తామని, ప్రస్తుత పరిస్థితుల్లో బీసీలు అన్ని రకాలుగా ఇబ్బందులు పడుతున్నారని.. అభద్రతకు గపరవుతున్నారని అన్నారు. బీసీలపై దాడులు పెరుగుతున్నాయని, వారి రక్షణ కోసం ప్రత్యేక చట్టం అవసరమని అన్నారు. మంత్రులకు తనను ప్రతి రోజూ తిట్టమే పని అని, మంత్రులకు ఓ వైసీపీ ఆఫీస్ నుంచి ఓ నోట్ వస్తుందని ఆ నోట్ లో ఉన్నది ఉన్నట్లుగా చదివేస్తారని ఎద్దేవా చేశారు. అనంతరం మంత్రులపై తీవ్ర ఆరోపణలు చేశారు. అక్రమ మైనింగ్ చేసేవాడు మైనింగ్ శాఖ మంత్రి అని, సొంతూరులో పిల్ల కాల్వ తవ్వలేని వ్యక్తి ఇరిగేషన్ మంత్రి అని అన్నారు. నియోజకవర్గంలో పది ఇళ్లు కట్టలేని వాడు హౌసింగ్ మంత్రి, పెట్టుబడులు గురించి అడిగితే కోడి గుడ్డు గురించి చెప్పేవాడు పరిశ్రమల మంత్రి అని ఆరోపించారు. జగన్ కు కోర్టుల్లో అనుకూల తీర్పులు రావాలని యాగాలు చేసే వ్యక్తి దేవాదాయ శాఖ మంత్రి అన్నారు. రైతుబజార్లను తాకట్టు పెట్టేవాడు ఆర్థిక శాఖ మంత్రి, పిల్లల జీవితాలు నాశనం చేసేవాడు విద్యామంత్రి అని చంద్రబాబు మండిపడ్డారు.మేనిఫెస్టోలో ఉన్న అంశాలను ఉన్నవి ఉన్నట్లుగా అమలు చేస్తామన్నారు. మహాశక్తి పథకం ద్వారా మహిళలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టబోతున్నామని చంద్రబాబు తెలిపారు. ఏడాదికి మూడు సిలెండర్లు, ఉచిత బస్సు ప్రయాణం, తల్లికి వందనం, నెలకు రూ. 1500 వంటి పథకాలతో మహిళలకు లబ్ధి చేకూరుస్తామని స్పష్టం చేశారు. ఆడబిడ్డల జీవితాల్లో వెలుగు తేవాలనేదే తన లక్ష్యమన్నారు. నిరుద్యోగ భృతి ఇస్తామని గతంలో చెప్పి అమలు చేశామని, మళ్లీ అధికారంలోకి రాగానే నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పారు. 20 లక్షల ఉద్యోగాల కల్పన చేపడతామన్నారు. పేదలు ధనికులుగా మారడం ఇష్టం లేని వాళ్లే 'పూర్ టు రిచ్ స్కీం'ను వ్యతిరేకిస్తారని అన్నారు. పార్టీ కార్యకర్తలు చేసే ప్రచారం ఎంత ముఖ్యమో సోషల్ మీడియా వేదికగా ప్రచారం చేయడం కూడా అంతే ముఖ్యమని చంద్రబాబు వ్యాఖ్యానించారు.అమరావతి ( ఎక్కడికీ పోదని, 9 నెలల తర్వాత మళ్లీ నిర్మాణ పనులు పరుగులు పెట్టిస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు. హైదరాబాద్‌కు ధీటుగా మరో నగరాన్ని కట్టాలని సంకల్పించామన్నారు. అమరావతి కోసం రైతులు 34 వేల ఎకరాలు ఇచ్చారని తెలిపారు. టీడీపీపై విశ్వాసంతోనే 29 వేల మంది రైతులు భూములిచ్చారని, టీడీపీ వచ్చాక అమరావతిలో పనులు పరుగులు పెట్టిస్తామని ప్రకటించారు.

## 60 రోజుల్లో నిర్ణయాల అమలు

మంత్రివర్గం తీసుకున్న నిర్ణయాలను 60 రోజుల్లోగా అమలు చేయాలని అధికారులకు సీఎం ఆదేశాలు ఇచ్చారు. కొత్తగా జీపీఎస్ ను తీసుకురావడం, కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ, ప్రభుత్వంలో ఏపీవీవీపీ ఉద్యోగుల విలీనం, పీఆర్సీ కమిషన్ ఏర్పాటు సహా రాష్ట్ర కేబినెట్ ఉద్యోగుల విషయంలో తీసుకున్న నిర్ణయాలపై ఉద్యోగ సంఘాలు హర్షం వ్యక్తంచేశాయి.ఈ సందర్భంగా జగన్ భావోద్వేగానికి గురయ్యారు. ప్రభుత్వం నుంచి జరగాల్సిన మంచి ఏదైనా ఉద్యోగులకు చేస్తామని జగన్ తెలిపారు. ఉద్యోగులు అనేవారు ప్రభుత్వంలో భాగస్వాములన్నారు. ఉద్యోగులు బాగుంటేనే ప్రజలు బాగుంటారని విశ్వసించిన ప్రభుత్వం మనది అని వారితో అన్నారు. మీ మనసులో కష్టం ఉండకుండా చూడాలన్నదే మా ఉద్దేశం అని వారికి వివరించారు. అందుకే పెన్షన్ సహా కొన్ని పరిష్కారాలకోసం రెండేళ్లుగా తపనపడ్డామని జగన్ తెలిపారు. గతంలో ఎవ్వరూ కూడా ఈ సమస్యలకు పరిష్కారం చూపించడానికి తపనపడ్డ సందర్భాలు లేవని ఉద్యోగ నేతలతో జగన్ వ్యాఖ్యానించారు. ఉద్యోగులకు పరిష్కారం దొరకాలి, అంతేకాకుండా భావితరాలను కూడా దష్టిలో ఉంచుకోవాలన్నారు. దీన్ని దష్టిలో ఉంచుకుని జీపీఎస్ తీసుకువచ్చామన్నారు. రిటైర్డ్‌ఉద్యోగుల జీవన ప్రమాణాలను కూడా నిలబెట్టేదిగా జీపీఎస్ ను రూపొందించామని తెలిపారు. 62 ఏళ్లకు రిటైర్‌అయితే 82 ఏళ్లలో కూడా అదే స్థాయిలో జీవన ప్రమాణాలు ఉండాలని సీఎం జగన్ తెలిపారు. అందుకే ద్రవ్యోల్బణాన్ని దృష్టిలో ఉంచుకుని డీఆర్లు ఇచ్చేలా జీపీఎస్‌లో పొందుపరిచామని సీఎం వెల్లడించారు.ఉద్యోగులకు న్యాయం జరగాలి, మరోవైపు నడపలేని పరిస్థితులు కూడా రాకుండా ఉండాలన్నారు. సీపీఎస్లో లేనివి జీపీఎస్‌లో ఉన్నాయని, రెండేళ్ల పాటు జీపీఎస్‌పై ఆర్థికశాఖ సుదీర్ఘ కసరత్తు చేసిందని సీఎం పేర్కొన్నారు. దీని ఫలితంగానే జీపీఎస్‌ను రూపకల్పన చేశామన్నారు. కాంట్రాక్ట్‌ఉద్యోగుల క్రమబద్ధీకరణపైనా కూడా మంచి ఆలోచన చేశామన్నారు. సుప్రీంకోర్టు తీర్పులనుకూడా పరిగణలోకి తీసుకున్నట్లు జగన్ తెలిపారు. వారికి మంచి చేయాలన్న ఆలోచనతో అడుగులు ముందుకేశామన్నారు. అలాగే వైద్యవిధాన పరిషత్‌ఉద్యోగులనుకూడా ప్రభుత్వంలో విలీనం చేశామన్నారు. వారికీ మంచి పరిష్కారం చూపించే దిశగా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

## కేటీఆర్ సవాల్‌ను స్వీకరిస్తున్న

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) 2004 నుండి 2014 వరకు, 2014 నుండి ఇప్పటి వరకు జరిగిన అభివృద్ధిపై చర్చకు రావాలన్న మంత్రి కేటీఆర్ సవాల్ ను తాను స్వీకరిస్తున్నానని కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అన్నారు. నాటి కాంగ్రెస్ పదేళ్లు, ఇప్పటి బీఆర్ఎస్ దాదాపు తొమ్మిదేళ్ల కాలంలో జరిగిన అభివృద్ధిపై చర్చకు తాను సిద్ధంగా ఉన్నానని, అధికార పార్టీ నుండి కేటీఆర్, హరీశ్ రావులు సిద్ధమా? అని ప్రతి సవాల్ విసిరారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఒక్క అవకాశం ఇవ్వాలని తాను ప్రజలను కోరుతున్నానని రేవంత్ చెప్పారు. అత్యంత కీలకమైన ఐదు అంశాలతో ప్రజల వద్దకు వెళ్తామని, కీలక నేతలు అందుబాటులో ఉండే అవకాశాన్ని బట్టి బహిరంగ సభలు ఉంటాయని చెప్పారు. కర్ణాటకలో గెలిచినట్లుగా తెలంగాణలోను కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని జోస్యం చెప్పారు.2024 ఎన్నికల్లో కాంగ్రెస్ ను గెలిపించి రాహుల్ గాంధీని ప్రధానిని చేయాలన్నారు. కేంద్రంలో మోదీని, రాష్ట్రంలో కేసీఆర్ ను గద్దె దించాలంటే యూత్ కాంగ్రెస్ క్రియాశీలకంగా పని చేయాల్సి ఉంటుందన్నారు. గడీల పాలనను పునరుద్ధరించేందుకు కేసీఆర్ ధరణి పోర్టల్ ను తీసుకు వచ్చారని ఆరోపించారు. కొద్దిమంది భూస్వాముల కోసమే ధరణిని తీసుకు వచ్చారని, అధికారంలోకి వచ్చాక దీనిని తాము కచ్చితంగా రద్దు చేస్తామన్నారు. వేల ఎకరాల భూమిని బినామీలకు కట్టబెట్టారని ధ్వజమెత్తారు. అధికారుల వద్ద ఉండాల్సిన సమాచారం దళారుల చేతుల్లోకి వెళ్లిందన్నారు. ధరణి రాకముందుకు కూడా రైతు బంధు వచ్చిందని గుర్తు చేశారు. పార్టీ కోసం, ప్రజల కోసం పోరాడే వారికి భవిష్యత్తు ఉంటుందని రేవంత్ చెప్పారు. బీజేపీ దృష్టిలో డబుల్ ఇంజిన్ సర్కార్ అంటే డబుల్ ఇంజిన్ అంటే అదానీ, ప్రధాని అని ఎద్దేవా చేశారు. దేశాన్ని దోచుకోవడమే డబుల్ ఇంజిన్ సర్కారా అని నిలదీశారు. వన్ నేషన్, వన్ పార్టీ అనేది బీజేపీ రహస్య అజెండా అని ఆరోపించారు. బీజేపీ కుట్రను ఛేదించి రాష్ట్రంలో, కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలన్నారు.

### ఈనెల 10న రాష్ట్రంలోని అన్ని విద్యార్థి సంఘాలతో

## అఖిలపక్ష సమావేశం

**- తెలంగాణ రాష్ట్ర బి.సి విద్యార్థి సంఘం అధ్యక్షులు వేముల రామకృష్ణ,**

ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ వద్ద 10వ తేదీన విద్యార్థి అఖిలపక్ష సమావేశం విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర బి.సి విద్యార్థి సంఘం అధ్యక్షులు వేముల రామకృష్ణ వేముల రామకృష్ణ, పిలుపు నిచ్చారు.ఓయు లో మీడియా సమావేశం లో ఎన్ఐఎం శ్రీకాంత్ యాదవ్, సుమంత్ పిడిఎస్యు క్రాంతి, కట్ట హరీష్, మోడీ రాందేవ్,మున్నా, ఉప్పందర్, ప్రదీప్, రాము, చరణ్ ,వంశీ, ప్రవీణ్ విద్యార్థి సంఘం నాయకులతో కలిసి మాట్లాడారు.. ఈ అఖిలపక్ష సమావేశానికి రాష్ట్రంలో అన్నీ విద్యార్థి సంఘ నాయకులు పాల్గొంతున్నారని తెలిపారు.. ముఖ్య అతిధి జాతీయ బి.సి సంక్షేమ సంఘ అధ్యక్షులు, రాజ్య సభ సభ్యులు ఆర్. కృష్ణయ్య సభను ఉద్దేశించి ప్రసంగిస్తారాణి తెలిపారు.రాష్ట్రమ లో1200 మంది విద్యార్థులు అత్మబలిదానం చేసుకుంటే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని, కానీ రాష్ట్రం ఏర్పాటు తర్వాత బిఆర్ఎస్ ప్రభుత్వం విద్యా వ్యవస్థను నాశనం చేస్తుందని విమర్శించారు. కమిషన్లు వచ్చే కాళేశ్వరం ప్రాజెక్ట్, డిజైనింగ్ ఫ్లైఓవర్, స్కై ఓవర్, సీఎం క్యాంప్ ఆఫీస్, ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్, కలెక్టరేట్ భవనాలు సెక్రటేరియట్ కట్టడానికి నిధులు ఉంటాయి కానీ పేద విద్యార్థులు చదువుకోడానికి నిధులు ఉండవా అని ద్వజమెత్తారు. రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో ఫీజు రియంబర్స్ మెంట్ అమలు చేయక యాజమాన్యాలు సర్టిఫికెట్ మరియు హాల్ టికెట్లు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమం సమయం లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే ఇంటికో ఉద్యోగం వస్తుందని ప్రగాఢ బాలు పలికిన కేసీఆర్ 10 సంవత్సరాలు గడుస్తున్న ఊరికి ఒక ఉద్యోగం ఇవ్వలేదని ద్వజమెత్తారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీ సాక్షిగా మా మనుమడు ఎలాంటి భోజనం చేస్తారో అలాంటి భోజనం సంక్షేమ హాస్టల్స్ లో ఏర్పాటు చేస్తానని చెప్పిన కేసీఆర్. పెరిగిన నిత్యవసర వస్తువులకు అనుగుణంగా మిస్ చార్జీలు చెల్లించకపోవడంతో నాసిరక భోజనం సేవిస్తూ విద్యార్థులు ఫుడ్ పాయిజన్ కు గురవుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదు - సంక్షేమ కాలేజ్ హాస్టల్లో కనీస సౌకర్యాలు కల్పించకపోవడంతో పాటు చాలిచాలని అద్దభవనాలలో ఇరుకు గదిలలో ఐదుగురు ఉండాల్సిన చోట 30 నుండి 35 మంది విద్యార్థులను గొర్రెల మందలాగా, బర్రెలమందల్లాగా ఉంచుతున్నారు. రాష్ట్రం ఏర్పాట తర్వాత ప్రైవేటు విద్యాసంస్థలను పెంచి పోషిస్తున్నది. కనీసం ఈ రాష్ట్రంలో విద్య హక్కు చట్టం అమలవుతుందా? ఈ రాష్ట్రంలో 80 శాతం పైగా విద్యా సంస్థలు అధికార పార్టీ నాయకులవే. ప్రైవేటు యూనివర్సిటీ పేర్లతో రిజర్వేషన్లు తొలగించి రకరకాల కోర్సులు పెట్టి విద్యార్థుల తల్లిదండ్రులను నిలుదోపిడి చేస్తున్నాయి.

## మాగుంట రాఘవ్ మధ్యంతర బెయిల్ రద్దు

**న్యూఢిల్లీ :** ఢిల్లీ లిక్కర్ స్కాంలో మాగుంట రాఘవకు ఢిల్లీ హైకోర్టు మంజూరు చేసిన పదిహేను రోజుల మధ్యంతర బెయిల్ ను సుప్రీంకోర్టు రద్దు చేసింది. పన్నెండో తేదీన ఆయన సరెండర్ కావాలని ఆదేశించింది. తన అమ్మమ్మకు ఆరోగ్యం బాగో లేదనందున బెయిల్ కావాలని రాఘవ పిటిషన్ వేశారు. ఈ మేరకు పదిహేను రోజుల మధ్యంతర బెయిల్ ను దిగువకోర్టు ఇచ్చింది. అయితే ఈడీ వెంటనే సుప్రీంకోర్టులో పిటిషన్ వేసింది. మాగుంట రాఘవ బెయిల్ పై బయట ఉంటే సాక్షుల్ని ప్రభావితం చేస్తారని.. సాక్ష్యాల్ని తారుమారు చేస్తారని పిటిషన్ లో పేర్కొన్నారు. ఈ పిటిషన్ పై విచారణ తర్వాత సుప్రీంకోర్టు ధర్మాసనం ఈ నిర్ణయం తీసుకుంది.బెయిల్ రద్దుపై విచారణలో మాగుంట రాఘవ తరపు న్యాయవాది.. కీలక విషయాలు వెల్లడించారు. మాగుంట రాఘవ భార్య కూడా గతంలో ఆత్మహత్యాయత్నం చేసిందని చెప్పారు. అందువల్ల ఆమె కూడా రాఘవ అమ్మమ్మ ఆరోగ్యాన్ని చూసుకునే అవకాశం లేదన్నారు. అయితే.. గతంలో తన భార్య అనారోగ్యమని బెయిల్ పిటిషన్ వేశారని.. అక్కడ ఊరట లభించకపోయే సరికి అమ్మమ్మ అనారోగ్యం పేరుతో మరో పిటిషన్ దాఖలు చేశారని ఈడీ తరపు న్యాయవాదులు సుప్రీంకోర్టులో వాదించారు. ఇప్పుడు రాఘవ బెయిల్ పై విడుదలయ్యారా అని ధర్మాసనం ప్రశ్నించింది. అవునని ఆయన బెయిల్ రాగానే.. జైలు నుంచి విడుదలై.. నెల్లూరుకు వెళ్లారని లాయర్లు చెప్పారు. అందుకే పన్నెండో తేదీ లోపు సరెండ్ కావాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. మాగుంట రాఘవ ఢిల్లీ లిక్కర్ స్కాంలో కీలక పాత్ర పోషించారని ఈడీ ఆరోపిస్తోంది. బాలాజీ గ్రూపు యజమానిగా ఉన్న మాగుంట రాఘవకు... ఇండో స్పిరిట్ కంపెనీలో భాగస్వామ్యం ఉందని ఈడీ చార్జిషీట్లలో కోర్టుకి తెలిపింది. రాఘవరెడ్డిని ఈ కేసులో కీలక వ్యక్తిగా ఈడీ చూపించింది. 180 కోట్ల నేరపూరిత ఆర్థిక లావాదేవీల్లో రాఘవరెడ్డి పాత్ర ఉందని ఈడీ తెలిపింది. ఇండో స్పిరిట్ కంపెనీలో రాఘవరెడ్డిని భాగస్వామిగా చూపించింది. మరోవైపు మాగుంట ఆగ్రో ఫార్మ్స్ ప్రైవేట్ లిమిటెడ్ పేరుతో రెండు రిటైల్ జోన్స్ కూడా ఉన్నాయని ఈడీ ప్రకటించింది. మద్యం విధానంతో లబ్ధి పొందేందుకు ముడుపులు ఇచ్చారని... ముడుపులను హవాలా మార్గంలో చెల్లించారని తెలిపింది. ఇప్పటికే దాఖలు చేసిన చార్జ్ షీట్లలో వివరాలు పొందుపరచామని పేర్కొంది. సుమారు 30 మంది సాక్షుల వాంగ్మూలం కూడా నమోదు చేశామని వివరించింది. ఇండో స్పిరిట్ కంపెనీ నుంచి రాఘవ మాగుంటకు వాటా వెళ్తోందని ఈడీ చార్జిషీట్లో పెర్కొంది. ఢిల్లీ లిక్కర్ వ్యాపారంలో సౌత్ గ్రూప్ పేరిట చక్రం తిప్పడంలో పలువురు ప్రముఖులు కీలక పాత్ర పోషించారని, వ్యాపార ప్రయోజనాలు పొందడానికి అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని ఈడీ ఆరోపిస్తోంది. ఇప్పటికే దాఖలు చేసిన ఛార్జిషీట్లలో పలువురి పేర్లను ప్రధానంగా ప్రస్తావించింది. ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ను కూడా ఓ సారి ప్రశ్నించారు. పాటు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ప్రమేయం గురించి ఈడీ పలుమార్లు విచారణ జరిపింది.

## ఏళ్ల తరువాత భారత్‌లో మిస్ వరల్డ్ పోటీలు ..

**ముంబై :** 27 ఏళ్ల తరువాత అంటే దాదాపు 3 దశాబ్దాల తరువాత భారత్ మిస్ వరల్డ్ పోటీలకు ఆతిథ్యమిస్తోంది. 71వ ప్రపంచ సుందరి పోటీలు భారత్ లో వచ్చే నవంబర్ లో జరగనున్నాయని మిస్ వరల్డ్ ఆర్గనైజేషన్ చైర్ పర్సన్ సీఈవో జూలియా మోర్లీ ప్రకటించారు. ఎన్నో ప్రత్యేకతలు, విభిన్న సంస్కృతులకు నిలయమైన భారత్ లో ఈ వేడుక నిర్వహించబోతున్నందుకు ఎంతో సంతోషంగా ఉందని జూలియా మోర్లీ తెలిపారు. చివరి సారి ఇండియాలో 1996లో అంతర్జాతీయ స్థాయి అందాల పోటీలు జరిగాయి. ఆ తరువాత ఇదే భారత్ ఈ పోటీలకు ఆతిథ్యమిస్తోంది.

ఈ పోటీలకు సంబంధించి తుది తేదీలు ఇంకా ఖరారు కాపోయినప్పటికి వచ్చే నంబంర్ లో జరుగుతాయని తెలుస్తోంది. ఈ పోటీలు భారత్ లో జరుగనున్న క్రమంలో 130 దేశాల జాతీయ ఛాంపియన్లు భారతదేశంలో నెల రోజులు విడిది చేయనున్నారు. మిస్ వరల్డ్, మిస్ యూనివర్స్ పోటీలకు ప్రపంచ వ్యాప్తంగా ఎంతో క్రేజ్ ఉంది. తమ అందంతో పాటు ప్రతిభను చాటేందుకు ప్రపంచ వ్యాప్తంగా సుందరీమణులు ఎదురు చూస్తుంటారు ఈ పోటీల కోసం. ఈ పోటీలు జరిగే దేశం, వేదికపై ప్రపంచ వ్యాప్తంతో ఎంతోమంది దృష్టి పెడుతుంటారు. ఈ పోటీలను నిర్వహించే అవకాశం అన్ని దేశాలకు రాదు. కానీ 2023 మాత్రం భారత్ కు అటువంటి అవకాశం వచ్చింది. 2023 మిస్ వరల్డ్ పోటీలు ఇండియాలో జరగబోతున్నాయి.
దాదాపు మూడు దశాబ్దాల తర్వాత ఈ పోటీలను నిర్వహించే అవకాశం భారత్ కు వచ్చింది.ఈ పోటీల ప్రచారం కోసం భారత్‌కు వచ్చిన ప్రపంచ సుందరి విజేత కరోలినా బియెలావ్‌స్కా (పోలండ్) మాట్లాడుతూ.. గొప్ప ఆతిథ్యానికి, విలువలకు ప్రతిరూపమైన ఈ అందమైన దేశంలో నా కిరీటాన్ని తదుపరి విజేతకు అందించేందుకు ఉత్సుకతతో ఎదురుచూస్తున్నాను అని అన్నారు. ఈ పోటీల్లో భారత్ తరఫున ప్రాతినిధ్యం వహించనున్న మిస్ ఇండియా వరల్డ్ సినీ శెట్టి కూడా తన భావాలను పంచుకున్నారు.

# రామాయంపేటలో బంద్ ప్రశాంతం

**మెదక్** మెదక్ జిల్లా రామాయంపేటను రెవెన్యూ డివిజన్ డిమాండ్ చేస్తూ 48 బంద్కు పిలుపునిచ్చింది అఖిలపక్షం. దీంతో పట్టణంలోని వాణిజ్య వ్యాపార సంస్థలన్నీ స్వచ్ఛందంగా మూసివేశారు. రామాయంపేటను రెవెన్యూ డివిజన్ చేయాలంటూ నాలుగేళ్లుగా ఆందోళన కొనసాగిస్తున్నారు. ప్రభుత్వం నుండి ప్రకటన రాకపోవడంతో 48 గంటల బంద్కు పిలుపునిచ్చారు అఖిలపక్ష నేతలు. ప్రస్తుతం బంద్ ప్రశాంతంగా కొనసాగింది.

## ట్యాంకర్ బోల్తా..పరారీలో డ్రైవర్

**ఖమ్మం** ఖమ్మం నగరంలో ఒక ట్యాంకర్. విద్యుత్ స్తంభం ను ఢీ కొట్టి బోల్తా కొట్టింది. ట్యాంకర్ బోల్తా కొట్టే విజువల్స్ సి.సి కెమెరా లో రికార్డ్ అయ్యాయి.ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం లోని పులివెందులకు వెళ్తున్న ఏ.పి39యుఈ0022 నంబర్ గల ట్యాంకర్ మణుగూరు లో బూడిదను నింపుకొని జగ్గయ్యపేట వెళ్లేందుకు ఖమ్మం నగరం లోనుంచి వెళ్తుండగా బోనకల్ క్రాస్ రోడ్డు లోని పెట్రోల్ బంక్ వద్దకు రాగానే డ్రైవర్ నిద్ర మత్తులో ఉండి కరెంట్ స్తంభం ను ఢీ కొట్టాడు.దీంతో ఒక్కసారిగా ట్యాంకర్ బోల్తా పడింది.బోల్తా పడిన వెంటనే డ్రైవర్ అక్కడి నుండి పరారయ్యాడు. ప్రమాద సమయములో ఎవ్వరూ లేకపోవడముతో ప్రాణనష్టం తప్పింది. ట్యాంకర్ విద్యుత్ స్థంభాన్ని ఢీ కొట్టడంతో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. అలా కాకుండా పెట్రోల్ బంక్ లోకి దూసుకెళ్తే ఘోర ప్రమాదం జరిగి ఉండేది.

# చేప ప్రసాదం పంపిణీ

**హైదరాబాద్** నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో చేప ప్రసాదం పంపిణీ ని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ శుక్రవారం ప్రారంభించారు. మంత్రి మాట్లాడుతూ చేప ప్రసాదం కోసం ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది. వివిధ రాష్ట్రాల నుండి వచ్చే లక్షలాదిమంది ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా చర్యలు తీసుకున్నాం. బత్తిన హరినాథ్ గౌడ్ కుటుంబ సభ్యులు ఇచ్చే చేప ప్రసాదం పై ప్రజలకు ఎంతో నమ్మకం. కరోనా కారణంగా 3 సంవత్సరాల పాటు చేప ప్రసాదం పంపిణీ చేయలేదని అన్నారు.

## తల్వార్లు, రాడ్లతో దాడి

# ఇద్దరికి తీవ్ర గాయాలు

**రంగారెడ్డి** రాజేంద్రనగర్ సులేమాన్ నగర్ లో ఒక కుటుంబం రెచ్చిపోయింది. తల్వార్ల తో , రాడ్ల తో మరో కుటుంబ పై దాడి చేసయడంతో ఇద్దరు యువకులు తీవ్రంగా గాయపడ్డారు. అడ్డు వచ్చిన వారి పై దాడి జరిగింది. ఇద్దరిలో అందులో ఒకరి పరిస్థితి విషమం గావుంది. తల్వార్లతో, రాడ్ల తో విచక్షణారహితంగా దాడి చేసిన కుటుంబం, జోలికి వస్తే చంపుతామని బెదిరింపులకు దిగింది. గాయపడిని వారిని హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. మేకలు తమ కార్లు పై ఎక్కి పాడు చేస్తున్నాయి. వాటిని ఓ స్థలంలో కట్టుకొండి అన్న పాపానికి దాడి జరిగింది. బాధితులు అత్తాపూర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# అర్ధరాత్రి బీజేపీ నేత అరెస్టు

**మేడ్చల్** మల్కాజిగిరి లో గురువారం అర్ధరాత్రి అల్వాల్ పోలీసులు హల్చల్ చేసారు. బిజెపి యువ మోర్చా నాయకుడు పక శివ ఇంటికి అర్ధరాత్రి చేరుకున్న అల్వాల్ పోలీసులు, శివను అరెస్ట్ చేయడానికి పోలీసులు ప్రయత్నం చేసారు. మల్కాజిగిరిలో జరగనున్న టీం సాయి ఆధ్వర్యంలో నిర్వహించే స్పోర్ట్స్ ఉత్సవ్ ఆపే ప్రయత్నం అని టీం సాయి సభ్యులు చెబుతున్నారు. పోలీసులు తీరును బీజేవైఎం జాతీయ కోశాధికారి పి.ఎం సాయి ప్రసాద్ మరియు స్థానిక యువ మోర్చా నాయకులు ఖండించారు.

## కేధార్ నాథ్ లో సిద్దిపేట వాసి అన్నదాన కార్యక్రమం

**సిద్ది పేట** సిద్దిపేటకు చెందిన చికోటి మధుసూదన్ కేదార్నాథ్లో అన్నదాన సత్రం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేదార్నాథ్ భక్తులు అనేక రాష్ట్రాల నుండి వచ్చిన వారికి మన తెలంగాణ వారు రోజుకి 6000 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు ఈ కమిటీ చైర్మన్ చిక్కటి మధుసూదన్ మాట్లాడుతూ ఎంతమంది భక్తులు వచ్చినా వారికి భోజనం ఏర్పాటు చేస్తానని ఆయన ఆయన చెప్పడం జరిగింది భక్తులు ఎంతోమంది ఈ భోజనం చేసిన వారు చాలా బాగుందని వారు చెప్పారు.

## 31అధిక వేగంతో అదుపు తప్పిన టెంపో ట్రావెలర్

**తిరుమల** గత నెల రోజుల్లో 4,5 సార్లు వరుస ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో టీటీడీ నివారణ చర్యలు చేపట్టకపోవడంపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. తాజాగా తిరుమల మొదటి ఘాట్ రోడ్ లో అదుపు తప్పిన ట్రావెలర్ వేగంగా దూసుకెళ్లింది. రుపతి నుంచి వెళ్తున్న సమయంలో ఈ ప్రమాదం జరిగింది. అందులో ప్రయాణిస్తున్న వ్యక్తులు క్షేమంగా బయటపడడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. సిబ్బంది ఇప్పటికైనా టీటీడీ అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రజలు కోరుతున్నారు.

## 32టిడ్కో ఫ్లాట్ల ప్రారంభోత్సవం వాయిదాపై మాజీ ఎమ్మెల్యే రావి ఆగ్రహం

గుడివాడ
గుడివాలో టిడ్కో ఫ్లాట్ల ప్రారంభోత్వం వాయిదా పడడంపై మాజీ ఎమ్మెలయే రావి వెంకటేశ్వరరావు మండిపడ్డారు. పేద ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్నా కొడాలి నాని, వైసిపి ప్రభుత్వానికి, పేదల ఉసురు తగులుతుంది.

నాలుగేళ్లుగా కళ్ళు కాయలు కాసెలా ఎదురుచూస్తున్న పేదలను ఇంత మోసం చేస్తారా. చిటీ పాటల మాదిరి ఫ్లాట్ల ప్రారంభోత్సవాన్ని ఒకటోసారి ,రెండోసారి , మూడోసారి అంటూ వాయిదాలు వేస్తున్నారు. నేనెంత చెబితే జగన్ కు అంతే అంటూ సొల్లు కబుర్లు చెప్పే కొడాలి నాని ఇప్పుడేం సమాధానం చెబుతాడని అన్నారు. టిడిపి హయాంలో 80శాతం పూర్తి చేసిన ఇళ్లను ఇప్పటికీ ఇవ్వలేకపోతున్నారు. అధికారులు మోసపోవద్దు....వ్యవస్థను అనుసరించాలి. చంద్రబాబు కష్టం, వెంకయ్య నాయుడు సహకారంతో ఇంత పెద్ద ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తి చేసుకుంది. మా కష్టం నాశనం అవుతుందని రోజు మొత్తుకుంటున్న, చివరికి జరిగిందెంటి. ప్రజలు ఇప్పటికైనా వాస్తవాలను గ్రహించండి. 9నెలలు ఓపిక పడితే, సీఎం హోదాలో చంద్రబాబు చేతుల మీదుగా ఫ్లాట్లను అప్పగిస్తామని అన్నారు.

## దొంగ ఓట్లతో గెలవాలని

# వైసిపి వ్యూహం

**బొబ్బిలి** విజయనగరం జిల్లా బొబ్బిలి లో నియోజకవర్గస్థాయి టీడీపీ ముఖ్య నేతల సమావేశం జరిగింది. సమావేశంలో పార్టీ నేత, బొబ్బిలి నియోజకవర్గ ఇన్చార్జ్ బేబీ నాయన మాట్లాడుతూ అధికారం చేజిక్కించుకోవడం కోసం దొంగ ఓట్లతో గెలవాలని వైసిపి వ్యూహం వేస్తున్నారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో ఎలాగైనా సరే డబ్బులు వెదజల్లి దొంగ ఓట్లతో అధికారంలోకి రావడానికి వైసిపి అన్ని రకాల ఎత్తు గోడలను వేస్తుందని అన్నారు. ఇందులో భాగంగా నియోజకవర్గాలకు డబ్బులు చేరిపోయాయయని అన్నారు.

టిడిపికి చెందిన ఓటర్ల పేర్లను తొలగించడం లేదా వేరే బూతులోకి మార్చడం వారికి చెందిన దొంగ ఓట్లు చేర్చడం వైసీపీకి వెన్నతో పెట్టే విద్య అని బేబీ నాయన అన్నారు రాబోయే తరాల వారికి చంద్రబాబు నాయుడు ని సీఎం చేయడం చారిత్రక అవసరం అన్నారు ఇటీవల ప్రకటించిన మేనిఫెస్టో అద్భుతమని దీనిని ప్రజల్లోకి తీసుకువెళ్లి విస్తృత చర్చ తీసుకురావాలన్నారు వైసీపీ ప్రభుత్వంలో ఇరిగేషన్ వ్యవస్థ పూర్తిగా కుదేలు అయిందని రైతులకు తీరని నష్టం జరిగిందని ఎత్తీ పోతల పథకాలను ముట్టుకోలేదని ఎమ్మెల్యేలకు అడిగే ధైర్యం స్వేచ్ఛ లేదని బేబీ నాయన అన్నారు ఉద్యోగాలు అడిగిన కార్మికులపై అక్రమ కేసులు బనాయించి జైల్లో పెట్టారన్నారు. టిడిపి నుంచి పోటీ చేసి ఓడిపోయిన సర్పంచులు చాలా అదృష్టవంతులని గెలిచిన అన్ని రకాల సర్పంచులు నిధులు లేక ఏ పని చేయలేక దిక్కులు చూస్తున్నారన్నారు.

# ఉద్యోగులు ప్రభుత్వంలో భాగస్వాములు

**అమరావతి** ఉద్యోగ సంఘాల నేతలతో సీఎం జగన్ మాట్లాడారు.
సీఎం మాట్లాడుతూ ఉద్యోగులకు ఎంతవీలైతే అంత మంచి చేయడానికి ఈ ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధమే. జీపీఎస్కోసం రెండేళ్లుగా కసరత్తు చేశాం. ఉద్యోగులు ప్రభుత్వంలో భాగస్వాములు, వారు బాగుంటేనే ప్రజలు బాగుంటారని అన్నారు.

# మహిళ దళ కమాండర్ అరెస్టు

**భద్రాద్రి కొత్తగూడెం** పోలీసులు తనిఖీలలో మావోయిస్ట్ పార్టీకి చెందిన పామేడు ఎల్ఓఎస్ కమాండర్ దొరికిపోయింది. శుక్రవారం నాడు తాలిపేరు డ్యాం వద్ద చర్ల పోలీసులు, 141 సిఆర్పిఎఫ్ బెటాలియన్ సిబ్బంది సంయుక్తంగా వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో దళ కమాండర్ కొట్టా బుజ్జి అలియాస్ కమల అలియాస్ ఏలక్ష్మి ని పట్టుకున్నారు. కొట్టా బుజ్జిది చత్తీస్గడ్ రాష్ట్రం, బీజాపూర్ జిల్లా, భూపాలపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని చర్పల్లి గ్రామం. ఈమెకు 15 సంవత్సరాల వయసు ఉన్నప్పుడు 2008 లో మావోయిస్టు మాధవి తన గార్డుగా ఈమెను రిక్రూట్ చేసుకోవడం. జరిగింది. అప్పటినుంచి వివిధ హోదాల్లో పనిచేస్తూ 2015వ సంవత్సరంలో పామేడుఎల్ఓఎస్ ా కమాండర్ గా పనిచేయడం ప్రారంభించింది. బుజ్జి నుంచి పేలుడు పధార్థాలు, ఇతర సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు. బుజ్జి పామేడ్, కిస్టారం, ఉసూర్, బాసగూడ, తర్రెం పోలీస్ స్టేషన్ల పరిధిలో మరియు తెలంగాణలో చర్ల, దుమ్ముగూడెం పోలీస్ స్టేషన్ల పరిధిలో పలు విధ్వంసకర ఘటనలలో పాల్గొనట్లు పోలీసులు వెల్లడంచారు. కూంబింగ్ నిర్వహిస్తున్న పోలీసులపై దాడులు, సిఆర్పిఎఫ్ క్యాంపులపై తుపాకులతో దాడు లు చేసిన ఘటనలతో పాటు, ఆదీవాసీలను ఇంఫార్మెర్ల నెపంతో హతమార్చిన పలు ఘటనలలో ఈమె కీలకంగా వ్యవహరించిందని పోలీసులు వెల్లడించారు. బుజ్జి పై తెలంగాణ, ఛత్తీస్ ఘడ్ రాష్ట్రాల్లో పలు కేసులు నమోదయ్యాయి.

# విద్యుత్ షాక్ తో యువకుడు మృతి

**అన్నమయ్య** బి కొత్తకోట పోలీసు పరిధిలో ఒక యువకుడు విద్యుత్ షాక్ తో మృతిచెందాడు. మృతుడు పిటిఎం మండలం టి. సదుం కు చెందిన తలారి జయచంద్ర(28). ఇంటి ఆవరణంలోని అల్లనేరేడు కాయల కోయడానికి వెళ్లి ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కు గురయ్యాడు. గమనించిన స్థానికులు హుటాహుటిన బి.కొత్తకోట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే జయచంద్ర మార్గమధ్యంలోనే మృతి చెందాడు. బి.కొత్తకోట పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

## ఇక డాక్టర్ కాకాణి గోవర్ధన రెడ్డి విజయవంతంగా పీహెచ్డీ వైవా ప్రజెంటేషన్

**– ధ్రువీకరణ పత్రం అందజేసిన విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జిఎం సుందరవల్లి**



**తిరుపతి** వెంకటాచలం మండలం కాకుటూరులోని శ్రీ విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో పీహెచ్డీ రీసెర్చ్ లో భాగంగా పంచాయతీరాజ్ వ్యవస్థలో మార్పులు, నూతన సంస్కరణలపై అధ్యయనం చేసి, పీహెచ్డీ నివేదిక (వైవా) ను యూనివర్సిటీ అధ్యాపకులు, విద్యార్థుల సమక్షంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన రెడ్డి సమర్పించారు. కమిటీ సభ్యులు, మంత్రి ప్రజెంటేషన్ ను అభినందించి, డాక్టరేట్ కు సిఫార్సు చేసారు. పీహెచ్డీ పూర్తి చేసేందుకు తనకు సహకరించిన యూనివర్సిటీ అధ్యాపకులు, సిబ్బంది అందరికీ మంత్రి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## వైఎస్సార్ పైనుంచి వచ్చి ప్రచారం చేసినా గుడివాడ గొట్టంగాడు గెలవలేదు

**– కేశినేని వ్యాఖ్యలపై బుద్దా వెంకన్న ఫైర్**



**అమరావతి :** వైఎస్ వివేకా హత్య కేసులో ఎంపీ అవినాష్ రెడ్డి బెయిల్ రద్దు అంశం ఇవాళ సుప్రీంకోర్టులో ఉన్నందుకే ఏపీ సీఎం జగన్మోహన్ రెడ్డి అర్ధాంతరంగా గుడివాడ పర్యటన రద్దు చేసుకున్నారని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్దా వెంకన్న విమర్శించారు. ఈ సారి వైఎస్సార్ పైనుంచి వచ్చి ప్రచారం చేసినా గుడివాడ గొట్టంగాడు గెలవలేడన్నారు. జగన్మోహన్ రెడ్డికి ఇది అర్థమవటంతో ఇక గుడివాడ పర్యటన అనవసరం అనుకున్నారన్నారు.

## శరద్ పవార్‌ను చంపుతామంటూ

# బెదిరింపులు మెసేజ్



**ముంబై :** మరాఠా దిగ్గజ నాయకుడు, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శరద్ పవార్ ను చంపుతామంటూ బెదిరింపులు వచ్చాయి. వాట్సాప్‌లో తనకు ఈ మెసేజ్ వచ్చినట్టు శరద్ పవార్ కుమార్తె, ఎన్సీపీ ఎంపీ సుప్రియా సూలే చెప్పారు. ఆ విషయమై సుప్రియ, పలువురు ఎన్సీపీ నేతలు ముంబై పోలీసు కమిషనర్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. అగంతకులపై చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.సుప్రియా సూలే మీడియాతో ఈ విషయం వివరిస్తూ, పవార్‌ను బెదరిస్తూ వాట్సాప్‌లో తనకు మెసేజ్ వచ్చిందని, పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు వచ్చానని చెప్పారు. ఈ విషయంలో మహారాష్ట్ర హోం మంత్రి, కేంద్ర హోం మంత్రి సత్వరం చర్యలు తీసుకోవాలన్నారు. ఇలాంటి నీచ రాజకీయాలను వెంటనే ఆపాలని ఆమె డిమాండ్ చేశారు.సంజయ్ రైత్, సునీల్ రౌత్‌కు కూడా కాగా, ఉద్ధవ్ థాకరే వర్గం ఎంపీ సంజయ్ రౌత్, ఆయన సోదరుడు సునీల్ రౌత్‌కు కూడా గురువారం బెదిరింపు ఫోన్లు వచ్చాయి. మీడియా ముందు మాట్లాడవద్దంటూ తమకు బెదరింపు కాల్స్ వచ్చినట్టు ఉద్ధవ్ థాక్రే వర్గం ఎమ్మెల్యే సునీల్ రౌత్ తెలిపారు. దీనిపై ముంబై పోలీస్ కమిషనర్, రాష్ట్ర హోం మంత్రికి ఫిర్యాదు చేసినట్టు ఆయన చెప్పారు.

## మంత్రి గంగులకు తప్పిన పడవ ప్రమాదం

**కరీంనగర్** మంత్రి , కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ పడవ ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. సకాలంలో అప్రమత్తమైన భద్రతా సిబ్బంది ఆయనని రక్షించారు. తెలంగాణ టర్న్ 10 వేడుకల్లో భాగంగా నదుల పూజ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సరస్సు వద్ద ఆయన ప్రయాణిస్తున్న పడవ మునిగింది.

# అన్ని రాజకీయ పక్షాలతో కలిపి అడ్డుకుంటాం

**– టిడిపి నేత కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి**

**నెల్లూరు** నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని కల్లూరుపల్లి చెరువులో గ్రావెల్ తవ్వకాలు చేస్తే అన్ని రాజకీయ పార్టీలతో కలిసి అడ్డుకుంటామని టిడిపి నేత కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన చెరువు వద్ద మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వ అధికారులు ఇచ్చిన అనుమతి పత్రంలో సరైన వివరాలను లేవని కనీసం సర్వే నెంబర్లు, ఏ ప్రాంతానికి గ్రావెల్ తరలిస్తున్నారు. ఎక్కడ తవ్వకోవాలి అనే విషయాలు లేవన్నారు. గతంలో గ్రావెల్ గుంటలలో పడి పలువురు మృతి చెందారని ఆయన గుర్తు చేశారు. ఇచ్చిన అనుమతులను వెంటనే రద్దు చేయాలని లేకపోతే పెద్ద ఎత్తున పోరాటం తప్పదని హెచ్చరించారు

## తుక్కుగూడ మున్సిపాలిటీలో గొర్రెల పంపిణీ



**రంగారెడ్డి** మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపల్ పరిధిలోని 6,7,8 వార్డులో పల్లు అభివృద్ధి పనులకు మంత్రి సబితా ఇంద్రారెడ్డి శుక్రవారం శంకుస్థాపన చేసారు. స్ట్రీట్ లైట్ ను ప్రారంభించారు. మంఖాల్ లో గొర్రెల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.మంత్రి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ కులాని వర్గాన్ని ఎన్నుకొని ఎవరు ఏ పని చేసుకుంటున్నారు వారి కుటుంబానికి అసరా చేసుకుంటారని ఆలోచించి కుటుంబ సర్వే చేయించ్చారని అన్నారు. 28 లక్షల మందిలో 12 లక్షల మంది వివిధ రకాల పశువులు గొర్రెలు సాగుతున్నారని అన్నారు. గొర్రెల బీమా అనే పథకాన్ని సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టారు. యాదవులు అందరూ గొర్రెల పెంచుకుంటారు. కాబట్టి వాళ్లకు ప్రభుత్వపరంగా ఎంతోకొంత సాయం చేయాలని మొదటి విడతలు 3 లక్షల మందికి గొర్రెలు ఇవ్వడం జరిగిందని అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మిగిలిన వారికి కూడా గొర్రెలను ఇవ్వాలని రెండో విడత గొర్రెల పంపిణీ మొదలుపెట్టడం జరిగిందని అన్నారు మన రాష్ట్రంలో మాంసం ఇతర రాష్ట్రాల నుండి దిగుమతి అయ్యేదాని తెలంగాణలో సీఎం కేసీఆర్ వచ్చిన తర్వాత మాంసం ఉత్పత్తి బాగా పెరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో చైర్మన్ వైస్ చైర్మన్ కౌన్సిలర్స్ కమిషనర్, ఎంఆర్ఓ, పశుసంవర్ధక శాఖ అధికారులు, బి ఆర్ ఎస్ నాయకులు,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## పదవికే విరమణ... పెదవులకు కాదు

**గుంటూరు :** గుంటూరు ఆర్వీఆర్ జేసీ ఇంజనీరింగ్ కళాశాల ఎనిమిదవ గ్రాడ్యుయేషన్ డే వేడుకలకు మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని మాజీ ఉపరాష్ట్ర పతి వెంకయ్య నాయుడు ప్రారంభించారు. ఈ నేపథ్యంలో వెంకయ్య నాయుడు మాట్లాడుతూ.. యువతను మేల్కొల్పడం నాకు ఇష్టమైన పని ఆయన వ్యాఖ్యానించారు. ప్రజలతో గడపడం నాకు ఇష్టమని ఆయన పేర్కొన్నారు. పదవికి విరమణ ఇచ్చాను కానీ మాట్లాడే పెదవులకు విరమణ లేదని ఆయన అన్నారు. అంతేకాకుండా.. విద్యావిధానాన్ని భారతీయకరణ చేయాలని ఆయన వ్యాఖ్యానించారు. ప్రపంచంలో యువ శక్తి ఎక్కువగా ఉన్న దేశం మనదని ఆయన అన్నారు.పురుషులతో పాటు స్త్రీ లు పోటీ ప్రపంచంలో దూసుకు వెళ్తున్నారని ఆయన కొనియాడారు. ప్రపంచంలో వస్తున్న మార్పులతో ఉపాధి అవకాశాల తో పాటు పోటీ తత్వం, సవాళ్లు కూడా పెరుగుతున్నాయని ఆయన అన్నారు. యువత క్రమశిక్షణ, కష్టపడే తత్వం, కలుపుగోలుగా ఉండటం అలవరుచుకోవాలని ఆయన అన్నారు. పాశ్చాత్య ధోరణి మన దేశానికి, యువతకు మంచిది కాదని, భారతీయ ఆహారపు అలవాట్లు అలవర్చుకోవాలని ఆయన అన్నారు. యోగను యువత జీవితంలో భాగం కావాలన్నారు. యోగా మతానికి సంబంధించిన అంశం కాదు ప్రపంచం ఆచరిస్తున్న ఆరోగ్య మంత్రం అని ఆయన అన్నారు.

## టీఎస్ పీఎస్సీ లీకేజ్ పై సిట్ చార్జీషీట్...

**హైదరాబాద్ :** టీఎస్‌పీఎస్సీ ప్రశ్నపత్రాల లీకేజీ కేసులో సిట్ అధికారులు నాంపల్లి కోర్టులో ఛార్జ్‌షీట్ దాఖలు చేశారు. ఈ కేసులో ఇప్పటివరకు 49 మందిని సిట్ అధికారులు అరెస్టు చేయగా.. వీరిలో 16మంది మధ్యవర్తులుగా ఉన్నట్లు దర్యాప్తులో తేలింది. ఏఈఈ ప్రశ్నపత్రం లీకైన తర్వాత 13 మందికి, డీఏవో పేపర్ 8మందికి, గ్రూప్-1 ప్రిలిమ్స్ నలుగురికి చేరినట్లు సిట్ అధికారులు గుర్తించారు.ఈ కేసులో ఇప్పటివరకు రూ.1.63 కోట్ల లావాదేవీలు జరిగినట్లు విచారణలో తేలినట్లు సిట్ చార్జిషీట్‌లో పేర్కొంది. ఇప్పటికే నిందితులకు సంబంధించిన ఖాతా వివరాలు, చేతుల మారిన నగదు వివరాలను అధికారులు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. మరికొంత మందిని అరెస్టు చేయాలని భావిస్తున్నట్లు చెప్పారు.అరెస్ట్ అయిన వారిలో ఇందులో 15 మంది నిందితులు బెయిల్‌పై బయటకు వచ్చారు. ప్రధాన నిందితుడు ప్రవీణ్, రాజశేఖర్ రెడ్డితో పాటు మిగతా నిందితులంతా జైల్లోనే ఉన్నారు. ఇదిలా ఉంటే పూల రమేష్ అరెస్ట్‌తో ప్రశ్నాపత్రాల లీకేజీ కేసు కొత్త మలుపు తిరిగింది. పూల రమేషే హైటెక్ మాస్ కాపీయింగ్ చేయించినట్లుగా గుర్తించారు. ఏఈ ప్రశ్నాపత్రాన్ని దాదాపు 80 మందికి పూల రమేష్ విక్రయించాడు. ఇతని నుంచి రాబట్టిన కీలక సమాచారంతో అరెస్ట్‌ల సంఖ్య మరింత పెరిగే అవకాశ ఉంది.మే 7వ తేదీన కోర్టు అనుమతితో కస్టడీకి తీసుకున్న విద్యుత్ శాఖ డీఈ రమేష్ రెడ్డిని సిట్ అధికారులు విచారిస్తున్నారు. ఈ క్రమంలోనే నిందితుడు షాకింగ్ విషయాలు చెప్పినట్లు తెలుస్తోంది. డీఈ రమేష్ ద్వారా ఓ మాజీ ఎంపీటీసీ కూతురు కూడా ఏఈఈ సివిల్, జనరల్ నాలెడ్జ్ పరీక్ష రాసినట్లు వెల్లడి అయింది. రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఈ కేసులో దర్యాప్తు వేగాన్ని పెంచిన సిట్ అధికారులు ఇటీవల వరంగల్ జిల్లా విద్యుత్ శాఖలో డీఈగా పని చేస్తున్న రమేష్ ను అరెస్ట్ చేసిన విషయం అందరికీ తెలిసిందే. అయితే విచారణలో ఏఈఈ సివిల్, జనరల్ నాలెడ్జ్, డీఏఓ పరీక్షల ప్రశ్నాపత్రాలను 40 మందికి ఇవ్వడంతోపాటు హైటెక్ పద్ధతిలో మాస్ కాపీయింగ్ చేయించినట్లు తేలింది. ఈ క్రమంలోనే డీఈ రమేష్ ను విచారిస్తే మరిన్ని విషయాలు వెలుగులోకి వస్తాయని సిట్ అధికారులు నాంపల్లి కోర్టు అనుమతితో అతడిని ఆదివారం కస్టడీకి తీసుకున్నారు. విచారణలో కరీంనగర్ జిల్లా బొమ్మకల్ మండలానికి చెందిన మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ కూతురు రమేష్ ద్వారా ఏఈఈ సివిల్, జనరల్ నాలెడ్జ్ పరీక్ష రాసినట్లు తేలింది. శ్రీనివాస్ ను కిలిసిన రమేష్ 75 లక్షలకు ఒప్పందం చేసుకున్నట్లు వెల్లడి అయింది. ఈక్రమంలోనే ఆ ఎంపీటీసీ కూతురు పరీక్ష రాయగా... ఎలక్ట్రానిక్ డివైజ్ ద్వారా ఆమెకు రమేష్ జవాబులు చేర వేసినట్లు తెలిసింది. ఈ ఘటనలో ఎంపీటీసీతో పాటు ఆయన కూతురును కూడా విచారించేందుకు అధికారులు సిద్ధం అవుతున్నారు. ఇలా ఇప్పటి వరకు విచారణలో మొత్తం 80 మందికి డీఈ రమేష్ ప్రశ్నాపత్రాలు అమ్మినట్లు గుర్తించారు.

## 2 నుంచి ఇంటర్ సప్లిమెంటరీ

**హైదరాబాద్ :** తెలంగాణలో జూన్ 12 నుంచి ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ పరీక్షలకు మొత్తం 4,12,325 మంది పరీక్షలకు హాజరుకానున్నారు. వీరిలో ప్రథమ సంవత్సరం నుంచి 2,70,583 మంది, ద్వితీయ సంవత్సరం నుంచి 1,41,742 మంది విద్యార్థులు హాజరుకానున్నారు. పరీక్షల కోసం రాష్ట్రవ్యాప్తంగా 933 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. పరీక్షలకు సంబంధించిన హాల్‌టికెట్లను ఇంటర్‌బోర్డు అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు. ఇంటర్ జనరల్, ఒకేషనల్ విద్యార్థులు సప్లిమెంటరీ పరీక్షల హాల్‌టిక్కెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. విద్యార్థులు తమ పదోతరగతి హాల్‌టికెట్ నెంబర్ లేదా పాత హాల్‌టికెట్ నెంబర్ లేదా రూల్ నెంబర్, పుట్టిన తేదీ వివరాలు నమోదుచేసి హాల్‌టికెట్ పొందవచ్చు. హాల్‌టికెట్లలో ఏమైనా తప్పులుంటే సంబంధిత కళాశాలల ప్రిన్సిపాళ్ల దృష్టికి తీసుకెళ్లి సరిచేసుకోవచ్చు.

**ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షల షెడ్యూలు ఇదే..:** ఈ ఏడాది జులై 12 నుంచి 20 వరకు ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలను నిర్వహించనున్నారు. ముందుగా నిర్ణయించిన షెడ్యూలు ప్రకారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు మొదటి సంవత్సరం విద్యార్థులకు, మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు సెకండియర్ విద్యార్థులకు పరీక్షలు నిర్వహించనున్నారు.

**ఇంటర్ ఫస్టియర్ పరీక్షల షెడ్యూలు..** - జూన్ 12 (సోమవారం) లాంగ్వేజ్ పేపర్ -1 - జూన్ 13 (మంగళవారం) ఇంగ్లిష్ - జూన్ 14 (బుధవారం) మ్యాథ్స్-1(ఎ), బోటనీ, పొలిటికల్ సైన్స్ - జూన్ 15 (గురువారం) మ్యాథ్స్-1(బి), జువాలజీ, హిస్టరీ - జూన్ 16 (శుక్రవారం) ఫిజిక్స్, ఎకానమిక్స్ -జూన్ 17 (శనివారం) కెమిస్ట్రీ, కామర్స్ -జూన్ 19 (సోమవారం) పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, బ్రిడ్జి కోర్సు మ్యాథ్స్(బైపీసీ స్టూడెంట్స్ కోసం) -జూన్ 20 (మంగళవారం) మోడ్రన్ లాంగ్వేజ్, జియోగ్రఫ ఇంటర్ సెకండియర్ పరీక్షల షెడ్యూలు.. - జూన్ 12 (సోమవారం) లాంగ్వేజ్ పేపర్ -2 - జూన్ 13 (మంగళవారం) ఇంగ్లిష్-2 - జూన్ 14 (బుధవారం) మ్యాథ్స్-2(ఎ), బోటనీ, పొలిటికల్ సైన్స్ - జూన్ 15 (గురువారం) మ్యాథ్స్-2(బి), జువాలజీ, హిస్టరీ - జూన్ 16 (శుక్రవారం) ఫిజిక్స్, ఎకానమిక్స్ - జూన్ 17 (శనివారం) కెమిస్ట్రీ, కామర్స్ -జూన్ 19 (సోమవారం) పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, బ్రిడ్జి కోర్సు మ్యాథ్స్(బైపీసీ స్టూడెంట్స్ కోసం) - జూన్ 20 (మంగళవారం) మోడ్రన్ లాంగ్వేజ్, జియోగ్రఫీ

## నకిలీ పత్తి విత్తనాలు స్వాధీనం..

# పది మంది అరెస్టు



**రంగారెడ్డి** సైబరాబాద్ పోలీసులు నకిలీ విత్తనాల గుట్టు రట్టు చేసారు. మేడ్చల్, రాజేంద్రనగర్ ఎస్వోటీ బృందాలు, వ్యవసాయ శాఖ అధికారులు సంయుక్తంగా దాడులు జరిపి 3.35 టన్నుల నకిలీ పత్తి విత్తనాలను స్వాధీనం చేసుకున్నారు. పది మంది నిందితులను అదుపులోకి తీసుకున్నారు. నకిలీవిత్తనాల విలువ దాదాపు 95 లక్షలనుంటుందని సైబరాబాద్ సీపీ స్టీఫెన్ రవీంద్ర వెల్లడించారు.

## విత్తనాల దుకాణాలపై తనిఖీలు

**వరంగల్** నకిలీ విత్తనాలు విక్రయిస్తే కేసులు నమోదు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని జేడీఏ ఉషాదయాళ్ హెచ్చరించారు. లైసెన్స్ ఉన్న షాపుల్లోనే విత్తనాలు కొనుగోలు చేయాలని సూచించారు. నకిలీవిత్తనాల సమాచారం మేరకు శుక్రవారం వ్యవసాయ, పోలీస్ శాఖ సంయుక్తంగా వరంగల్ నగరంలోని ఎరువులు, విత్తన దుకాణాల్లో తనిఖీలు నిర్వహించారు. షాపుల్లో అందుబాటులో ఉన్న పత్తి, మొక్కజొన్న, మిర్చి, ఇతర పంటల విత్తనాల ప్యాకెట్ల, పురుగు మందులను పరిశీలించారు.

## వివిధ పార్టీల నాయకుల ముందస్తు అరెస్ట్...



**కమాన్ పూర్** రామగుండం పారిశ్రామిక ప్రాంతమైన ఎనిమిదవ కాలనీ కి చెందిన వివిధ పార్టీల నాయకులను గోదావరిఖని టూ టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. శుక్ర వారం ఉదయం రాష్ట్ర ముఖ్యమంత్రి మంచిర్యాల పర్యటన సందర్భంగా పెద్దపల్లిజిల్లా లోని.8వ కాలనీ వివిద వామపక్షఁ ,కాంగ్రెస్ బీజేపీ పార్టీ లకు చెందిన నాయకులను తెల్లవారుజామున గోదావరిఖని 2టౌన్ పోలీసులు అరెస్టు చేయడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజాస్వామ్య లో స్వేచ్ఛ లేకుండా ప్రతిపక్ష పార్టీలను రాష్ట్రప్రభుత్వం అరెస్ట్ చేస్తున్న తీరును ప్రజలు గమనించాలని మనవి చేస్తున్నాము రాష్ట్ర ముఖ్యమంత్రి తప్పులు కప్పిపుచ్చుకునేందుకే ముందస్తు అరెస్టు లు చెపిస్తున్నారు అని అన్నారు.కాబట్టి,రాబోయే రోజుల్లో బి ఆర్ ఎస్ ప్రభుత్వం కు ప్రజలు బుద్ధిచెపాలని మనవిచేస్తున్నాము ఈ కార్యక్రమంలో ,కాంగ్రెస్, బిజెపి సీపీఐ, ఐ ఎఫ్ టి యు, నాయకులు గుండేటి రాజేశ్ మందల కిషన్ రెడ్డి,, ముకిరి రాజు,దాసరి శ్రీనివాస్, దేవనపల్లి చక్రపాణి,లక్కెట్టి ప్రకాష్,బుర్ర తిరుపతి,బందు అశోక్,అరెస్టు చేయడం జరిగినది.

## స్ఫూర్తిదాయక వార్తలతో ప్రేరణ చేయాలి

**- జిల్లా ప్రిన్సిపల్ సెషన్ జడ్జి హేమంత్ కుమార్**

**పెద్దపల్లి** స్ఫూర్తిదాయక వార్తలతో సమాజానికి ప్రేరణ చేయాలని జిల్లా ప్రిన్సిపల్ స్టేషన్ జడ్జి హేమంత్ కుమార్ అన్నారు. జిల్లా కోర్టు ఆవరణలో జడ్జి హేమంత్ కుమార్ విలేకరులతో మాట్లాడుతూ రాజీమార్గంలో సమస్యలను పరిష్కరించుకోనేందుకు ఈనెల 10న నేషనల్ లోక్ అదాలత్ ను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. పూర్వపు మానవ సంబంధాలను మెరుగుపరిచేం దుకు న్యాయస్థానాల ద్వారా లోక్ అదాలత్ లను నిర్వహిస్తున్నామని ఈ అవకాశాన్ని ప్రతి కక్షిదారులు వినియోగించుకొని, రాజీమార్గంలో సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ నేషనల్ లోక్ అదాలత్ లను జిల్లాలోని ప్రతి కోర్టు ఆవరణలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 వరకు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. సమాజంలో మంచి, చెడు రెండు ఉంటాయని వాటిలో మంచిని మాత్రమే స్వీకరించాలని ఆయన సూచించారు. ప్రతి సమస్య పరిష్కారం కోసం కింది కోర్టు నుంచి పై కోర్టు, పై కోర్టు నుంచి హైకోర్టు ఆపై సుప్రీంకోర్టు వరకు కక్షిదారుల కోరిక మేరకు న్యాయవాదులు వాదనలు సాగిస్తారని, ఐతే దీనివల్ల సమయం, డబ్బు వృధా అవుతుందని గ్రహించాలని అన్నారు. కోర్ట్ అధికారులు నిర్వహిస్తున్న నేషనల్ లోక్ అదాలత్ ద్వారా రాజీ మార్గంలో సమస్యల పరిష్కరించుకొని కక్షలు లేని మానవ సంబంధాలు పెంపొందించుకోవాలని జడ్జి సూచించారు.

## ప్రేమ పేరుతో మోసం

# కట్నం కోసం మరో యువతితో పెళ్లి

**భద్రాద్రి కొత్తగూడెం** ఆసిఫాబాద్ జిల్లా రెబ్బన మండలం గొల్లెట్ కి చెందిన తేజశ్రీ అనే అమ్మాయి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం గౌతంపూర్ గ్రామానికి చెందిన కిషోర్ అనే వ్యక్తి కి వరుసకి మేన మరదలు అవుతుంది .

తేజశ్రీని, కిషోర్ ప్రేమించాను పెళ్లి చేసుకుంటాను అని నమ్మించి శారీరకంగా వాడుకున్నాడు . కట్నం కోసం ఆశపడి వేరే అమ్మాయితో పెళ్లి కి సిద్ధపడ్డాడు. వేరే అమ్మాయి తో ఈ నెల 10 వ తారీకు న కిషోర్ పెళ్లి విషయం తెలుసుకున్న తేజశ్రీ, తనకు న్యాయం చేయాలంటూ కిషోర్ ఎంటి ముందు బైఠాయించింది . గుండారపు శిరీష, హెచ్చార్సీ సంఘ సభ్యులు తేజశ్రీ కు మద్దతుగా నిలిచారు.

## ఇసుక లారీ ఢీకొని నూతన దంపతులు మృతి



**మహబూబాబాద్** అతివేగం ఓ నూతన దంపతుల ప్రాణాలు తీసిన ఘటన మరిపెడ మండల పరిధిలో చోటుచేసుకుంది.మరిపెడ పోలీసుల వివరాల ప్రకారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం తానంచెర్ల గ్రామ పరిధిలోని పెట్రోల్ బంకు సమీపంలో హైదరాబాదు నుండి మండల కేంద్రానికి యమహా బైక్ పై వస్తున్న తునగరి.నారాయణ(27) అతని భార్య అంజలి(22)లను ఎదురుగా వస్తున్న ఖాళీ ఇసుక లారీ ఢీకొనడంతో స్పాట్లోనే భార్యాభర్తలిద్దరూ చనిపోయారు. ఇదిలా ఉండగా అంజలికి గత రెండు నెలల క్రితం వివాహం జరగడం భర్త హైదరాబాదులో సాఫ్ట్వేర్ ఉద్యోగిగా పని చేస్తూ ఉండటం అత్తగారింటికి వస్తున్న క్రమంలో ఈ ప్రమాదం జరగడంతో బంధువులు మునిగిపోయారు. ఇసుక వ్యాపారంతో లారీలు ఇస్తారు వేగంగా వెళుతూ ఉండడం పలుమార్లు ప్రమాదాలు జరుగుతూ ఉండడం ప్రజలు ప్రాణాలు పోవడంతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## పాలకుర్తిలో మంత్రి ఎర్రబెల్లి విస్తృత పర్యటన

**వరంగల్** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకల్లో భాగంగా శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న ఉత్సవాలు పాలకుర్తి నియోజకవర్గం లో ఘనంగా జరిగాయి. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఈ సందర్భంగా నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటిస్తున్నారు. తెలంగాణ సంక్షేమ రంగంలో సాధించిన ప్రగతిని ప్రజలకు వివరిస్తూ ప్రజలను చైతన్యం చేస్తున్నారు.
వరంగల్ జిల్లా, పాలకుర్తి నియోజకవర్గం రాయపర్తి లో తెలంగాణ అవతరణ దశాబ్ది వేడుకల్లో భాగంగా తెలంగాణ సంక్షేమ సంబురాలు జరిగాయి. ఈ సందర్భంగా రాయపర్తి మండలంలోని లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, శాదీ ముబారక్, గొర్రెలు, వివిధ కుల వృత్తుల వారికి ఆర్థిక సాయాన్ని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అందచేశారు. అనంతరం మహబూబాబాద్ జిల్లా, పాలకుర్తి నియోజకవర్గం తొర్రూరులో తెలంగాణ అవతరణ దశాబ్ది వేడుకల్లో భాగంగా తెలంగాణ సంక్షేమ సంబురాలు...

ఈ సందర్భంగా తొర్రూరు, పెద్ద వంగర మండలాల లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, శాదీ ముబారక్, గొర్రెలు, వివిధ కుల వృత్తుల వారికి ఆర్థిక సాయాన్ని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అందచేశారు. అలాగే తొర్రూరు లో జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, డబుల్ బెడ్ రూం ఇండ్ల పట్టాలు అందచేశారు. ఆ తర్వాత జనగామ జిల్లా, పాలకుర్తి నియోజకవర్గం పాలకుర్తిలో తెలంగాణ అవతరణ దశాబ్ది వేడుకల్లో భాగంగా తెలంగాణ సంక్షేమ సంబురాలు... ఈ సందర్భంగా పాలకుర్తి, కొడకండ్ల, దేవరుప్పుల మండలాల లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, శాదీ ముబారక్, గొర్రెలు, వివిధ కుల వృత్తుల వారికి ఆర్థిక సాయాన్ని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అందచేశారు. ఈ కార్యక్రమాల్లో ఆయా జిల్లాల కలెక్టర్లు, అడిషనల్ కలెక్టర్లు, ఆయా శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం సీఎం కెసిఆర్ నాయకత్వంలో అభివృద్ధి సంక్షేమాలను సమంగా అమలు చేస్తూ, రాష్ట్రాన్ని దేశానికి ఆదర్శంగా మార్చింది అన్నారు. మన రాష్ట్రం, నియోజకవర్గం లో అమలు అవుతున్నన్ని పథకాలు దేశంలో ఎక్కడా అమలు కావడం లేదన్నారు. సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తూ, ఆయా పథకాలను ప్రజలకు వివరించారు.

## ప్రభుత్వ వ్యతిరేక ఓట్లు చీలనివ్వం

**- సీఎం రమేష్**


**విశాఖపట్నం** బీజేపీ పాత్ర ఉండే ప్రభుత్వం ఏపీలో త్వరలో వస్తుందని ఆ పార్టీ ఎంపీ సీఎం రమేష్ కీలక వ్యాఖ్యలు చేశారు.

శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. అమిత్ షా తో చాలా మంది నేతలు భేటీ అవుతారని.. అమిత్ షా చంద్రబాబు భేటీపై ఇరువురు నేతలే చెబితే బాగుం టుందన్నారు. పొత్తులు గురించి కేంద్ర నాయకత్వం నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. పొత్తు లపై సరైన సమయంలో సరైన నిర్ణయం కేంద్రం నాయకత్వం తీసుకుంటుందన్నారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలనివ్వమని అన్నారు. ఈ నెల 11 విశాఖలో రైల్వే గ్రౌండ్లో అమిత్ షా బహిరంగ సభ ఉంటుందని మోదీ 9 ఏళ్ల పాలనలో సాధించిన విజయాలు అమిత్ షా వివరిస్తారని చెప్పారు. భారత్లో శరవేగంగా రోడ్లు, పోర్ట్, ఎయిర్ పోర్ట్ రైల్వే అభివృద్ధి చెందాయన్నారు. రేపు తిరుపతిలో బహిరంగ సభను నిర్వహిస్తున్నామని.. జేపీ నడ్డా ఈ సభలో పాల్గొంటారని అన్నారు. విశాఖలో అమిత్ షా బహిరంగ సభ పార్టీపరంగా జరుగుతుందన్నారు. విశాఖలో పార్టీ ఆధ్వర్యంలో జరుగుతున్న సభ.. జనసేనను పిలవలేదని ఎంపీ సీఎం రమేష్ పేర్కొన్నారు.

## విద్యార్థులలో దేశభక్తిని పెంపొందించడానికి భారతదేశము నా మాతృభూమి అనే జాతీయ ప్రతిజ్ఞ రచించిన మహనీయుడు

**- పైడిమర్రి వెంకటసుబ్బారావు**

**-నేడు అయిన జయంతి**




భారతదేశంలోని విద్యార్థుల్లోనూ దేశభక్తిని పెంపొందించడానికి భారతదేశము నా మాతృభూమి అనే భారత జాతీయ ప్రతిజ్ఞ రచించిన రచయిత, బహుభాషావేత్త పైడిమర్రి వెంకటసుబ్బారావు. ఈయన 1916, జూన్ 10న పైడిమర్రి రాంబాయమ్మ, వెంకవూటామయ్య దంపతులకు నల్లగొండ కేంద్రానికి అతి సమీపంలో ఉండే అన్నెపర్తిలో జన్మించారు. విద్యాభ్యాసం మొత్తం అన్నెపర్తి, నల్లగొండలోనే సాగింది. తెలుగు, సంస్కృతం, హిందీ, ఇంగ్లీష్, అరబిక్ భాషల్లో నిష్ణాతులు.హైదరాబాద్ రాష్ట్రంలోనే ట్రెజరీ విభాగంలో ప్రభుత్వోద్యోగం సంపాదించారు. ఆ తర్వాత ఆంధ్రప్రదేశ్ ఏర్పడ్డాక ఖమ్మం, నిజామాబాద్, నెల్లూరు, విశాఖపట్నం, నల్లగొండ జిల్లాల్లో పనిచేశారు.ఆయన 1962 లో విశాఖపట్నం ట్రెజరీ అధికారిగా ఉన్నపుడు ఈ ప్రతిజ్ఞ తయారు చేశాడు. భారత్-చైనా యుద్ధం జరుగుతున్న సమయమది. ఆ యుద్ధం పూర్తయిన తర్వాత చైనా ప్రభుత్వం ఓ నిర్ణయం తీసుకుంది. తమ దేశ ప్రజల్లో ప్రాథమిక దశ నుంచే దేశభక్తి భావం నూరిపోయాలని..! ఆ మేరకు ప్రత్యేకంగా కొన్ని దేశభక్తి గేయాలను రాయించి, పాఠశాల విద్యార్థులతో చదివించడం మొదలుపెట్టింది.అప్పటికే విదేశీ భాషల్లో ప్రావీణ్యం ఉన్న పైడిమర్రి ఈ విషయం గుర్తించాడు. మన దేశ విద్యార్థుల్లోనూ దేశభక్తిని పెంపొందించడానికి గేయాలుంటే బాగుంటుందని భావించాడు. పలు రచనలు చేసిన అనుభవంతో ఆ ఆలోచనకు రూపమివ్వడం మొదలుపెట్టాడు. ప్రతిజ్ఞకు పదాలు కూర్చాడు. విశాఖ సాహితీ మిత్రుడు తెన్నేటి విశ్వనాథంతో చర్చించాడు. 'వారి శ్రేయోభివృద్ధులే నా ఆనందానికి మూలము' అన్న వాక్యాన్ని అదనంగా చేర్చాడు. అంతాబాగానే ఉంది కానీ, దాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి.. పాఠ్యపుస్తకాల్లో చేర్చడం ఎలా అని ఆలోచించారు.అది కాసు బ్రహ్మానందరెడ్డి ప్రభుత్వం. అప్పటి విద్యాశాఖ మంత్రి విజయనగరం రాజాగా పేరుగాంచిన పీవీజీ రాజు. ఆయన సాహితీవేత్త కావడం వారికి కలిసొచ్చింది. తేన్నేటి సాయంతో ప్రతిజ్ఞను పీవీజీ రాజు దృష్టికి తీసుకెళ్లాడు. దాని విలువను, అవసరాన్ని వివరించి ఓ ప్రతిని అందజేశారు. 1964లో బెంగుళూరులో ప్రముఖ న్యాయనిపుణుడు మహ్మద్ కరీం చాగ్లా అధ్యక్షతన కేంద్రీయ విద్యా సలహామండలి సమావేశం జరిపినపుడు జాతీయ ప్రతిజ్ఞగా స్వీకరించారు. తరువాత దీన్ని అన్ని భాషల్లోకి అనువాదం చేయించి 1965 జనవరి 26 నుంచి దేశమంతటా చదువుతున్నారు.పైడిమర్రి రాసిన ప్రతిజ్ఞలో కాలానుగుణంగా కొన్ని స్వల్ప మార్పులు మాత్రం జరిగాయి. గ్రాంథికంలో కొన్ని పదాల స్థానంలో వాడుక భాష వాడారు. ఇతర భాషల్లోకి అనువదించి 1963 నుంచి దేశ ప్రతిజ్ఞగా అమలులోకి వచ్చింది.ఉద్యోగ విరమణ అనంతరం 1988 ఆగష్టు 13 న ఆయన అనారోగ్యంతో తుదిశ్వాస విడిచారు. పాఠ్య పుస్తకాలలో ప్రచురిస్తున్న ప్రతిజ్ఞకు పైడిమర్రి వెంకటసుబ్బారావు పేరును ముద్రించాలని తెలంగాణ విద్యావంతుల వేదిక 2014 నవంబరు 27న రాష్ట్రపతికి, ప్రధానమంత్రికి, రాష్ట్ర గవర్నర్‌కు తెలంగాణ సీఎం కెసీఆర్ కు విజ్ఞప్తి చేయగా, 2015-16 విద్యాసంవత్సరం నుంచి కేంద్ర, రాష్ట్ర స్థాయిల్లో అన్ని భాషల్లో అన్ని ప్రభుత్వ పాఠ్యపుస్తకాలలో జాతీయ ప్రతిజ్ఞతో పాటు రచయిత పైడిమర్రి వెంకట సుబ్బారావు పేరును ముద్రిస్తున్నారు. అంతేకాకుండా తెలంగాణ ప్రభుత్వం 5వ తరగతి తెలుగు పుస్తకం అట్ట వెనుక భాగం లోపలి పేజీలో పైడిమర్రి వెంకట సుబ్బారావు జీవిత చరిత్రను ముద్రించి విశేష ప్రాచుర్యం కల్పించి గౌరవించింది. ఆయన రచించిన భారత జాతీయ ప్రతిజ్ఞ మరోసారి మనము చదువుదాము.....భారతదేశం నా మాతృభూమి.

భారతీయులందరూ నా సహోదరులు. నేను నా దేశాన్ని ప్రేమిస్తున్నాను.సుసంపన్నమైన, బహువిధమైన నాదేశ వారసత్వసంపద నాకు గర్వకారణం.దీనికి అర్హత పొందడానికి సర్వదా నేను కృషి చేస్తాను. నా తల్లిదండ్రుల్ని, ఉపాధ్యాయుల్ని, పెద్దలందర్నీ గౌరవిస్తాను. ప్రతివారితోను మర్యాదగా నడచుకొంటాను. నా దేశం పట్ల, నా ప్రజల పట్ల సేవానిరతితో ఉంటానని ప్రతిజ్ఞ చేస్తున్నాను. వారి శ్రేయోభివృద్ధులే నా ఆనందానికి మూలం.

## శంషాబాద్ పరిధిలో మహిళను

# హత్య చేసిన పూజారి





**రంగారెడ్డి** శంషాబాద్ లో ఒక మహిళ హత్యకు గురయింది. ఆమెతో వివాహేతర సంబంధం పెట్టుకున్న పూజారే మహిళను హత్య చేసినట్లు పోలీసులు నిర్ధారించారు. తనను పెళ్లి చేసుకోవాలని ఒత్తిడి చేయడంతో మహిళను పూజారీ హత్య చేసాడు. నిందితుడఇకి ఇదివరకే పూజారికి వివాహమై ఇద్దరు పిల్లలు వున్నారు. తాజాగా ఆమెను కారులో ఎక్కించుకొని వచ్చి శంషాబాద్ పరిధిలోని నర్కుడ వద్ద తలపై రాయితో మోది హత్య చేసాడు. అనంతరం మహిళా మృతదేహాన్ని కవర్ లో కట్టి కారులో తీసుకెళ్లి సరూర్ నగర్ లోనే మ్యాన్ హోల్ లో పడేసాడు. ఆ తర్వాత ఏమి ఎరగనట్లు మహిళ కనిపించడం లేదని ఆర్ జి ఐ ఏ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టి అసలు విషయాలు బయటకు రాబట్టారు. మూడు రోజుల క్రితం మహిళ ను హత్య చేసిన పూజారి వెల్లడించాడు. నిందితుడు వెంకట సాయి సూర్య కృష్ణ, మృతురాలి పేరు అప్సర.

## ట్యాంకర్ ను ఢీకొన్న ఆర్టీసీ బస్సు..

# 20 మందికి గాయాలు

**నల్గొండ** నల్గొండ జిల్లా నార్కట్ పల్లి మండలం ఏపీ లింగోటం శివారులో జాతీయ రహదారిపై చెట్లకు నీళ్లు పోస్తున్న వాటర్ ట్యాంకర్ ను ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. బస్సులో ప్రయాణిస్తున్న 20 మందికి గాయాలు అయ్యాయి. అందులో నలుగురు పరిస్థితి విషమంగా వుంది. క్షతగాత్రులను నార్కట్ పల్లి కామినేని హాస్పిటల్ కు తరలించారు. కోదాడ డిపోకు చెందిన బస్సు హైదరాబాద్ నుండి కోదాడకు వెళుతుండగా ఘటన జరిగింది. ప్రమాద సమయంలో బస్ లో 43 ప్రయాణికులు ప్రయాణిస్తున్నారు

## ప్రజల కష్టాలెరిగిన ప్రజా పాలకుడు కెసిఆర్

**- కేసీఆర్ పాలనలో కులవృత్తులకు పూర్వ వైభవం**

**- బడుగులకు బాసటగా రూ.లక్ష ఆర్థికసాయం: మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి**

**నిర్మల్ :** తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత సీఎం కేసీఆర్ రాష్ట్రంలో కుల వృత్తులకు పూర్వ వైభవాన్ని తీసుకొస్తున్నారని అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నిర్మల్ పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్ లో జరిగిన సంక్షేమ సంబురాలు కార్యక్రమంలో మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఇంటికీ ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాలు అందుతున్నాయని, సంక్షేమ ఫలాలు పొందని ఇల్లు లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలులో దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు. రైతులకు రైతుబంధు, రైతుభీమా, రైతు భరోసా వంటి పథకాల రూపంలో ఆర్థిక సాయం అందజేస్తోందని వివరించారు. అలాగే దళితులకు దళిత బంధు అందజేస్తోందన్నారు. 2014 కు ముందు అచేతనంగా మారిన కుల వృత్తులకు జీవం పోసింది సీఎం కేసీఆర్ నే అన్నారు. కుల వృత్తిదారులను ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. అందులో భాగంగానే నేటి నుంచి కులవృత్తుల కుటుంబానికి లక్ష రూపాయల ఆర్థిక సాయాన్ని సీయం కేసీఆర్ ఇవాళ ప్రారంభిస్తున్నారని తెలిపారు. వెనుకబడిన సామాజికవర్గాల్లోని చేతి వృత్తులు, కులవృత్తులు నిర్వహించే మేదరి, కమ్మరి, రజక, నాయి బ్రాహ్మణ, విశ్వ బ్రాహ్మణుల అభ్యున్నతికి ఈ పథకం ఎంతగానో దోహదపడుతుందని, దీన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు. గత ప్రభుత్వాలు కంటి తుడుపుగా ఇచ్చిన రెండువందల రూపాయల పింఛన్ను ఆసరా కింద రూ. 2,016, దివ్యాంగులకు రూ. 3,016 పెంచడం ప్రజల కష్టాలెరిగిన ప్రజా పాలకుడు కెసిఆర్తోనే సాధ్యమైందని పేర్కొన్నారు. బీడీ కార్మికులకు, ఒంటరి మహిళలకు,ఫైలేరియా బాధితులకు, డయాలసిస్ రోగులకు సైతం రూ. 2,016 పింఛన్ ప్రతి నెలా ఠంచన్ గా అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణయేనని స్పష్టం చేశారు. కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, కేసీఆర్ కిట్, రైతు బంధు, రైతు బీమా అమలు చేస్తున్నామన్నారు. చేపల పంపిణీ, గొర్రెల పంపిణీ వంటి పథకాలతో చేతి వృత్తులకు, కుల వృత్తులకు భరోసా కల్పిస్తున్నదని సీయం కేసీఆర్ సర్కార్ అని వివరించారు.

## కవి సమ్మేళనాన్ని ఘనంగా పండుగలా నిర్వహించాలి

**- అదనపు కలెక్టర్ కలెక్టర్ దివాకర**



**జయశంకర్ భూపాలపల్లి** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఈనెల 11న కోటగుళ్ల ప్రాంగణంలో నిర్వహించే కవి సమ్మేళనాన్ని ఘనంగా పండుగలా నిర్వహించాలని అదనపు కలెక్టర్ దివాకర అన్నారు. శుక్రవారం ఉదయం ఆలయ ప్రాంగణంలో జిల్లా మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 11న సాయంత్రం నిర్వహించే ఈ కార్యక్రమానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా



అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదేశించారు. అనంతరం ఏర్పాట్లను పర్యవేక్షించారు.సమీక్ష సమావేశం అనంతరం ఆయన స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ అర్చకులు నరేష్ ఆయనకు తీర్థప్రసాదాలను ఆశీర్వచనాలను అందజేసి ఘనంగా సన్మానించారు.ఈ సమావేశంలో జడ్పీ సీఈవో విజయలక్ష్మి డి పి ఆర్ ఓ వి శ్రీధర్ సిపిఓ సామ్యూల్ డిపిఓ ఆశాలత మత్స్యశాఖ అధికారి అవినాష్ ఇది ఎస్సీ కార్పొరేషన్ వెంకటేశ్వర్లు డిప్యూటీ సీఈవో రఘువరన్ జిల్లా యూత్ అండ్ స్పోర్ట్స్ అధికారి సునీత ఎంపీడీవో అరుంధతి ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు..



# తెలుగులో భారీ చాన్స్ కొట్టేసిన పూజా హెగ్డే..

## ఈ సారైనా బాంబే బ్యూటీకి కలిసి వస్తుందా?

మొన్నటి వరకు సౌత్ ఇండియాలో స్టార్ హీరోయిన్ అంటే టక్కున గుర్తొచ్చే పేరు పూజా హెగ్డే. ఆమె సినిమా చేసిందంటే కోట్లు కొల్లగొట్టడం ఖాయం అనే మాట కూడా అప్పట్లో వినిపించింది. స్టార్ హీరోలు సైతం ఏరి కోరి పూజానే కావాలన్నారంటే ఆమె ఎంత లక్కీ చార్మో అర్థం చేసుకోవచ్చు. అయితే అదంతా రెండేళ్ల కిందటి ముచ్చట. గత రెండేళ్లుగా పూజా సినీ కెరీర్ చూసుకుంటే ఒక్క హిట్ కూడా లేదు. 'మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచ్‌లర్' తర్వాత పూజా నటించిన 6 సినిమాలు పెవీలియన్ బాట పట్టాయి. సౌత్‌లో ఫ్లాపులు పలకరిస్తున్నాయని నార్త్‌కు వెళ్తే.. నార్త్‌లో కూడా ఇదే పరిస్థితి. గంపెడంతో ఆశలు పెట్టుకున్న 'సర్కస్' తొలిరోజే డిజాస్టర్ టాక్ తెచ్చుకుని బాక్సాఫీస్ ఘోరంగా ఫ్లాప్ అయింది.ఇక ఎంతో ఇష్టపడి కష్టపడి చేసిన 'కిసీ కా భాయ్ కిసీ కీ జాన్' సైతం డిజాస్టర్ టాక్ తెచ్చుకుంది. అయితే వరుస డిజాస్టర్‌లు పలకరిస్తున్నా పూజాకు మాత్రం అవకాశాలు కూడా బానే వస్తున్నాయి. ప్రస్తుతం పూజా హెగ్డే మహేష్ బాబు గుంటూరు కారంతో పాటు.. షాహిద్ కపూర్ 'కోయి షక్'లో హీరోయిన్ గా నటిస్తుంది.. కాగా తాజాగా ఈ బ్యూటీకి తెలుగు లో ఓ భారీ ఆఫర్ వచ్చినట్లు తెలుస్తుంది. విజయ్ దేవరకొండ, పరుశురాం పెట్ల కాంబోలో తెరకెక్కబోయే సినిమాలో పూజానే హీరోయిన్ గా ఎంపికయిందని టాక్. అంతేకాకుండా విజయ్ దేవరకొండనే స్వయంగా ఆమె పేరును కన్సిడర్ చేసినట్లు తెలుస్తుంది. త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన వచ్చే చాన్స్ ఉంది.

# నేరుగా ఓటీటీలోకి రకుల్ ప్రీత్ సింగ్ మరో సినిమా..

## - స్ట్రీమింగ్ ఎప్పుడంటే?

పంజాబీ బ్యూటీ రకుల్ ప్రీత్ సింగ్ ఒకప్పుడు టాలీవుడ్ లో చక్రం తిప్పింది. స్టార్ హీరోలకు జోడీగా బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తూ తెగ బిజీగా ఉండేది. అయితే ఉన్నట్టుండి ఈ అమ్మడుకి టాలీవుడ్లో అవకాశాల కరువు ఏర్పడింది. దాంతో ఈ బ్యూటీ మంబైకి మకాం మార్చింది.

ఇక ఇప్పుడు హిందీలో పలు వెబ్ సిరీస్ లు, సినిమాలతో బిజీ బిజీగా గడుపుతుంది. ఈ మధ్యనే బూ అంటూ బయపెట్టిన రకుల్.. ఇప్పుడు మళ్లీ ప్రేక్షకులను థ్రిల్ చేయడానికి వస్తుంది. రకుల్ ప్రధాన పాత్రలో నటించిన సినిమా ఐ లవ్ యూ. నిఖిల్ మహాజన్ దర్శకత్వం వహించిన ఈ సినిమాలో పవిల్ గులాటి హీరోగా నటించాడు. ఇప్పటికే రిలీజైన టీజర్ కాస్త ఆసక్తిని



రేకెత్తించింది. కాగా ఈ సినిమా నేరుగా ఓటీటీలోనే విడుదల కాబోతుంది. తాజాగా ఈ సినిమా ట్రైలర్ రిలీజయింది.ట్రైలర్లో పెద్దగా ఏమి రివీల్ చేయలేదు.

లవ్ ట్రాక్ తో స్టార్ట్ అయిన ట్రైలర్.. ఒక్కసారిగా థ్రిల్లర్ మోడ్ లోకి వెళ్లింది. రకుల్ ను ఎవరో ఓ బిల్డింగ్ లో బంధించడం. రకుల్ మూతికి బాండ్ కట్టడం, దానిపై ఐ లవ్ యూ అని ఎరుపు రంగులో ఉండటం కాస్త ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. రకుల్ ను ఎవరు బంధించారు? ఎందుకు బంధించారు? అనే కథాంశంతో ఈ సినిమా తెరకెక్కినట్లు తెలుస్తుంది. ఇక ఈ సినిమా జూన్ 16 నుంచి జియో సినిమాస్ ఓటీటీలో విడుదల కానుంది. కాగా ఫ్రీ గా ఈ సినిమా అందుబాటులో ఉండనుంది. ఇక ప్రస్తుతం రకుల్ ప్రీత్ సింగ్ 'భారతీయుడు2', 'ఆయాలాన్' సినిమాలో నటిస్తుంది.

## చిరు భోళా శంకర్ పోస్ట్

# పోన్ కానుందా?



వాల్తేరు వీరయ్యతో తిరుగులేని కంబ్యాక్ ఇచ్చిన చిరు.. ప్రస్తుతం అదే జోష్ తో భోళా శంకర్ సినిమా చేస్తున్నాడు. మెహర్ రమేష్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా ప్రస్తుతం షూటింగ్ చివరి దశలో ఉంది. ఇప్పటివరకు రిలీజైన పోస్టర్‌లు మంచి అంచనాలే క్రియేట్ చేశాయి. దానికి తోడు చిత్రబృందం బ్యాక్ టు బ్యాక్ అప్డేట్లు ప్రకటిస్తూ సినిమాపై మంచి ఇంట్రెస్ట్ క్రియేట్ చేస్తున్నారు. తమిళంలో హిట్టయిన వేదాళం సినిమాకు రీమేక్ గా ఈ సినిమా తెరకెక్కుతుంది. అజిత్ హీరోగా నటించిన ఈ సినిమా ఎనిమిదేళ్ల క్రితం విడుదలై తమిళంలో కోట్లు కొల్లగొట్టింది. ఇక తెలుగు నేటివిటీకి తగ్గట్లు మెహర్ రమేష్ పలు మార్పులు చేర్పులు చేస్తున్నాడు. ఇదిలా ఉంటే ఈ సినిమాకు సంబంధించిన ఓ అప్డేట్ నెట్టింట తెగ వైరల్ అవుతుంది.కాగా ఈ సినిమాను అగస్టు 11కు రిలీజ్ చేస్తున్నట్లు గతంలోనే ప్రకటించారు. అయితే ఇప్పుడు ఈ సినిమా పోస్ట్ పోన్ కానున్నట్లు సమాచారం. పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ కాస్త బ్యాలెన్స్ ఉండటంతో మేకర్స్ మరో డేట్ ను ఫిక్స్ చేసే పనిలో ఉన్నట్లు తెలుస్తుంది. ఇందులో నిజమెంతుందో తెలియాలంటే మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన వచ్చే చాన్స్ ఉంది. సిస్టర్ సెంటిమెంట్ ప్రధానంగా సాగే ఈ చిత్రంలో చిరుకు చెల్లెలిగా కీర్తి సురేష్ నటిస్తుంది. తమన్నా హీరోయిన్గా నటిస్తుంది. ఈ చిత్రాన్ని ఏకే ఎంటర్టైనమెంట్స్, క్రియేటీవ్ కమర్షియల్స్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఇక ఇటీవలే రిలీజైన ఫస్ట్ సింగిల్ కు మంచి రెస్పాన్స్ వచ్చింది. ట్యూన్ క్యాచీగా ఉందని, మెగాస్టార్ అదిరిపోయే స్టెప్స్ వేశాడని పలువును నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు.

## డేంజర్ జోన్ లో టైగర్ నాగేశ్వరరావు..

# బడ్జెట్ లిమిట్స్ దాటేసిందా..?



హీరోకు ఉన్న మార్కెట్ చూసుకొని ఖర్చు పెడితే నిర్మాతలు సేఫ్ జోన్‌లో ఉంటారు. రిలీజ్ తర్వాత సినిమా తేడా కొట్టినా కూడా ఎక్కువగా నష్టాలు ఉండవు. కానీ మార్కెట్ తో సంబంధం లేకుండా డబుల్ బడ్జెట్ పెట్టి తీస్తే మాత్రం.. ఫలితం తేడా కొడితే పరిస్థితి దారుణంగా ఉంటుంది. దీనికి ఈ మధ్య వచ్చిన కొన్ని సినిమాలు నిదర్శనం. అఖిల్ ఏజెంట్ సినిమా కోసం 80 కోట్లు ఖర్చు పెట్టామని నిర్మాత అనిల్ సుంకర ఓపెన్ గా చెప్పారు. తీరా విడుదలైన తర్వాత ఆ సినిమాకు కనీసం 10 కోట్లు కూడా రాలేదు. పైగా చేసిన బిజినెస్ లో 15% కూడా కలెక్ట్ చేయలేదు ఏజెంట్. దానివల్ల నష్టాలు కూడా అదే స్థాయిలో వచ్చాయి. ఇదే ఇబ్బంది గోపీచంద్ రామబాణం, సమంత శాకుంతలం సినిమాలకు కూడా వచ్చాయి. వాటి బడ్జెట్ భారీగా ఉండడంతో నష్టాలు కూడా అంతే భారీగా వచ్చాయి.ఇదిలా ఉంటే తాజాగా రవితేజ హీరోగా నటిస్తున్న టైగర్ నాగేశ్వరరావు సినిమా బడ్జెట్ కూడా లిమిట్స్ దాటేసిందనే ప్రచారం ఇండస్ట్రీలో బాగా వినిపిస్తోంది. కథపై నమ్మకంతో అభిషేక్ అగర్వాల్ ఈ సినిమాకు ఖర్చు చూడట్లేదని.. క్వాలిటీ మాత్రమే చూస్తున్నాడని తెలుస్తోంది. ఈ మధ్య కాలంలో ఈ ప్రొడక్షన్ హౌస్ నుంచి వచ్చిన కార్తికేయ 2, కాశ్మీర్ ఫైల్స్ లాంటి సినిమాలు పాన్ ఇండియన్ విజయం సాధించాయి. దాంతో టైగర్ నాగేశ్వరరావు కూడా అలాగే సంచలన విజయం సాధిస్తుందని బలంగా నమ్ముతున్నాడు అభిషేక్. ఈ సినిమా కథ కూడా అంతే పకడ్బందీగా ఉంటుందని.. ప్రపంచానికి తెలియని ఒక బందిపోటు కథ కావడంతో కచ్చితంగా అన్ని ఇండస్ట్రీలో దీనికి ఆదరణ ఉంటుందని నమ్మకంగా చెబుతున్నాడు దర్శకుడు వంశీ. నాలుగేళ్లుగా ఈ సినిమా మీద వర్క్ చేస్తున్నాడు ఈయన. సాధారణంగా రవితేజ సినిమాలకు 30 కోట్ల వరకు బడ్జెట్ అవుతుంది.. కానీ టైగర్ నాగేశ్వరరావు బడ్జెట్ మాత్రం ఇప్పటికే 60 కోట్లు దాటినట్టు తెలుస్తోంది. ప్రమోషన్ తో కూడా కలిపి చూసుకుంటే దాదాపు 75 కోట్ల వరకు ఈ బడ్జెట్ లెక్కలు తేలేలా ఉన్నాయి అనేది ట్రేడ్ వర్గాల మాట.


# రణ్‌బీర్ కపూర్ యానిమల్ విడుదల వాయిదాపై క్లారిటీ

బాలీవుడ్ స్టార్ హీరో రణ్‌బీర్‌కపూర్ , అర్జున్ రెడ్డి ఫేం సందీప్ రెడ్డి వంగా కాంబోలో సినిమా వస్తున్న విషయం తెలిసిందే. యానిమల్ టైటిల్‌తో తెరకెక్కుతున్న ఈ మూవీలో కన్నడ భామ రష్మిక మందన్నా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఇప్పటికే యానిమల్ నుంచి లాంఛ్ చేసిన లుక్స్ నెట్టింట హల్ చల్ చేస్తూ.. సినిమాపై అంచనాలు పెంచేస్తున్నాయి. కాగా ఈ సినిమా విడుదల వాయిదా పడుతుందంటూ నెట్టింట పుకార్లు హల్ చల్ చేస్తున్నాయి. దీనిపై ట్రేడ్ ఎనలిస్ట్ తరణ్ ఆదర్శ్ స్పష్టత ఇచ్చారు. ' పుకార్లు నమ్మొద్దు. సందీప్ రెడ్డి వంగా, రణ్‌బీర్ కపూర్ కలయికలో తొలిసారి వస్తున్న యానిమల్ వాయిదా పడటం లేదు. అనుకున్న షెడ్యూల్ ప్రకారమే ఖచ్చితంగా ఆగస్టు 11న థియేటర్లలోకి వస్తుందని ట్వీట్ చేశారు' తరణ్ ఆదర్శ్. దీంతో మూవీ లవర్స్ లో నెలకొన్న డైలమాకు చెక్ పడింది. ఇప్పటికే రణ్‌బీర్‌కపూర్ వైట్ కుర్తా లో రక్తపు మరకలతో ఉన్న లుక్ నెట్టింట హల్ చేస్తోంది. యానిమల్ చిత్రాన్ని భూషణ్ కుమార్, ప్రణయ్ రెడ్డి వంగా, కృషన్ కుమార్, మురద్ ఖేతని నిర్మిస్తున్నారు.అర్జున్ రెడ్డి సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్టు అందుకుని, అగ్ర దర్శకనిర్మాతల దృష్టిని ఆకర్షించాడు టాలెంటెడ్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా. ఆ తర్వాత ఇదే సినిమాను హిందీలో షాహిద్‌కపూర్‌తో కబీర్‌సింగ్‌గా తెరకెక్కించి మరో హిట్టు కొట్టాడు. ఈ సక్సెస్‌ఫుల్ ప్రాజెక్టుల తర్వాత వస్తున్న సినిమా కావడంతో యానిమల్‌పై అంచనాలు భారీగానే ఉన్నాయి.




# కేరళలో తలైవాకు సూపర్ క్రేజ్.. జైలర్ రైట్స్ ఎంత పలికాయో తెలుసా..?

తమిళ సూపర్ స్టార్ రజినీకాంత్ నటిస్తోన్న తాజా చిత్రం జైలర్ నెల్సన్ దిలీప్ కుమార్ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ యాక్షన్ కామెడీ జోనర్‌లో తెరకెక్కుతుంది. తాజాగా జైలర్‌కు సంబంధించిన ఇంట్రెస్టింగ్ అప్‌డేట్ ఒకటి ఇండస్ట్రీ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. కేరళలో తలైవా సినిమా పంపిణీ హక్కులు భారీ మొత్తానికి అమ్ముడుపోయాయి. కేరళలో జైలర్ పంపిణీ హక్కులు రూ.5.5 కోట్లు పలికినట్టు ట్రేడ్ సర్కిల్ టాక్.శ్రీ గోకులం మూవీస్ జైలర్ చిత్రాన్ని కేరళలో విడుదల చేస్తోంది. కేరళలో తలైవా క్రేజ్ ఏ రేంజ్‌లో ఉందో ఈ ఒక్క అప్‌డేట్‌తో అర్థం చేసుకోవచ్చు. జైలర్‌లో మలయాళ స్టార్ హీరో మోహన్ లాల్, టాలీవుడ్ యాక్టర్ సునీల్, తమన్నా, కన్నడ స్టార్ హీరో శివరాజ్‌కుమార్, రమ్యకృష్ణ, యోగిబాబు, వసంత్ రవి కీ రోల్స్ లో నటిస్తున్నారు. ఇటీవలే జైలర్ షూటింగ్ పూర్తయిన విషయం తెలిసిందే.ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉంది. జైలర్ ఆగస్టు 10న థియేటర్లలో సందడి చేయనుంది. జైలర్ మూవీ నుంచి ఇప్పటికే లాంఛ్ చేసిన మోహన్ లాల్, సునీల్, తమన్నా పోస్టర్లు క్యూరియాసిటీ పెంచుతున్నాయి. ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్ అందిస్తున్నాడు. జైలర్ చిత్రాన్ని సన్ పిక్చర్స్ బ్యానర్‌పై కళానిధి మారన్ తెరకెక్కిస్తున్నారు.రజినీకాంత్ మరోవైపు జై భీమ్ ఫేం టీజే జ్ఞానవేళ్ దర్శకత్వంలో తలైవా 170కు కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడని తెలిసిందే. టాప్ ప్రొడక్షన్ హౌజ్ లైకా ప్రొడక్షన్స్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది.




# ఓజీ షూట్‌లో పవన్ కల్యాణ్.. కొత్త షెడ్యూల్ ఇదే



టాలీవుడ్ పవర్ స్టార్ పవన్ కల్యాణ్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో ఫుల్ బిజీగా ఉన్నాడు. ఈ స్టార్ యాక్టర్ సుజిత్ డైరెక్షన్‌లో టైటిల్ రోల్ పోషిస్తున్న మూవీ ఓజీ ప్రస్తుతం హైదరాబాద్‌లో మూడో షెడ్యూల్ కొనసాగుతోంది. కాగా పవన్ కల్యాణ్ తాజాగా షూటింగ్‌లో జాయిన్ అయ్యాడు. ప్రస్తుతం మాస్, ఎనర్జిటిక్ యాక్షన్ షెడ్యూల్ కొనసాగుతోంది. పవన్ కల్యాణ్ సెట్స్‌లోకి వచ్చాడన్న వార్తను అభిమానులు ఫుల్ ఎంజాయ్ చేస్తున్నారు. ఈ చిత్రాన్ని డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై తెరకెక్కిస్తున్నారు. ఎస్ థమన్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. యాక్షన్ థ్రిల్లర్ జోనర్‌లో వస్తున్న ఓజీలో గ్యాంగ్‌లీడర్ ఫేం ప్రియాంకా అరుళ్ మోహన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. కొన్ని రోజుల క్రితం ఓజీ ముంబై, పూణే షూటింగ్ షెడ్యూల్‌ను పూర్తి చేసుకుంది ఓజీ. పవన్ కల్యాణ్ మరోవైపు బ్రో చిత్రంలో కూడా నటిస్తున్నాడు.బ్రో ఇటీవలే డబ్బింగ్ కార్యక్రమాలు కూడా పూర్తి చేసుకుంది. హరీష్ శంకర్ దర్శకత్వంలో నటిస్తున్న ఉస్తాద్ భగత్ సింగ్ కూడా షూటింగ్ దశలో ఉంది. ఇప్పటికే విడుదల చేసిన ఈ మూవీ ఫస్ట్ గ్లింప్స్ వీడియో నెట్టింట్లో ట్రెండింగ్ అవుతోంది. మరోవైపు క్రిష్ డైరెక్ట్ చేస్తున్న హరిహరవీరమల్లులో నటిస్తున్నాడు పవన్ కల్యాణ్.

# నగరాలలో పల్లెల్లో గుప్పుమంటున్న గుట్కా

- గూడూరు నియోజకవర్గం లో విచ్చలవిడిగా అమ్మకాలు
- చూసీచూడనట్లు వ్యవహరిస్తున్న సంబంధిత అధికారులు
- రోడ్లపై వాడి పడేసిన గుట్కా ప్యాకెట్లు
- ప్రతి అంగట్లో అందుబాటులో గుట్కా ప్యాకెట్లు




**నెల్లూరు బ్యూరో ( ప్రశ్న న్యూస్)** గూడూరు నియోజకవర్గంలో గుట్కా మద్యం వ్యాపారం జోరుగా సాగుతుంది యువతను గుట్కా, మద్యం వ్యసనం దారి మళ్లిస్తోంది. ఉన్నత లక్ష్యాలను గురి తప్పేలా చేస్తుంది. గుట్కా, మద్యం మత్తు ఇతర మత్తు పదార్థాలకు విద్యార్థి దశ నుంచే కొందరు బానిసవడం కలవరపెడుతుంది. గుట్కామత్తు మాఫియా యువతను పావులుగా వాడుకుంటుంది. గుట్కా అక్రమ రవాణా, వినియోగంపై దృష్టి సారించామని రాష్ట్ర ప్రభుత్వం పదేపదే ప్రకటిస్తున్న మద్యం, గుట్కా నిల్వలు తగలబెడుతున్న మత్తు రహిత ఆంధ్ర ప్రదేశ్ గా తీర్చిదిద్దుతామని చెబుతున్న క్షేత్రస్థాయిలో మాత్రం ఆచరణకు నోచుకోవడం లేదు. గుట్కా వినియోగ ప్రభావం ఇటీవల ఎక్కువైంది. సంబంధిత అధికారులు నిర్మూలన చర్యలు చేపట్టడం లేదని ప్రజలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. గుట్కా ప్రాణానికి హానికరం తిన్న వాళ్ళు అనారోగ్యాన్ని కొని తెచ్చుకుంటూ ఉండగా కొందరు అక్రమ వ్యాపారులు గుట్కాను దొంగ చాటున అమ్ముతూ లక్షల్లో పోగేసుకుంటున్నా పోలీసులు మాత్రం చూసి చూడనట్లు తమకేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని ప్రజలు పల్లెల్లో,రచ్చబండ, హోటల్ల వద్ద, చర్చించుకుంటున్నారు. ప్రభుత్వం గుట్కాను నిషేధించిన పట్టణాల్లో,గ్రామాల్లో గల్లీలో గుప్పుమంటుంది. పట్టణం, మారుమూల గ్రామామనే తేడా లేకుండా గుట్కావిక్రయాలపై పోలీసుల పర్యవేక్షణ లోపించడంతోపాటు మామూళ్ల మత్తులో జోగుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఎక్కువగా యువత మద్యంగుట్కాను వాడటంతో వారి బంగారు: భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. సంబంధిత అధికారులు గుట్కా మాఫియాపై పోలీసులు ఉక్కు పాదం మోపాలని నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారు.

## సేవలోనే కాదు ప్రచారంలో కూడా ముందుకు దూసుకెళ్తున్న బిఎల్ఆర్

- ఉప్పల్ నియోజకవర్గంలో ప్రజలకు కార్యకర్తలకు అందుబాటులో బిఎల్ఆర్
- నియోజకవర్గ ప్రజల చూపు బిఎల్ఆర్ వైపు
- పార్టీ పథకాలను ప్రజల్లో తీసుకెళ్లడంలో ప్రచారం చేయడంలో బిఎల్ఆర్ ఫస్ట్



**హైదరాబాద్ ( ప్రశ్న న్యూస్)** ప్రజాసేవలోనే కాదు, బీఆర్ఎస్ పార్టీ ఇచ్చిన ఏ కార్యక్రమంలో అయిన పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లో తీసుకువెళ్లడంలో నియోజకవర్గంలో ప్రచారంలోనూ బండారి లక్ష్మారెడ్డి కి తిరిగి లేదని ఉప్పల్ నియోజకవర్గ ప్రజలు తన వైపే ఉన్నారని తను చేసే సేవా కార్యక్రమాలు ఇంత అంతా కాదని ఈసారి తప్పనిసరిగా అసెంబ్లీ ఎన్నికల్లో బండారి లక్ష్మారెడ్డి ని గెలిపిస్తామని ఉప్పల్ ప్రజలు ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నారు. పార్టీలకతీతంగా ప్రజాసేవ చేయడంలోనూ ప్రతి పార్టీ నాయకుల్ని కష్టసుఖాల్లోనూ నేనున్నాను అని ప్రజలకు భరోసా ఇస్తూ తనకు తోచిన సహాయ సహకారాలు ఉప్పల్ నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సేవా కార్యక్రమంలో తనకు తానే సాటి అని బి ఎల్ ఆర్ నిరూపించారు. పార్టీ కార్యక్రమంలోనూ తనకున్న కార్యకర్తల బలంతో ఉప్పల్ నియోజకవర్గ ప్రజల బలగంతో ముందుకు దూసుకు వెళ్తూ పార్టీని ప్రభుత్వ పథకాలను ఎనిమిది సంవత్సరాల నుంచి ముఖ్యమంత్రి చేస్తున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లో తీసుకువెళ్తూ పార్టీని బలోపేతం చేస్తూ ఉప్పల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ జెండాను ఎగరవేయాలని అనునిత్యం ప్రజలతో ఉంటూ పార్టీ కార్యక్రమాలను ప్రజాసేవను చేస్తూ నియోజకవర్గంలో తనకంటూ ఒక ప్రత్యేకతను చాటుకున్న బండారు లక్ష్మారెడ్డి. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కెసిఆర్, కేటీఆర్ తనకు అవకాశం కల్పిస్తే ప్రజలకు మరింత సేవ చేసే భాగ్యం లభిస్తుంది అన్నారు. పార్టీ ఆదేశాలను శిరసావహిస్తూ నియోజకవర్గంలో పార్టీ జెండాను ఎగరవేస్తారా.? బీఆర్ఎస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ టికెట్టు ఇవ్వడంలో మోసం చేస్తే కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి బండారి లక్ష్మారెడ్డికి టికెట్ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నట్లు సమాచారం ఎందుకంటే ప్రజల నాయకుడు కాబట్టి. కారులో ఎవరికి సీటు? పార్టీ ఆదేశానుసారం ఎవరికి సీటు ఇచ్చిన పార్టీ కోసం పనిచేస్తారా.? ఇలా పార్టీ కోసం పనిచేసి రెండుసార్లు ఎమ్మెల్యే కావలసిన వ్యక్తి కేవలం నాయకుడిగానే మిగిలిపోయారు. ఇప్పుడైనా బిఎల్ఆర్ కు ఏ పార్టీ టికెట్టు ఇచ్చిన గెలిపించి మరి ప్రజలు న్యాయం చేయడానికి సిద్ధంగా ఉన్నారు.

## సొమ్ము తెలంగాణది సోకు కేంద్రానిది



**సిద్దిపేట( ప్రశ్న న్యూస్)** సిద్దిపేటలో నిర్వహించిన సంక్షేమ దినోత్సవంలో బిజెపి పై మంత్రి హరీశ్ రావు మండిపడ్డారు. బిజేపీ వాళ్ల పరిస్థితి ఎట్ల ఉందంటే, మందికి పుట్టిన బిడ్డ మాదే అంటున్నరు. నేషనల్ మెడికల్ కమిషన్ 9 ప్రభుత్వ కాలేజీలకు అనుమతి ఇచ్చింది. నాలుగు ప్రైవేటు మెడికల్ కాలేజీలకు అనుమతి ఇచ్చింది. ఎన్ ఎం సి ఇదొక అటానమస్ బాడీ. అన్ని ఉన్నయా చూసి అనుమతి ఇస్తరు. ప్రభుత్వ మెడికల్ కాలేజీలతో పాటు, నాలుగు ప్రైవేటు కూడా మేమే అనుమతి ఇచ్చినం అని డబ్బ కొడుతున్నరు.. 500 కోట్లతో మేము ఒక్కో మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేస్తే, రాత్రింబవళ్లు కష్టపడితే మేమే చేసినం అంటున్నరు. ఇంత దుర్మార్గమా, ఇంత దారుణమా. ఇందులో ప్రాధాని పాత్ర ఏంటి, మనుసుక్ మాండవీయ పాత్ర ఏంటి, కేంద్రం పాత్ర ఏంటి, నీ పాత్ర ఎంటని ప్రశ్నించారు. తెలంగాణకు ఒక్క మెడికల్ కాలేజీ ఇచ్చారా, ఒక్క పైసా అయినా ఇచ్చారా. 157 మెడికల్ కాలేజీలు ఇస్తే, తెలంగాణకు ఒక్కటి కూడా ఇవ్వలేదు, మొండి చేయి చూపారు. సొమ్ము తెలంగాణది సోకు కేంద్రానిది. మేము కాలేజీ పెట్టినం అని బండి సంజయ్ అంటుండు. ఏనాడైనా కరీంనగర్ కు మెడికల్ కాలేజీల కావాలని మాట్లాడావా, దరఖాస్తు పెట్టినవా. మేమే తెచ్చినం అని చెప్పేందుకు సిగ్గు ఉండాలి. ఇచ్చిన ఒక్క ఎయిమ్స్ అభివృద్ధి దిక్కులేదు. మేము తెచ్చుకున్న 21 మెడికల్ కాలేజీలు మాయే అన్నట్లు మాట్లాడితే ప్రజలు నవ్విపోతరు. ఇంత కంటే అన్యాయం ఉండదు. చేయని దాన్ని చేసినం అని చెప్పుకుంటున్నందుకు తలదించుకోవాలి. భేషరతుగా క్షమాపణ చెప్పాలి. దమ్ముంటే విభజన చట్టంలో ఇచ్చిన హామీలు నెరవేర్చాలి. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, వరంగల్ కోచ్ ఫ్యాక్టరీ, ట్రైబల్ యూనివర్సిటీ, పవర్ ప్లాంట్ ఇస్తా అన్నరు, జాతీయ హోదా ఇస్తా అన్నరు. దమ్ముంటే అవి ఇప్పించేందుకు పోరాటం చేయు. ఇప్పించి ప్రచారం చేసుకోవాలని అన్నారు.

## ఈటెలకు అధిష్టానం నుంచి పిలుపు

**హైదరాబాద్ ( ప్రశ్న న్యూస్):** కర్ణాటక ఎన్నికల తర్వాత డైలమాలో ఉన్న తెలంగాణ బీజేపీపై అధినాయకత్వం స్పెషల్ ఫోకస్ పెట్టినట్టు కనిపిస్తోంది. ఈటల రాజేందర్ హుటాహుటిన ఢిల్లీ పిలిచిన అధినాయకత్వం కీలక బాధ్యతలు అప్పగించబోతుందని సమాచారం. ప్రచార కమిటీని ఏర్పాటు చేసి ఆయన దాని బాధ్యతలు అప్పగించనున్నారని పార్టీ వర్గాల నుంచి అందుతున్న సమాచారం. వచ్చే ఎన్నికల్లో కచ్చితంగా విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని బీజేపీ అధినాయకత్వం ప్లాన్ చేస్తుంటే.. క్షేత్రస్థాయిలో మాత్రం అందుకు భిన్నమైన వాతావరణం ఉంది. బడా నేతలు ఉన్నప్పటికీ వారెవరు కూడా సంతృప్తిగా లేరన్న వాదన బలంగా ఉంది. అందుకే అలాంటి వారిని గుర్తించి వారికి సరైన ప్రాధాన్యత ఇస్తూ పార్టీని బలోపేతం చేయాలని ప్లాన్ చేస్తోంది బీజేపీ. త్వరలోనే తెలంగాణలో బడానాయకుల పర్యటించనున్నారు. ఆలోపు పార్టీలో ఉన్న సమస్యలకు చెక్ పెట్టాలని భావిస్తోంది. ఇప్పటికే చేరికల కమిటీకి ఛైర్మన్‌గా ఉన్న ఈటలకు మరో కీలకమైన బాధ్యతలు అప్పగించాలని సంకల్పించారు. అందుకే ఆయన్ని ఢిల్లీ పిలిచి మంతనాలు జరుపుతున్నట్టు తెలుస్తోంది. ఈ మధ్య తెలంగాణ బీజేపీలో అంతర్గత విభేదాలు తారాస్థాయికి చేరుతున్నాయి. కర్ణాటక ఎన్నికల తర్వాత అసలే పార్టీ సమస్యల్లో ఉంటే ఇప్పుడు నేతల మధ్య విభేదాలు పుండు మీద కారం చల్లినట్టు ఉంటోంది. కర్ణాటక ఎన్నికల తర్వాత ఒక్కసారిగా పార్టీ నేతల ప్రవర్తనలో మార్పు వచ్చింది. ముఖ్యంగా వేరే పార్టీల నుంచి చేరిన వారు పక్కచూపులు చూస్తున్నారనే టాక్ గట్టిగానే వినిపిస్తోంది. మరికొందరు ఆపార్టీలో చేరుదామా అన్ని కొన్ని రోజులుగా ఆలోచించిన వాళ్లు ఇప్పుడు బీజేపీ వైపు చూడటానికే ఇష్టం పడటం లేదు. ఆ పార్టీలో ఉన్న వారిని ఎలా బయటకు లాగుదామా అని ఆలోచిస్తున్నారట. ఉన్న వాళ్లు బయటకు రావడానికైనా... వేరే పార్టీ వాళ్లు బీజేపీలోకి వెళ్లకపోవడానికైనా చెప్పే ఒకే ఒక కారణం కోవర్ట్. అదే కేసీఆర్ మనుషులు బీజేపీలో ఉన్నారని అక్కడ జరిగే పరిణామాలు, చేరికలు, ఇతర సమాచారాన్ని బీఆర్ఎస్‌కు ఉప్పు అందిస్తున్నారని ఇప్పుడు గట్టిగా వినిపిస్తున్నమాట.




Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588